



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సంపుటి 18 | సంచిక 243

మంగళవారం | 24 జూన్ 2025 | హైదరాబాద్ | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




- APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
- నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
- కరెంట్ అఫైర్స్
- నమూనా ప్రశ్నాపత్రాలు
- విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, జ్యేష్ఠ బహుళ చతుర్దశి సా. 6.36, రోహిణి మ.12.49 వర్జ్యం సా.6.07 నుంచి 7.37 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.03 నుంచి 8.55 వరకు తిరిగి రా. 10.51 నుంచి 11.35 వరకు

## చారిత్రాత్మక సంభాషణకు
# శతాబ్ది ఉత్సవాలు



6లో

- నేడు ఆరంభించనున్న ప్రధాని నరేంద్ర మోడీ
- న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ వేదికగా కార్యక్రమం
- శ్రీ నారాయణ గురు మరియు మహాత్మా గాంధీల సంభాషణ
- ఇద్దరు మహనీయులు అందించిన సామాజిక న్యాయం, ఐక్యత నేటికీ ఆదర్శం

*పునరుజ్జీవనోద్యమ మార్గదర్శకులు శ్రీ నారాయణ గురుదేవ్ మరియు మహాత్మా గాంధీల మధ్య సమావేశం జరిగి 100 సంవత్సరాలు గడిచాయి. భారతదేశంలోని గొప్ప ఆధ్యాత్మిక మరియు నైతిక నాయకులు ఇద్దరు శ్రీ నారాయణ గురు మరియు మహాత్మా గాంధీల మధ్య జరిగిన చారిత్రాత్మక సంభాషణ యొక్క శతాబ్ది ఉత్సవాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జూన్ 24, 2025న ఉదయం 11 గంటలకు న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తారు.*


## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5లో

- మార్కెట్లపై ఇజ్రాయెల్ - ఇరాన్ యుద్ధ ప్రభావం
- 511 పాయింట్లు పతనమైన సెన్సెక్స్
- 140 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ

## ఇరాన్‌పై అమెరికా దాడిని ఖండించలేరా?



6లో

- కనీసం నైతిక ధైర్యాన్ని ప్రదర్శించండి
- మోడీ సర్కార్‌పై కాంగ్రెస్ విమర్శలు

మోడీ ప్రభుత్వం అమెరికా దాడిని ఖండించకపోవడం, ఇజ్రాయెల్ దురాక్రమణను విమర్శించకపోవడం పట్ల కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేసింది. కనీసం నైతిక ధైర్యాన్ని ప్రదర్శించాలని ఎద్దేవా చేసింది. 'ఇరాన్-ఇజ్రాయెల్లు ఘర్షణలకు బదులుగా దౌత్య చర్చలు జరపాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హితబోధ చేశారు.

## వేరే మార్గాల్లో భారత్‌కు క్రూడాయిల్



6లో

- భారత్‌కి ఎలాంటి ఇబ్బంది లేదు
- కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ కీలక ప్రకటన

ఇరాన్ యుద్ధంలోకి అమెరికా ఎంట్రీ కావడం- గేమ్‌ఛేంజర్ అవుతుందా? దాడులు చేసిన తర్వాత, ట్రంప్ శాంతిమంత్రం జపించినా, అంతా కూల్ అవుతుందా? ప్రపంచం మీద ఇరాన్ కొత్తగా దాడులు చేయాల్సిన అవసరం లేదు.

## పొలిటికల్ గవర్నెన్స్‌తోనే
# అభివృద్ధి



2లో

- అధికారులు-ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలి
- నియోజకవర్గాల బాధ్యత ఎమ్మెల్యేలు, ఎంపీలదే
- యోగాడే స్ఫూర్తితో ముందుకుసాగుదాం
- మనందరి ఉమ్మడి టార్గెట్ 2029, 2047
- ఐఏఎస్‌లు 'బంగారు కుటుంబాలు'ను దత్తత తీసుకోవాలి
- 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు


# బోనాల ఉత్సవాలకు రండి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి శ్రీ ఉజ్జయిని మహం కాళి బోనాల ఉత్సవాల ఆహ్వాన పత్రిక అంది ంచిన మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ ఉన్నతాధి.కారులు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆశీర్వచనం అందించిన ఉజ్జయిని మహంకాళి ఆలయ అర్చకులు. జూలై 13 న సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాలు. ఉజ్జయిని మహాంకాళి బోనాల ఉత్సవాలకు రావాలని సీఎంను ఆహ్వానించిన మంత్రులు.



3లో

## తెలుగు రాష్ట్రాల్లో ఐదు రోజులు వర్షాలు



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అప్లికేషన్ రిజెక్ట్ చేస్తే
# కారణం చెప్పాల్సిందే!

- భూ సమస్యల దరఖాస్తులపై సర్కార్ నిర్ణయం
- ఇష్టమొచ్చినట్లు అప్లికేషన్లను తిరస్కరిస్తున్న అధికారులు
- వెల్లువెత్తుతున్న ఫిర్యాదులు
- తిరస్కరణకు లిఖితపూర్వకంగా కారణం చెప్పాలన్న సర్కార్
- రెవెన్యూ సదస్సులో రాష్ట్రవ్యాప్తంగా 8 లక్షలకు పైగా దరఖాస్తులు



3లో

రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. ఏ ఒక్క భూ సంబంధిత దరఖాస్తునూ.. నిర్దిష్టమైన, లిఖితపూర్వకమైన కారణం లేకుండా తిరస్కరించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. తహ సీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులు ఇష్టమొచ్చినట్లు అప్లికేషన్లు తిరస్కరిస్తున్నారన్న ఫిర్యాదులు వెల్లువెత్తు తున్న నేపథ్యంలో అందుకు కచ్చితమైన, సరైన కార ణాన్ని చూపాల్సిందేనని ఆదేశించింది.

## పాస్‌పోర్ట్ పోలీస్ ధృవీకరణలో తెలంగాణ ముందంజ

- నేడు న్యూఢిల్లీలో అవార్డు
- అందుకోనున్న ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్ బి.శివధర్ రెడ్డి (ఐపిఎస్)



7లో

పాస్‌పోర్ట్ దరఖాస్తుదారుల పోలీసు ధృవీకరణ ప్రక్రియలో తెలంగాణ రాష్ట్ర పోలీసు విభాగం అత్యుత్తమ ప్రదర్శనతో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది.

## చదువుకున్న వారే
# రాజకీయాల్లోకి రావాలి

- విద్యార్థులు పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలి
- తల్లులను గౌరవించాలి, ఇల్లు దాటే ముందు వారి ఆశీర్వాదం తీసుకోవాలి
- మనల్ని రక్షించే సైనికులకు గౌరవంగా సెల్యూట్ కొట్టాల్సిన బాధ్యత మనపై ఉంది
- ఇంకొల్లులో డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్‌ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి లోకేష్
- నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో సైనిక్ స్కూల్‌ను ఏర్పాటుచేయడం ఆనందంగా ఉందని వ్యాఖ్య



2లో

బాగా చదువుకున్నవారు రాజకీయాల్లోకి రావాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా ఇంకొల్లు గంగవరం రోడ్డులో మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు గారి ఆధ్వర్యంలో నూతనంగా నెలకొల్పిన డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్ ను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా సైనిక్ స్కూల్ ప్రధాన భవనంతో పాటు కంప్యూటర్, సైన్స్ ల్యాబ్, బాలబాలికల వసతి సముదాయం, క్యాంటీన్, మెస్ భవనాలను డీవీఆర్ సైనిక్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ హితేష్ చెంచురామ్ తో కలిసి మంత్రి లోకేష్ ప్రారంభించారు.

## అంతా ఇంతే!




వైసీపీకి మాత్రం చుక్కలు చూపించాం సార్

## జోరుగా ఉపాధి పనులు



3లో

- మొదటి రెండు నెలల్లోనే 70 శాతం పూర్తి
- పని దినాలు రెట్టింపు చేయాలని కేంద్రాన్ని కోరతాం
- పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి హామీ పనులు జోరుగా సాగుతున్నాయి. కేంద్రం కేటాయించిన ఆరున్నర కోట్ల పనిదినాల్లో ఇప్పటికే 4.53 కోట్ల పనిదినాలను తెలంగాణ పూర్తి చేసింది. అంటే మొత్తం కేటాయించిన పనిదినాల్లో 70 శాతం టార్గెట్ ను తెలంగాణ రీచ్ అయ్యింది.

## బీసీ బిల్లుకు రాజకీయ
# రంగు ఎందుకు?

- బీసీల గురించి కవితకు మాట్లాడే అర్హత లేదు
- రాజ్యసభ సభ్యులు, బీసీ నేత ఆర్.కృష్ణయ్య అంటే గౌరవం
- ఢిల్లీ వస్తాం...మీరు ప్రధాని అపాయింట్‌మెంట్ తీసుకోండి అందరం కలిసి వెళదాం
- మీ తమ్ముడిగా రిక్వెస్ట్ చేస్తున్నా కృష్ణన్నా
- మా నాయకుడు రాహుల్ గాంధీ పార్లమెంట్ సాక్షిగా బీసీ విజన్ గురించి బల్ల గుద్ది చెబుతున్నారు
- మంత్రి పొన్నం ప్రభాకర్, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ

బీసీ బిల్లుకు రాజకీయ రంగు పులమడం సరికాదని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ మార్గదర్శకం లో సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో బీసీ బిల్లును చట్టం రూపంలో చేసుకొని గవర్నర్ కి పంపిన విషయం తెలిసిందే అన్నారు.



## 26న అఖండ గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన



2లో

- ముఖ్య అతిథులుగా కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ పురందేశ్వరీ
- కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రూ.375 కోట్లతో ఏపీ టూరిజం అభివృద్ధి
- శంకుస్థాపనకు విచ్చేస్తున్న కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు ధన్యవాదాలు
- జగన్ లాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉండకూడదని ప్రజలు తీర్మానాలు చేయాలి

## బీసీ చేతి వృత్తులకు చేయూత

- బోనాల ఉత్సవాల సందర్భంగా ఎగ్జిబిషన్
- చేతివృత్తుల కళాకారుల ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకం
- హాజరుకానున్న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కళాకారులు
- పర్యావరణ హితమైన చేతి వృత్తుల వారి ఉత్పత్తులకు మార్కెటింగ్
- బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ ప్రభుత్వము బోనాల ఉత్సవాల సందర్భంగా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 25 నుండి 29 వరకు ఐదు (5) రోజులు బి.సి. చేతివృత్తుల కళాకారులచే తయారుచేసిన వివిధ వస్తువుల ప్రదర్శన, అమ్మకం నిర్వహిస్తున్నామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.



3లో



## దుర్గమ్మ ఆలయం పనుల్లో మార్పులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి పనుల్లో కొన్ని మార్పులు చేపట్టబోతున్నామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. అందుకు సంబంధించిన అభివృద్ధి పనులు మరింత త్వరగా చేసేందుకు నగర మున్సిపల్ కమిషనర్‌తోపాటు ఎంపీ, ఎమ్మెల్యేలంతా కలిసి సమిష్టి నిర్ణయం తీసుకున్నామన్నారు. అందుకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సైతం ఇచ్చారన్నారు. అమ్మవారి ఆలయనికి వచ్చే భక్తుల పార్కింగ్ ఏర్పాట్లపై 2047 నాటికి మాస్టర్ ప్లాన్ ఏర్పాట్లు చేస్తున్నామని స్పష్టం చేశారు.భక్తులకు హోల్డింగ్ ఏరియా ఏర్పాటు చేయాలని కీలక నిర్ణయం తీసుకున్నామని వివరించారు. స్టాండర్డ్ ఆపరేషన్ ప్రోసిజర్‌లో భాగంగా అన్న వితరణలో పూర్తి క్వాలిటీ ఉండే విధంగా చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే ప్రసాదాలు పూర్తి స్థాయి క్వాలిటీతో ఉండాలని నిర్ణయించామన్నారు. అదే విధంగా ఇంద్రకీలాద్రిపై చెట్లను పెంచే కార్యక్రమాన్ని కూడా చేపట్టనున్నట్లు వివరించారు. భక్తులు సేద తీరేందుకు ప్రత్యేకంగా బల్లలు సైతం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కేశ ఖండనశాలలను ఏర్పాటును సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 28వ తేదీన మరోసారి సమావేశం కావాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ సమావేశానికి పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, ఎండోమెంట్ కమిషనర్ హాజరవుతారన్నారు. ఇంజనీరింగ్ విభాగం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని.. వాటిపై అందరితో కలిసి చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అయితే ఆలయానికి చెందిన కొన్ని స్థలాలు వివాదాల్లో ఉన్నాయని వివరించారు. వాటిలో కొన్ని తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించినవి కాగా.. మరికొన్ని ఇరిగేషన్ శాఖకు సంబంధించినవని సోదాహరణగా తెలిపారు. వీటిపై జూన్ 28వ తేదీన జరగనున్న సమావేశంలో సమగ్రంగా చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు. మాస్టర్ ప్లాన్ రాగానే అభివృద్ధి పనులు మరింత త్వరితగతిన పూర్తి చేస్తామని చెప్పారు.

# పొలిటికల్ గవర్నెన్స్‌తోనే అభివృద్ధి

● అధికారులు-ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలి ● నియోజకవర్గాల బాధ్యత ఎమ్మెల్యేలు, ఎంపీలదే ● యోగాడే స్ఫూర్తితో ముందుకుసాగుదాం ● మనందరి ఉమ్మడి టార్గెట్ 2029, 2047 ● ఐఏఎస్‌లు 'బంగారు కుటుంబాలు'ను దత్తత తీసుకోవాలి ● 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ● ప్రజాప్రతినిధులు-అధికారులతో తొలిసారి వినూత్న సదస్సు ● యోగాడే సక్సెస్ చేసిన అధికారులు, ఉద్యోగులకు సన్మానం



అమరావతి, జూన్ 23 :-లి పొలిటికల్ గవర్నెన్స్‌తోనే రాష్ట్రంలో నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఇందుకోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు. యోగా డే స్ఫూర్తితో హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిద్దామని, మనందరి ఉమ్మడి లక్ష్యం 2029, 2047 కావాలని పిలుపునిచ్చారు. ఐఏఎస్ అధికారులు 'బంగారు కుటుంబాలు'ను దత్తత తీసుకుని.. వాళ్ల ఉన్నతికి కృషి చేయాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లో 15 శాతం వృద్ధి రేటు సాధించాలని... నిర్దిష్ట లక్ష్యాలతో ముందుకెళ్లి... వినూత్నంగా ఆలోచిస్తేనే ఆశయాలు నెరవేరతాయని ముఖ్యమంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా సోమవారం అమరావతి సచివాలయం సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'సుపరిపాలన తొలిఅడుగు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు.

**లిడబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటే ఎలా ఉంటుందో చూపిస్తున్నాంలి**

స్వాతంత్ర్యం వచ్చి 2047 నాటికి 100 ఏళ్లు పూర్తవుతుంది. అప్పటికి దేశ ముఖచిత్రాన్ని మార్చేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ వికసిత్ భారత్-2047 రూపొందించారు. మనం కూడా రాష్ట్రం కోసం స్వర్ణాంధ్ర విజన్-2047 రూపకల్పన చేశాం. ప్రజలు అధికారం ఇవ్వబట్టే ఈనాడు మనం ఇక్కడ సమావేశమయ్యాం. ఎన్నికల సమయంలో కూటమిని ప్రజలు ఆదరించి ఓట్లేయడంతో 94 శాతం స్ట్రైక్ రేట్‌తో ఎన్డీయే విజయం సాధించింది. మాపై ప్రజలు పెట్టుకున్న నమ్మకంతో ఈ విజయం సాధ్యమైంది. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వం, ప్రజాప్రతినిధులపై ఉంది. డబుల్ ఇంజిన్ సర్కారుతో ఎంత అభివృద్ధి జరుగుతుందో చేసి చూపిస్తున్నాం. కేంద్రం సహకారం లేకుంటే ఊపిరి కూడా పీల్చుకోలేని పరిస్థితి నెలకొంది. విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని కాపాడుతామని, పునర్నిర్మిస్తామని ఎన్నికల ముందు ప్రజలకు మాటిచ్చాం. ఏడాదిలోనే అన్నీ చేశామని మేం చెప్పడం లేదు. కానీ ఊహించిన దానికంటే ఎక్కువే చేశాం. నేను 4వ సారి సీఎం అయ్యాను... పదవి నాకు కొత్త కాదు. కానీ క్లిష్టమైన సమయంలో ముఖ్యమంత్రి అయ్యాను. 1995లో కూడా ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నంగా ఉండి జీతాలివ్వలేని పరిస్థితి ఉన్నా ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడిపించాను. 2014లో రాష్ట్ర విభజన జరిగి కనీసం కూర్చోవడానికి కుర్చీ కూడా లేదు. బస్సులో ఉండి పాలన చేసి 13.5 శాతం గ్రోత్‌రేట్ సాధించాం. మన ప్రయాణం ఎక్కడ ప్రారంభమైంది, ఇప్పటి వరకు ఏం చేశాం... ఇంకా ఏం చేస్తామో సమీక్షించుకోవడానికి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**లిసమన్వయంతో మూడు పార్టీలు ముందుకులి**

లిఓటు విభజన జరగకూడదని నేను, పవన్ కళ్యాణ్ చెప్పాం. గెలుపు మా కోసం కాదు, రాష్ట్ర భవిష్యత్ కోసమని పిలుపునిచ్చి టీడీపీ, జనసేన, బీజేపీ ముందుకెళ్లాయి. అధికారంలో మూడు పార్టీలు మిళతమై ఉన్నా ఎక్కడా సమస్యలు లేకుండా ప్రభుత్వాన్ని ముందుకు నడిపిస్తున్నాం. దీనికి సహకారం అందిస్తోన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి, కేంద్రానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నా. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తే ఏదైనా సాధ్యమవుతుంది. ప్రభుత్వ ఫలితాలు ప్రజలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉంది. మనపై ఉన్న బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలంటే నిత్యం కొత్త విషయాలను గురించి తెలుసుకోవాలి, ప్రజల సమస్యల్ని అధ్యయనం చేయాలి, వారి అభీష్టం మేరకు మనం పని చేయాలని అధికార యంత్రాంగాన్ని, ప్రజాప్రతినిధులను కోరుతున్నా.' అని సీఎం అన్నారు.

**లిఐదేళ్లు మూడు ముక్కలాటాడారులి**

'ప్రజలు పెట్టుకున్న ఆకాంక్షల నుంచి అభివృద్ధి దిశగా పయనిస్తున్నాం. కూటమి ప్రభుత్వంపై ప్రజల ఆశలు చాలా ఉన్నాయి. కానీ మనకు అనేక ఇబ్బందులు కూడా ఉన్నాయి. అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు ఎన్డీయే కూటమి పని చేస్తోంది. సూపర్-6తో పాటు మరికొన్ని ఎన్నికల హామీలు ఇచ్చాం. వీటి అమలుపై సమీక్ష చేసుకుంటున్నాం. ఎన్నికల ముందు పార్టీలు హామీలు ఇస్తాయి. అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం, అధికార యంత్రాంగంపై వాటిని అమలు చేసే బాధ్యత ఉంటుంది. దీన్నే పొలికటికల్ గవర్నెన్స్ అంటారు. గత ప్రభుత్వం చేసిన విధ్వంసం వల్ల రాష్ట్రం నుంచి పెట్టుబడిదారులు వెళ్లిపోయారు. రాష్ట్రంపై పారిశ్రామిక వేత్తల్లో నమ్మకం పోయింది. యువతకు ఉద్యోగాలు లేకుండా చేశారు. శాంతి భద్రతలు దెబ్బతీశారు. మూడ రాజధానుల అంటూ ఐదేళ్లు మూడు ముక్కలాడారు.' అని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు.

**లిసంపద సృష్టిస్తేనే ఖర్చు చేసే హక్కులి**

పోలవరం ప్రాజెక్టు పూర్తైతే చాలావరకు సమస్యలు పరిష్కారమవుతుంది. ఏపీకి చాలా వరకు నీటి సమస్య తీరుతుంది. దక్షిణ భారతదేశంలో నీటి సౌలభ్యం అధికంగా ఉన్న రాష్ట్రం ఏపీ. నదుల అనుసంధానిస్తే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది. కానీ గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి డయాఫ్రం వాల్ కొట్టుకుపోయేలా చేసింది. రాష్ట్రంలో పాలన ఉందా అనే అనుమానాన్ని కలిగించారు. ఎక్కడ చూసినా వేధింపులు, అణగదొక్కే దోరణిలే కనిపించాయి. పాలన ప్రజల కోసం చేయాలన్న ఆలోచనే కూడా నాటి పాలకులు చేయలేదు. ఒక ప్రణాళిక లేకుండా వ్యవహరించారు. రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారు. సంపద సృష్టించి ఆదాయం పెంచితే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టే అర్హత ఉంటుంది. ఆదాయం పెంచకుండా అప్పులు తెచ్చి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తానంటే ఎక్కడి నుంచి డబ్బులు వస్తాయి.? ఆదాయాన్ని పెంచుకుని అభివృద్ధి చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలి.

## రాజధానిలో మరో ఆరు సంస్థలకు భూకేటాయింపులు



అమరావతి : గత ప్రభుత్వ నిర్వాకం,మూడు రాజధానుల దెబ్బకు అమరావతి అంటే కొన్ని సంస్థలు భయపడి వెళ్లిపోయాయన్నారు మంత్రి నారాయణ.గతంలో భూకేటాయింపులు చేసిన సంస్థలు ఇప్పుడు సరిగా స్పందించడం లేదన్నారు. తాజాగా అమరావతిలో కొత్తగా 10 సంస్థలకు భూకేటాయింపులు చేస్తూ మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుందన్నారు...మొత్తం నాలుగు సంస్థలకు గతంలో చేసిన కేటాయింపుల్లో మార్పులు చేయగా,కొత్తగా ఆరు సంస్థలకు సబ్ కమిటీ కేటాయింపులు చేసింది..అయితే గతంలో కేటాయించిన రెండు సంస్థలకు భూముల కేటాయింపులు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది...సచివాలయంలో జరిగిన భూకేటాయింపుల మంత్రివర్గ ఉపసంఘం సమావేశానికి మంత్రులు నారాయణ,టీజీ భరత్ హాజరయ్యారు...మంత్రులు పయ్యావుల కేశవ్,దుర్గేష్ లు ఆన్ లైన్ ద్వారా హాజరయ్యారు.సమావేశం ముగిసిన తర్వాత మంత్రి నారాయణ మీడియాకు వివరాలు వెల్లడించారు. రాజధాని భూకేటాయింపుల సబ్ కమిటీ 18వ సమావేశం జరిగింది...మొత్తం 16 అంశాలకు గాను 12 అంశాలకు సబ్ కమిటీ ఆమోదం తెలిపింది...వీటిలో 2014-19 మధ్య కాలంలో భూములు కేటాయించిన పలు సంస్థలకు తిరిగి కేటాయింపుల్లో మార్పులు చేస్తూ సబ్ కమిటీ ఆమోదం తెలిపింది....సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్...సీబీఐకు రెండు ఎకరాలు అలాగే జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సంస్థకు రెండు ఎకరాలు,స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ కు ఐదు ఎకరాలు,ఆంధ్రప్రదేశ్ కోపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ కు మూడు ఎకరాలు కేటాయింపులను కొనసాగిస్తూ ఆమోదం తెలిపినట్లు మంత్రి నారాయణ చెప్పారు...ఈ నాలుగు సంస్థలకు గతంలో కేటాయించిన భూ కేటాయింపులను రివైజ్ చేసి ఆమోదం తెలిపాం..అలాగే 2014- 19లో కేటాయించిన రెండు సంస్థలకు భూ కేటాయింపులను రద్దు చేశాం. గెయిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, అంబికా అగర్ బత్తి సంస్థకు చేసిన కేటాయింపులు రద్దు చేస్తూ కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం తీసుకుంది.

# బాగా చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలి

● విద్యార్థులు పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలిలి ● తల్లులను గౌరవించాలి, ఇల్లు దాటే ముందు వారి ఆశీర్వాదం తీసుకోవాలి ● మనల్ని రక్షించే సైనికులకు గౌరవంగా సెల్యూట్ కొట్టాల్సిన బాధ్యత మనపై ఉంది ● ఇంకొల్లులో డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్‌ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి లోకేష్ ● నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో సైనిక్ స్కూల్‌ను ఏర్పాటుచేయడం ఆనందంగా ఉందని వ్యాఖ్య




ఇంకొల్లుః బాగా చదువుకున్నవారు రాజకీయాల్లోకి రావాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా ఇంకొల్లు గంగవరం రోడ్డులో మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు గారి ఆధ్వర్యంలో నూతనంగా నెలకొల్పిన డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్ ను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా సైనిక్ స్కూల్ ప్రధాన భవనంతో పాటు కంప్యూటర్, సైన్స్ ల్యాబ్, బాలబాలికల వసతి సముదాయం, క్యాంటీన్, మెస్ భవనాలను డీవీఆర్ సైనిక్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ హితేష్ చెంచురామ్ తో కలిసి మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన దగ్గుబాటి చెంచురామయ్య, దగ్గుబాటి నీలమోహన్ విగ్రహాలను మంత్రి ఆవిష్కరించారు.

**గురువులను దేవుడితో సమానంగా గౌరవించాలిలి**

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. గురుబ్రహ్మ, గురువిష్ణు, గురుదేవో, మహేశ్వరహ అంటారు. పుట్టిన దగ్గర నుంచి చనిపోయే వరకు మన జీవితంలో గురువులు కీలకపాత్ర వహిస్తారు. నేను పదో తరగతి వరకు భారతీయ విద్యాభవన్ లో చదివాను. ఆనాడు ఉన్న మా ఉపాధ్యాయులు కానివ్వండి, ఇంటర్ లిటిల్ ఫ్లవర్ లో చదివినప్పుడు ఆనాడు ఉన్న అధ్యాపకులు కానివ్వండి.. మా గురువుగా ఉన్న ప్రొఫెసర్ రాజ్ రెడ్డి గారు కానివ్వండి..ఇప్పుడు కూడా నా జీవిత ప్రయాణంలో ఎంతోమంది గురువులు నాకు సలహాలు, సూచనలు ఇస్తుంటారు. అందుకే గురువులను దేవుడితో సమానంగా గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉంటుంది.

**మనం అందరం తల్లులను గౌరవించాలి, ఇల్లు దాటే ముందు వారి ఆశీర్వాదం తీసుకోవాలిలి**

మన జీవితంలో అన్ కండిషనల్ గా మనల్ని ప్రేమించేది మన తల్లి. ఈ రోజు పెద్దలు డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు గారు సుందర్ పిచాయ్ గురించి చెప్పారు. నేను నిజంగానే ఆశ్చర్యపోయా. సుందర్ పిచాయ్ కోసం ఆయన తల్లి ఎన్నో త్యాగాలు చేశారు. తల్లుల త్యాగల వల్ల మనం చదువుకోగలుగుతున్నాం. తల్లుల త్యాగాల వల్ల మనం ఈ రోజు ఈ స్థాయికి వస్తున్నాం. అందుకే మనం తల్లులను గౌరవించాలి. ఇల్లు దాటే ముందు తప్పనిసరిగా తల్లి ఆశీర్వాదం తీసుకుని బయలుదేరాలని ఇక్కడ ఉన్న పిల్లలను కోరుతున్నా.

**పేదరికం నుంచి బయటకు రావాలంటే అద్భుతమైన విద్యను అందించాలిలి**

ఈ రోజు నాకు చాలా ఆనందంగా ఉంది. పెద్దలు డాక్టర్ వెంకటేశ్వరరావు గారి నాయకత్వంలో ఈ రోజు ఈ సైనిక్ స్కూల్ ను ఏర్పాటుచేసి మారుమూల ప్రాంతానికి ఏకంగా ఒక సైనిక్ స్కూల్ ను తీసుకురావడం జరిగింది. నేను బలంగా నమ్మేది పేదరికం నుంచి బయటకు రావాలంటే అద్భుతమైన విద్యను అందించాల్సిన అవసరం ఉంది. విద్య వల్లే మన జీవితాల్లో అద్భుతమైన మార్పులు వస్తాయి. ఆనాడు విజనరీ వ్యక్తి దగ్గుబాటి వెంకటేశ్వరరావు గారి తండ్రి దగ్గుబాటి చెంచురామయ్య గారు విద్య శక్తి ఏంటో తెలుసుకుని 1980ల్లోనే అద్భుతమైన విద్యాసంస్థలను ఏర్పాటుచేశారు. ఇంటర్, డిగ్రీ, పీజీ కాలేజీలను ఏర్పాటుచేసి నిరుపేద కుటుంబాల పిల్లలకు ఆనాడు నాణ్యమైన విద్యను అందించడం జరిగింది. ఈ రోజు ఆయన వారసత్వాన్ని కొనసాగించేందుకు మా పెదనాన్న గారు దగ్గుబాటి వెంకటేశ్వరరావు గారు, పెద్దమ్మ దగ్గుబాటి పురందేశ్వరి గారు, తమ్ముడు హితేష్, చెల్లి నివేదిత పేరిట అద్భుతమైన స్కూల్స్ ను ఏర్పాటుచేశారు. కేజీ నుంచి పీజీ వరకు అద్భుతమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ కుటుంబం ఈ రోజు పనిచేస్తోంది. ఏ ఏడాది నుంచి సైనిక్ స్కూల్ ను ఏర్పాటుచేశారు.

**నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో సైనిక్ స్కూల్ ను ఏర్పాటుచేయడం ఆనందంగా ఉందిలి**

పెదనాన్న గారు అధికారంలో ఉన్నా, లేకపోయినా అహర్నిశలు ప్రజల కోసం పనిచేయాలన్న మంచి ఆలోచనతో ఈ రోజు సైనిక్ స్కూల్ ను ఏర్పాటుచేయడం జరిగింది. గతంలో ఆయన ఎంపీగా, మంత్రిగా, ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించారు. ఈనాడు పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ రోజు సైనిక్ స్కూల్ ను ఏర్పాటుచేయడం నాకు చాలా ఆనందంగా ఉంది. ఇప్పుడు మూడో తరం కూడా వచ్చింది. ఆ మూడో తరం పేరే హితేష్. తాత, తండ్రి ఆలోచనలను ముందుకు తీసుకెళ్తున్నారు. నాణ్యమైన విద్య నిరుపేద విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో హితేష్ పనిచేస్తుండటం చాలా ఆనందంగా ఉంది. మీకు అండగా నిలబడతాం. ప్రభుత్వ పరంగా సహకరిస్తాం. ఈ పవిత్రమైన కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నాం.

**మనల్ని రక్షించే సైనికులకు గౌరవంగా సెల్యూట్ కొట్టాల్సిన బాధ్యత మనపై ఉందిలి**

సైనిక్ స్కూల్ గురించి మాట్లాడినప్పుడు నాకు గుర్తుకువచ్చేది పహల్గాం ఉగ్రదాడి ఘటన. శత్రువులను ప్రధాని మోదీ గారు ధీటుగా ఎదుర్కొన్నారు. వారికి సరైన గుణపాఠం చెప్పారు. మన సైనికులు మనకోసం నిలబడుతున్నారు. మనకోసం పోరాడుతూ జవాన్ మురళీనాయక్ చనిపోయారు. మురళీ నాయక్ తల్లిదండ్రులను నేను పరామర్శించాను. ఆ కుటుంబానికి ఆయన ఒక్కరే బిడ్డ. ఆర్మీలోకి వద్దని తల్లిదండ్రులు చెప్పినా దేశానికి సేవ చేస్తానని వెళ్లాడు. ఒకవేళ చనిపోతే దేశం మొత్తం కుటుంబానికి అండగా నిలుస్తుందని చెప్పిన వ్యక్తి మురళీ నాయక్. సైనికుల త్యాగాల వల్లే నేడు మనం సురక్షితంగా ఉండగలుగుతున్నాం. ఇలాంటి అద్భుతమైన సైనికులను అందించేందుకే సైనిక్ స్కూల్ ను ఏర్పాటుచేశారు. మన ప్రాంతాల నుంచి వెళ్లిన సైనికులు తిరిగివచ్చినప్పుడు వారిని జచాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. సైనికులకు గౌరవంగా సెల్యూట్ కొట్టాల్సిన బాధ్యత మనపై ఉంది. ఇది మరువకూడదు.

**విద్యార్థులు పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలిలి**

ఇక్కడ పిల్లలను చూస్తుంటే దేవాన్ష్ గుర్తుకువస్తున్నాడు. దేవుడు మనకు పరీక్షలు పెడతాడు. ఆ పరీక్షలు జయించే శక్తి కూడా ఇస్తాడు. ఒక్క ఎగ్జామ్ లో ఫెయిల్ అయితే ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మనం భయపడాల్సిన అవసరం లేదు. జీవిత ప్రయాణంలో మనం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటాం. మనందరం రోడ్ లెస్ ట్రావెల్ ఎంచుతకోవాలి. కష్టమైన మార్గమైనా ఎంచుకోవాలి. 40 ఏళుగా గెలవని మంగళగిరిని ఎంచుకుని నేను పోటీచేశా. మొదటిసారి ఓడిపోయాను. రెండోసారి కసితో పనిచేసి రాష్ట్రంలో మూడో అత్యధిక మెజార్టీతో విజయం సాధించాను. నన్ను ఎంతో ఎగతాళి చేశారు. గెలుపే లక్ష్యంగా పెట్టుకుని పనిచేశా. పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలి.

**బాగా చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలిలి**

రెండో సాహసోపేత నిర్ణయం విద్యాశాఖ తీసుకోవడం. చాలామంది వద్దన్నారు. ఛాలెంజ్ లు అంటే నాకు చాలా ఇష్టం. ఆ ఛాలెంజ్ లు స్వీకరిస్తా. ఏపీలో ప్రభుత్వ విద్య ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని చెప్పడం జరిగింది. విద్యాశాఖలో సంస్కరణలు తీసుకువచ్చాం. దేశం మొత్తం రాష్ట్రం వైపు చూసేలా విద్యావ్యవస్థను తీర్చిదిద్దే బాధ్యత మన ప్రభుత్వం తీసుకుంటుంది. పిల్లలు ఛాలెంజ్ లను నవ్వుతూ స్వీకరించాలి. విశాఖలో జరిగిన ప్రపంచ యోగా దినోత్సవంలో 3 లక్షల మందికి పైగా యోగసనాలు వేసి గిన్నీస్ రికార్డ్ సాధించాం. ఇందుకు మంత్రుల సంఘం ఛాలెంజ్ గా తీసుకుని పనిచేశాం. యువతకు ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. అనేక పెట్టుబడులు తీసుకువస్తున్నాం. బాగా చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలి. దేశంలో మార్పు కోసం కష్టపడాలి. రాజకీయల ద్వారా ఆ మార్పు తీసుకురావాలి. బాగా చదవండి. జీవితంలో సెటిల్ అయి దేశానికి సేవ చేసేందుకు తిరిగి రాజకీయాల్లోకి రావాలని కోరుతున్నానన్నారు. అంతకుముందు కళాశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ హితేష్ చెంచురామ్ తదితరులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ హితేష్ చెంచురామ్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల ఎమ్మెల్యే వి.నరేంద్ర వర్మ, చీరాల ఎమ్మెల్యే ఎంఎమ్ కొండయ్య, మాజీ ఎమ్మెల్యే గరటయ్య, బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళీ, బాపట్ల ఎస్పీ తుషార్ డూడీ తదితరులు పాల్గొన్నారు.

## గెలిచింది కూటమికాదు... ప్రజలే



సూర్య ప్రతినిధి, ఒంగోలు : రాష్ట్ర చరిత్రను మార్చిన రోజు, ప్రజాస్వామ్యం గెలిచిన రోజు. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ గారి రాజ్యాంగం గొప్పతనం ఏంటో మరోసారి తెలిసిన రోజు అని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సుపరిపాలన %-% తొలిఅడుగు సందర్భంగా రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లోకేష్ మాట్లాడుతూ... అందరూ కూటమి గెలిచింది, టిడిపి గెలిచింది, జనసేన గెలిచింది, బిజెపి గెలిచింది అంటున్నారు. గెలిచింది కూటమి కాదు గెలిచింది ప్రజలు. 94 శాతం స్ట్రైక్ రేట్ ..164 అవుట్ ఆఫ్ 175. ప్రజలు రికార్డులు బద్దలు కొట్టారు. చరిత్రను తిరగరాసారు. ఇది ప్రజా విజయమని అన్నారు.

**కంపెనీలను తరిమేశారు :** రాజ్యాంగం ఎంత గొప్పదైనా దానిని అమలు చేసేవారు చెడ్డవారు అయితే చెడ్డ ఫలితాలే వస్తాయని డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ గారు అన్నారు. గత ఐదేళ్లు విధ్వంస పాలన మనం చూసాం. 10 లక్షల కోట్లు అప్పు చేసారు. ఆంధ్రప్రదేశ్ ను అప్పులప్రదేశ్ గా మార్చేసారు. ఒక్క కొత్త కంపెనీ తీసుకురాలేదు.. ఉన్న కంపెనీలు తరిమేసారు. దేశంలో ఎక్కడైనా పెట్టుబడులు పెడతాం ఆంధ్రప్రదేశ్ లో మాత్రం పెట్టుబడులు పెట్టం అని ఒక పెద్ద కంపెనీ అధినేత ప్రకటించారు. ఆరోజు పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో చెప్పడానికి అదో ఉదాహరణ. అయిదేళ్లలో ఒక్క రోడ్డు వెయ్యలేదు.. కనీసం రోడ్డు పై గుంతలు పూడ్చలేదు. ఒక్క సాగునీటి ప్రాజెక్టు కట్టలేదు.. రాయలసీమ కు వరం లా ఉన్న డ్రిప్ ఇరిగేషన్ ను కూడా రద్దు చేసారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండానే జాతికి అంకితం ఇచ్చారు. కప్పుడు నీళ్లు పోసి కుప్పంకు నీరు ఇచ్చాం అన్నారు. కడప స్టీల్ ప్లాంట్ కు రెండుసార్లు శంకుస్థాపన చేసారే తప్ప ఒక్క ఇటుక పెట్టలేదు. విశాఖపట్నంలో 700 కోట్లతో రాయల్ ప్యాలస్ కట్టుకున్నారే తప్ప రైల్వే జోన్, విశాఖ ఉక్కు గురించి పట్టించుకోలేదు.

## సినిమాల్లోనే పవన్ స్టార్ ఇప్పుడు మాత్రం ఫ్లవర్ స్టార్

ఏపీస్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పవన్ కళ్యాణ్ సినిమాల్లో పవర్ స్టార్ అని.. కానీ ఇప్పుడు ఫ్లవర్ స్టార్ అని మాజీ మంత్రి రోజా విమర్శలు గుప్పించారు. ఎన్నికలకు ముందు యువతకు ఇచ్చిన హామీలను.. అధికారంలోకి వచ్చాక మర్చిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు భృతి ఇవ్వకుండా తమకు మాత్రం జాబ్ లు తెచ్చుకున్నారని మండిపడ్డారు. పవన్ తనకు డిప్యూటీ సీఎం జాబ్.. తన అన్న నాగబాబుకు ఎమ్మెల్సీ జాబ్ ఇప్పించుకున్నారు కానీ యువతను మాత్రం పట్టించుకోవడం లేదని ఫైర్ అయ్యారు. అలానే చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్ యువతకు చేసిన మోసాన్ని.. నిరుద్యోగులకు చేసిన మోసాన్ని ఎండగడుతూ ప్రతి కలెక్టరేట్ వద్ద కూడా యువత భారీ ఎత్తున ఈ రోజు ధర్నా చేస్తూ కలెక్టర్లకి వినతిపత్రం ఇస్తున్నారన్నారు రోజా. ఒక్కరికి కూడా ఈరోజు ఉద్యోగం ఇవ్వలేదని.. ఈ రాష్ట్రంలో కోటి అరవై లక్షలు ఇల్లు ఉన్నాయన్నారు. ఆ నిరుద్యోగుల పరిస్థితి ఏంటని మాజీ మంత్రి ప్రశ్నించారు. చంద్రబాబు మొదటి సంతకం చేసిన డీఎస్సీలో ఇప్పటివరకు ఒక టీచర్ కూడా భర్తీ చేయలేదని మండిపడ్డారు. %ూశ్రీంశీ =ము౯% "కారులో వచ్చి.. జగన్ ఇంటిపై విసిరేసి వెళ్లాడు: సీసీటీవీ ఫుటేజీలో..!!" నేడు యువత సమస్యలపై పోరుబాట కార్యక్రమానికి వైసీపీ పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే అన్ని జిల్లా కేంద్రాల్లోని కలెక్టరేట్ వద్ద యువకులు, నిరుద్యోగులు, విద్యార్థులు నిరసన చేపడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# 26న అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టుకు శంకుస్థాపన

● ముఖ్య అతిథులుగా కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ పురందేశ్వరీ ● కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రూ.375 కోట్లతో ఏపీ టూరిజం అభివృద్ధి ● శంకుస్థాపనకు విచ్చేస్తున్న కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు ధన్యవాదాలు ● జగన్ లాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉండకూడదని ప్రజలు తీర్మానాలు చేయాలి

రాజమహేంద్రవరం: అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టుకు జూన్ 26న ఉదయం 10 గం.లకు కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరీ చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. సోమవారం రాజమహేంద్రవరంలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు, కేంద్రం ద్వారా రాష్ట్ర పర్యాటకానికి వచ్చిన నిధులు, యోగాంధ్ర-2025 విజయం, తమిళనాడు మురగన్ సదస్సు, తాజా రాజకీయ అంశాలు, సినిమా పాలసీ తదితర అంశాలపై కూలంకషంగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రోత్సాహంతో కేంద్రం ద్వారా దాదాపు రూ.375 కోట్ల విలువైన పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ సహకారం, సీఎం చంద్రబాబు నాయుడు పట్టుదల, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాజమహేంద్రవరం ఎంపీల సంపూర్ణ సాయంతో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు సాకారమయిందన్నారు. శంకుస్థాపన కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామన్నారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి పనులన్నీ పూర్తి చేసి పర్యాటకులకు అందుబాటులోకి తెస్తామన్నారు. తద్వారా ఏటా దాదాపు 15 -20 లక్షల మంది పర్యాటకులు వచ్చే అవకాశముందని, తద్వారా 8వేల మందికి పైగా ఉపాధి కలిగి, ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని భావిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ సందర్భంగా అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు శంకుస్థాపనకు విచ్చేస్తున్న కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ కు మంత్రి కందుల దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు.

**ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ఇంకా ఏమన్నారంటే...**

**హేవలాక్ వంతెన పునర్నిర్మాణంలి:**

కేంద్ర ప్రభుత్వ పథకం సాస్కి -2024-25 (స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్) స్కీమ్ ద్వారా దాదాపు రూ.94.44 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన అఖండ గోదావరి ప్రాజెక్టుతో గోదావరి పరివాహక ప్రాంతాలకు కొత్త సొబగులు రానున్నాయని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ నిధులతో చారిత్రక నగరంగా పేరొందిన రాజమహేంద్రవరంలో 127 ఏళ్ల చరిత్ర గలిగి వారసత్వ సంపదకు ప్రతీకగా నిలిచిన ప్రతిష్టాత్మక హేవలాక్ వంతెన పునర్నిర్మించి చారిత్రక, సాంస్కృతిక, వినోద కార్యక్రమాలకు వేదికగా చేయాలని నిర్ణయించామన్నారు. అందులో భాగంగా 2.7 కి.మీ ల పొడవైన వంతెనపై 54 స్పాన్‌లు ఉన్నాయని, వీటిలో 25 స్పాన్‌లను అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. హేవలాక్ వంతెన ప్రాంతంలో ఒక్కో స్పాన్ క్రింద ఒక్కో థీమ్ ను ఏర్పాటు చేయనున్నామన్నారు. అందులో రాజమహేంద్రవరం చరిత్ర, ఏపీ చరిత్రను తెలిపే స్పాన్ ఉంటుందన్నారు. జలపాతాలు, గ్లాస్ వంతెనలు, గేమింగ్ జోన్, స్పేస్ థీమ్, అర్బన్ హాట్ క్రాఫ్ట్ బజార్, హ్యాంగింగ్ గార్డెన్స్, హాలోగ్రామ్ జూ, టైమ్ ట్రావెల్, రైల్ మ్యూజియం, ఆక్వేరియం టన్నెల్ లు ఏర్పాటు చేసి అభివృద్ధి చేయనున్నామని పేర్కొన్నారు. ఈ థీమాటిక్ జోన్‌లకు అనుకుని సందర్శకులకు



అవసరమైన సౌకర్యాలను అందించేలా 10 బఫర్ స్పేస్‌లు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఉపయోగంలో లేని బ్రిడ్జిని కూల్చేదామని రైల్వే శాఖ భావించినప్పుడు ఉభయ గోదావరి జిల్లాల ప్రజల సెంటిమెంట్ ను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నామని నేపథ్యాన్ని వివరించారు. ప్రజల ఉపయోగార్థం, సందర్శనార్థం చేపట్టే ప్రాజెక్టులో భాగంగా బ్రిడ్జి భద్రతా ప్రమాణాలపై దృష్టి కేంద్రీకరించామన్నారు. నేషనల్ రివర్ కన్జర్వేషన్ ప్రోగ్రాం ప్రకారం పర్యావరణ కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటామన్నారు.

**పర్యాటక కేంద్రంగా బ్రిడ్జిలంకలి:**

18వ స్పాన్ అనంతరం 120 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బ్రిడ్జిలంకలో టెంట్ సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతేగాక గోదావరి నది వెంట ఘాట్ లకు వెళ్లేలా బ్రిడ్జి లంక వద్ద బోటింగ్ సౌకర్యం అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. గేమింగ్ జోన్ ఏర్పాటు చేసి పర్యాటకులకు ఆహ్లాదాన్ని, ఆనందాన్ని కల్పిస్తామన్నారు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డికి సుప్రీం షాక్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బుగ్గమఠం భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇవ్వాలన్న పెద్దిరెడ్డి అభ్యర్థనను అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. జస్టిస్ కేవీ. విశ్వనాథన్, జస్టిస్ ఎన్. కోటీశ్వర్ సింగ్‌ల ధర్మాసనం ఈ అంశంపై నేడు విచారణ జరిపి తీర్పు వెల్లడించింది. కాగా పెద్దిరెడ్డి తరపున సీనియర్ న్యాయవాది మణిందర్ సింగ్ వాదనలు వినిపించారు. ధర్మాసనం తాము కేసు మెరిట్స్‌లోకి వెళ్లబోమని స్పష్టం చేసింది. "ఈ అంశం ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పెండింగ్‌లో ఉంది. అందువల్ల అక్కడే తేల్చుకోవాలి," అంటూ సుప్రీంకోర్టు సూచించింది. ఈ సందర్భంగా సుప్రీం ధర్మాసనం రెండు వారాలపాటు యథాతథ స్థితి (%హ్ఛబం ఁబశీ%) కొనసాగించాలని ఆదేశించింది. అనంతరం హైకోర్టు ఆదేశాల తర్వాత కేసు మెరిట్స్‌ను పరిగణలోకి తీసుకుని తుది తీర్పు ఇవ్వవచ్చని తెలిపింది. %ూశ్రీంశీ =ము౯% "పవన్ కళ్యాణ్ పవర్ స్టార్ కాదు " ఫ్లవర్ " స్టార్ - మాజీ మంత్రి రోజా " దాంతో ఇప్పుడు ఏపీ హైకోర్టు డివిజన్ బెంచ్ నిర్ణయం కీలకం కానుంది. ఈ పరిణామంతో బుగ్గమఠం భూముల వివాదం న్యాయపరంగా కీలక మలుపు తిరిగినట్లు కనిపిస్తోంది. రెండు వారాల యథాతథ స్థితి నేపథ్యంలో.. ఈ వ్యవహారం హైకోర్టు డివిజన్ బెంచ్ తుది తీర్పుపై ఆధారపడి ఉంటుంది. రాజకీయంగా కీలకమైన ఈ కేసులో పెద్దిరెడ్డికి ఊరట దక్కకపోవడంతో వైసీపీ వర్గాల్లో ఆందోళన నెలకొంది.



# దూకుడు పెంచిన సిట్ : మాజీ సీఎస్ కీలక వాంగ్మూలం

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్) దూకుడు పెంచింది. అందులోభాగంగా సోమవారం ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసింది. అయితే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ బ్రాంచ్( ఎస్ఐబీ) రివ్యూ కమిటీ ప్యానల్‌ను తప్పుదోవ పట్టించిందని తెలంగాణ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి వాంగ్మూలం ఇచ్చింది. ఫోన్ ట్యాపింగ్ కోసం ఎస్ఐబీ పంపిన నెంబర్లపై అభ్యంతరం వ్యక్తం చేసినట్లు మాజీ సీఎస్ ఈ సందర్భంగా వాంగ్మూలం ఇచ్చినట్లు తెలుస్తోంది. అలాగే సాధారణ పరిపాలన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు స్టేట్‌మెంట్‌ను సైతం సిట్ అధికారులు రికార్డు చేశారు. మావోయిస్టు సానుభూతిపరులు ఉగ్రవాద సంబంధిత సంస్థలతో సంబంధాలు కలిగి ఉన్నారని ఎస్ఐబీ నుంచి రివ్యూ కమిటీకి లేఖ ఇచ్చినట్లు గుర్తించారు. మరోవైపు ట్యాపింగ్ కేసులో కాంగ్రెస్ నేతల వాంగ్మూలాలను సిట్ అధికారులు నమోదు చేస్తున్నారు.

ఆ క్రమంలో ఈ ప్రక్రియ కొనసాగుతోంది. ఇక సాధారణ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో రేవంత్ రెడ్డి బరిలో దిగిన సమయంలో.. ఆయనతోపాటు ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఫోన్లు సైతం ట్యాప్ అయినట్లు సిట్ దర్యాప్తులో గుర్తించారు.

అలాగే వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నేత బిళ్ల సుధీర్ రెడ్డి వాంగ్మూలాన్ని సైతం నమోదు చేశారు. ఆ క్రమంలో వాంగ్మూలాల నమోదు ప్రక్రియ కొనసాగుతోంది.

# అప్లికేషన్ రిజెక్ట్ చేస్తే కారణం చెప్పాల్సిందే!

● భూ సమస్యల దరఖాస్తులపై సర్కార్ నిర్ణయం ● ఇష్టమొచ్చినట్లు అప్లికేషన్లను తిరస్కరిస్తున్న అధికారులు ● వెల్లువెత్తుతున్న ఫిర్యాదులు
● తిరస్కరణకు లిఖితపూర్వకంగా కారణం చెప్పాలన్న సర్కార్ ● రెవెన్యూ సదస్సులో రాష్ట్రవ్యాప్తంగా 8 లక్షలకు పైగా దరఖాస్తులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. ఏ ఒక్క భూ సంబంధిత దరఖాస్తునూ.. నిర్దిష్టమైన, లిఖితపూర్వకమైన కారణం లేకుండా తిరస్కరించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులు ఇష్టమొచ్చినట్లు అప్లికేషన్లు తిరస్కరిస్తున్నారన్న ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో అందుకు కచ్చితమైన, సరైన కారణాన్ని చూపాల్సిందేనని ఆదేశించింది. గతంలో ధరణి పోర్టల్లో అప్లికేషన్లు పెట్టుకున్నప్పటికీ వాటిని కారణంగా లేకుండా కింది స్థాయి సిబ్బంది రిజెక్ట్ చేయడంతో ఇప్పుడు మళ్లీ రెవెన్యూ సదస్సుల్లో 8 లక్షలకు పైగా అప్లికేషన్లు వచ్చినట్లు ప్రభుత్వం గుర్తించింది. ఫీల్డ్ లెవెల్ లోనూ తహసీల్దార్లు ఇష్టారీతిన దరఖాస్తులు తిరస్కరించడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సర్కారు, దీనికి కళ్లెం వేసేందుకు కీలక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. గతంలో మాదిరి ఇష్టమొచ్చినట్లు వ్యవహరించొద్దని, అక్రమాలకూ తావివ్వకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నది. వాస్తవానికి భూ భారతి చట్టం ప్రకారం.. భూ భారతి పోర్టల్లో ఏ అప్లికేషన్ పెట్టుకున్నా.. వాటిని రిజెక్ట్ చేస్తే కారణం చెప్పాల్సి ఉంటుంది. ఇప్పుడు ఆఫ్లైన్లో దరఖాస్తులు స్వీకరించడం పెద్దఎత్తున అప్లికేషన్లు రావడంతో వాటిని డిస్పోజ్ చేసేందుకు లేనిపోని కారణాలు పెట్టి తిరస్కరణ చేయడం ఉండకూడదని, అవినీతికి ఆస్కారం ఉండొద్దని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది. దీంతో రైతులు లబ్ధి పొందనున్నారు.

**మళ్లీ కార్యాలయాల చుట్టూ తిరగొద్దు**

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు మంచి స్పందన వచ్చింది. ఈ సదస్సుల్లో భూమికి సంబంధించిన రకరకాల సమస్యలపై ప్రజల నుంచి 8 లక్షలకు పైగా దరఖాస్తులు అందాయి. ఇందులో వారసత్వ భూముల బదిలీలు, భూ రికార్డుల సవరణలు, సరిహద్దు వివాదాలు, పట్టాదారు పాసుపుస్తకాల జారీ, మిస్సింగ్ సర్వే నంబర్లు, నాలా కన్వర్షన్లు వంటి ఎన్నో అప్లికేషన్లు ఉన్నాయి. అయితే, ఈ దరఖాస్తుల్లో పైలట్ మండలాల్లో చాలా వరకు ఎలాంటి స్పష్టమైన కారణం లేకుండానే అధికారుల నుంచి అప్లికేషన్లు తిరస్కరణకు గురవుతున్నాయనే ఫిర్యాదులు ప్రభుత్వాన్ని చేరాయి. దీనివల్ల ప్రజలు మళ్లీ మళ్లీ ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వస్తున్నదని, కాలయాపనతో పాటు భూ భారతి పోర్టల్ లో అప్లికేషన్ పెడితే ఆర్థికంగా కూడా నష్టపోతున్నారని ప్రభుత్వం గుర్తించింది. దీనిపై దృష్టి సారించిన ప్రభుత్వం రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన లక్షలాది దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని, వాటిని తిరస్కరించే ముందు పరిశీలించి సరైన కారణం చెప్పాలని ప్రభుత్వం ఆదేశించింది. కొంతమంది తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులు దరఖాస్తులను పరిశీలించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, సరైన కారణాలు చూపకుండానే తిరస్కరిస్తున్నారని ఇటీవల ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి సైతం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై తిరస్కరణకు గురైన ప్రతి దరఖాస్తుకు, అందుకు గల పూర్తి కారణాన్ని వివరంగా అప్లికెంట్కు తెలియజేయాలని స్పష్టం చేశారు. అంతేగాకుండా, అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సి వస్తుంది.

**మరో ధరణి కావొద్దనే**

గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్.. రైతులను ముప్పుతిప్పలు పెట్టింది. లక్షల సంఖ్యలో కొత్త భూ సమస్యలు తెరపైకి వచ్చాయి. ఎన్నికల ప్రచారంలో ధరణిని బంగాళఖాతంలో వేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అందులో భాగంగానే అధికారంలోకి వచ్చిన తర్వాత అందరి సలహాలు, సూచనలతో భూ భారతి చట్టాన్ని తెచ్చింది.

### స్థానిక సంస్థల ఎన్నికలపై

# హైకోర్టులో విచారణ



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః స్థానిక సంస్థల ఎన్నికల పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం విచారణ జరిపింది. ఆరు నెలల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల కేసు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున న్యాయవాదులు తమ వాదనలను కోర్టుకు వినిపించారు. ఎన్ని రోజుల్లో ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహిస్తుందో చెప్పాలని హైకోర్టు పిటీషనర్లను ప్రశ్నించింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. ఎందుకు ఎన్నికలు నిర్వహించలేదని న్యాయస్థానం నిలదీసింది. తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే ఇంకా పూర్తి అవ్వలేదని కొంత సమయం కావాలని కోర్టుని ప్రభుత్వం కోరింది. ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ అడిగింది. ఎన్నికలైనా పెట్టాలని లేదా పాత సర్పంచ్‌లనే కొనసాగించాలని పిటీషనర్లు వాదనలు వినిపించారు. ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలనే నిబంధన ఉందని.. కానీ ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహించలేదని పిటీషనర్లు వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. పిటీషనర్లు, ప్రభుత్వం, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ వాదనలు విన్న తర్వాత న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకుంది. కాగా 2024 ఫిబ్రవరి 1వ తేదీన తెలంగాణ సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిన విషయం తెలిసిందే.

# బోనాల ఉత్సవాలకు రండి

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి శ్రీ ఉజ్జయిని మహం కాళి బోనాల ఉత్సవాల ఆహ్వాన పత్రిక అంది ంచిన మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ ఉన్నతాధి ,కారులు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆశీర్వచనం అందించిన ఉజ్జయిని మహంకాళి ఆలయ అర్చకులు. జూలై 13 న సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాలు. ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలకు రావాలని సీఎంను ఆహ్వానించిన మంత్రులు.



# తెలంగాణలో జోరుగా ఉపాధి పనులు

● మొదటి రెండు నెలల్లోనే 70 శాతం పూర్తి ● పని దినాలు రెట్టింపు చేయాలని కేంద్రాన్నికోరతాం
● పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క




తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి హామీ పనులు జోరుగా సాగుతున్నాయి. కేంద్రం కేటాయించిన ఆరున్నర కోట్ల పనిదినాల్లో ఇప్పటికే 4.53 కోట్ల పనిదినాలను తెలంగాణ పూర్తి చేసింది. అంటే మొత్తం కేటాయించిన పనిదినాల్లో 70 శాతం టార్గెట్ ను తెలంగాణ రీచ్ అయ్యింది. అయితే గతంలో మాదిరిగా 12 కోట్ల పని దినాలు తెలంగాణకు కేటాయించాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ది శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే లేఖ రాశారు. పని దినాలు రెట్టింపు చేయాలని కేంద్రాన్నికోరనున్నట్లు మంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రం నుంచి అనుమతులు వస్తాయన్న నమ్మకంతో ఉపాధి హామీ పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేగవంతం చేసింది. ఈ ఏడాది ఇప్పటి వరకు 18.9 లక్షల కుటుంబాల్లోని 28.48 లక్షల మంది ఉపాధి కూలీలకు పని కల్పించారు. ఒక్కో కుటుంబం సగటున 24 రోజుల పని దినాలను పూర్తి చేసుకుంది. 1127 కుటుంబాలు వంద రోజుల పనిదినాలను పూర్తి చేసుకున్నాయి. అయితే సగటున ఒక్కో కూలీకి రూ. 250.75 రోజువారి వేతనం లభిస్తుంది. అయితే రోజు వారి వేతనం రూ.307 దక్కేలా చర్యలు తీసుకుంటున్నారు. ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేస్తూ కూలీ గిట్టుబాటు అయ్యేలా చర్యలు చేపడుతున్నారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా వ్యవసాయ అనుబంధ పనులకు తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోంది. ఉపాధి హామీ పనుల్లో 60 శాతం పనులు వ్యవసాయ అనుబంధ పనులు చేయించాలని లక్ష్యం పెట్టుకోగా.. వ్యవసాయ అనుబంధ పనులు 50 శాతంగా నమోదయ్యాయి. ఇందులో ప్రధానంగా ఫాం పాండ్స్, పశువుల కొట్టాలు, మొక్కల నాటింపు వంటి పనులు లక్షకు పైగా కొనసాగుతున్నాయి. జీపీ భవనాలు, అంగన్వాడీ భవనాలు, సీసీ రోడ్ల వంటి మౌళిక వసతుల కల్పన పనులు లక్షా 31 వేలకు పైగా కొనసాగుతున్నాయి. అయితే ఉపాధీ హామీ పనుల్లో ఉపాధి కల్పన తో పాటు గ్రామీణ ప్రాంతాల్లో సదుపాయాల కల్పన, ఆస్థుల సృష్టి కి తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోంది. మే మాసం ముగిసే నాటికి ఉపాధి హామీలో భాగంగా రూ. 1416 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసింది. అందులో రూ.1151.67 కోట్లు వేతనాలు కాగా, రూ.191.03 కోట్లు మేటీరియల్ కాంపోనెంట్ గా నమోదు అయ్యింది. అయితే కేంద్రం నుంచి నిధుల విడుదలతో జాప్యం అయినా కూలీలకు ఇబ్బందులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు వేతనాలను ఉపాధి కూలీల ఖాతాల్లో జమచేస్తోంది. ఇప్పటి వరకు కూలీల ఖాతాల్లో 733.52 కోట్లు జమ అయ్యాయి. అయితే ఉపాధి హామీ పనులకు తెలంగాణలో భారీ డిమాండ్ ఉంది. మరీ ముఖ్యంగా వ్యవసాయ అనుబంధ పనులకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుండటంతో, ఉపాధి పనులకు ప్రజలు మొగ్గు చూపుతున్నారు. అయితే గత ఏడాదిత పోలిస్తే ఉపాధి పనిదినాలను సగానికి కేంద్ర ప్రభుత్వం కుదించింది. దీనిపై తన అసంతృప్తిని వ్యక్తం చేస్తూ..కేంద్ర ప్రభుత్వానికి మంత్రి సీతక్క ఇప్పటికే లేఖ రాశారు. అపాయింట్ మెంట్ రాగానే కేంద్ర పెద్దలను కలసి...ఉపాధి పని దినాలను కనీసం 12 కోట్లకు పెంచాలని విజ్ఞప్తి చేయనున్నారు.





# బీసీ చేతివృత్తులకు చేయూత

● బోనాల ఉత్సవాల సందర్భంగా ఎగ్జిబిషన్● చేతివృత్తుల కళాకారుల ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకం
● హాజరుకానున్న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కళాకారులు ● పర్యావరణ హితమైన చేతి వృత్తుల వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ ● బీసీ కుల సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొనాలి ● పెద్ద ఎత్తున చేతివృత్తుల వారిని ప్రోత్సహించాలి
● బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః తెలంగాణ ప్రభుత్వము బోనాల ఉత్సవాల సందర్భంగా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 25 నుండి 29 వరకు ఐదు (5) రోజులు బి.సి. చేతివృత్తుల కళాకారులచే తయారుచేసిన వివిధ వస్తువుల ప్రదర్శన, అమ్మకం నిర్వహిస్తున్నామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. టాంక్ బండ్, అంబేద్కర్ విగ్రహము ప్రక్కన గల ప్రదేశములో ప్రతిష్టాత్మకంగా ఈ ఎగ్జిబిషన్ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ప్రదర్శనలో కుమ్మరులు వారు తయారుచేసిన మట్టిపాత్రలు, గౌడన్నలచే 'నీరా' స్టైల్, మేదరివారు తయారు చేసిన వెదురు వస్తువులు, పూసలవారి సామగ్రి అలాగే పోచంపల్లి, గద్వాల, నారాయణ పేట మొదలైన చేనేత ఉత్పత్తులు, ఇతర బిసి వర్గాలచే తయారుచేసిన వస్తువులు అందుబాటులో ఉంటాయి. ఇది కాకుండా తెలంగాణ వంటకాలు, బెస్త సోదరులచే చేప వంటకాలు మరియు ఇతర భోజన స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నాం. ఈ ప్రదర్శన ప్రతిరోజు ఉదయం 10:00 గంటల నుండి సాయత్రం 09:30 గంటల వరకు ఉంటుంది. ప్రవేశము ఉచితము. బీసీ చేతివృత్తుల వారి పర్యావరణ హితమైన ఉత్పత్తుల ప్రదర్శనకు నగర ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలి. ఈ ప్రదర్శనను తిలకించి వారికి నచ్చిన వస్తువులు, పర్యావరణ హితమైన, ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఉత్పత్తులు కొనుగోలు చేసి చేతివృత్తుల వారికి చేయూత ఇవ్వాలని, ఈ ప్రదర్శన విజయవంతము చేయాలని బి.సి. సంక్షేమ శాఖ తరఫున మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తెలియజేశారు.

# బీసీ బిల్లుకు రాజకీయ రంగు పులమడం సరికాదు

● బీసీల గురించి కవితకు మాట్లాడే అర్హత లేదు ● రాజ్యసభ సభ్యులు, బీసీ నేత ఆర్.కృష్ణయ్య అంటే గౌరవం
● డిల్లీ వస్తాం..మీరు ప్రధాని అపాయింట్మెంట్ తీసుకోండి అందరం కలిసి వెళదాం ● మీ తమ్ముడిగా రిక్వెస్ట్ చేస్తున్నా కృష్ణన్నన్నా ● మా నాయకుడు రాహుల్ గాంధీ పార్లమెంట్ సాక్షిగా బీసీ విజన్ గురించి బల్ల గుద్ది చెబుతున్నారు
● కవిత సత్రంలో భోజనం పెడుతుంటే కూడా సిఫార్సు లెటర్ కావాలి అనే రకం ● సన్నాయి నొక్కులు నొక్కితే అర్థమే లేదు ● బీసీల రిజర్వేషన్లపై సీఎం రేవంత్, టీపిసిసి అధ్యక్షులు నుంచి క్యాబినెట్ వరకు క్లియర్ కట్‌గా ఉన్నాం
● రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః బీసీ బిల్లుకు రాజకీయ రంగు పులమడం సరికాదని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ మార్గదర్శకం లో సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో బీసీ బిల్లును చట్టం రూపంలో చేసుకొని గవర్నర్ కి పంపిన విషయం తెలిసిందే అన్నారు. సోమవారం గాంధీ భవన్‌లో మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడారు. కవితకి సూటి ప్రశ్న బిఆర్ ఎస్ హయంలో బలహీన వర్గాల తరపున గొంతెత్తి ఉంటే బాగుండేది. బీసీల గురుంచి కవితకు మాట్లాడే అర్హత లేదు. రాజ్యసభ సభ్యులు, బీసీ నేత ఆర్.కృష్ణయ్య అంటే గౌరవం. డిల్లీ వస్తాం.. మీరు ప్రధాని అపాయింట్మెంట్ తీసుకోండి అందరం కలిసి వెళదాం. మీ తమ్ముడిగా రీక్వెస్ట్ చేస్తున్నా కృష్ణన్నా.. మా నాయకుడు రాహుల్ గాంధీ పార్లమెంట్ సాక్షిగా బీసీ విజన్ గురించి బల్ల గుద్ది చెబుతున్నారు. కవిత సత్రంలో భోజనం పెడుతుంటే కూడా సిఫార్సు లెటర్ కావాలి అనే రకం. సన్నాయి నొక్కులు నొక్కితే అర్థమే లేదు. సీఎం రేవంత్, టీపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నుంచి క్యాబినెట్ వరకు క్లియర్ కట్ గా ఉన్నాం. పదేళ్ల లో బిఆర్ఎస్ బీసీలను పట్టించుకున్న పాపానపోలేదు. కేసీఆర్ కావొచ్చు ఆయన చుట్టూ ఉన్న దెయ్యాలు కావొచ్చు ఎవరైనా సరే బీసీల కోసం మాతో కలిసి రండి. బీసీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తోంది. బలహీన వర్గాలను పట్టించుకోని కవితతో కూర్చొని మద్దతు గురుంచి కృష్ణయ్య మాట్లాడటం సమంజసం కాదు. బీసీ బిల్లుకి రాజకీయ రంగు పులమడం సబబు కాదు. తెలంగాణలో 56 శాతం బీసీలు ఉన్నారు అన్నది క్లియర్. బలహీన వర్గాల సంక్షేమం కోసం రాజకీయాలకు అతీతంగా కలిసిరావాలని రిక్వెస్ట్. పదేళ్లు అధికారంలో ఉండి బీసీల గురించి మాట్లాడటం చేతకాని కవితకు ఇప్పుడు బీసీలు గుర్తుకు రావడం విడ్డూరంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# సీఎం కప్ పోటీలను నిర్వహిస్తాం



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: సీఎం కప్ పోటీలు నిర్వహించి గ్రామస్థాయి క్రీడాకారుల ప్రతిభను వెలికితీస్తామని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ప్రముఖ కోచ్‌లను నియమిస్తామని చెప్పారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన ఒలింపిక్ డే వేడుకల్లో ఆయన మాట్లాడారు. కొత్తగా తీసుకురానున్న క్రీడా పాలసీలో అన్ని రకాల క్రీడాకారులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందిస్తామని పేర్కొన్నారు. "క్రీడా రంగానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బడ్జెట్‌లో అధిక మొత్తం కేటాయించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువస్తున్న క్రీడా పాలసీకి త్వరలో రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపనుంది. నైపుణ్యమున్న యువతను బయటకు తీసుకొచ్చి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొస్తాం. ఇప్పటికే బాక్సర్ నిఖత్ జరీన్, క్రికెటర్ మహమ్మద్ సిరాజ్‌కు డీఎస్పీ పోస్టులు ఇచ్చి గౌరవంగా సన్మానించాం" అని తెలిపారు. క్రీడారంగంలో దేశం దూసుకుపోతోందని క్రీడా సలహాదారు జితేందర్‌రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి క్రీడా రంగంపై ఆసక్తిగా ఉన్నారని పేర్కొన్నారు. గచ్చిబౌలి స్టేడియంలో 16 సంవత్సరాల తర్వాత ఫుట్‌బాల్ మ్యాచ్ నిర్వహించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ సమయంలోనే రాష్ట్రంలో జాతీయ, అంతర్జాతీయ మ్యాచ్‌లను నిర్వహించిందని చెప్పారు. త్వరలోనే రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ తీసుకొస్తామన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. "రాజ్యాంగ పరిరక్షణకు జై సంవిధాన్ కార్యక్రమంపై అవగాహన పెంచాలి. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులపై ఉంది. సీనియర్లు, జూనియర్లు సమన్వయంతో కలిసి పనిచేయాలి"అని సూచించారు.

# తెలంగాణలో ఐదురోజులు వర్షాలు




తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః తెలంగాణలో రాగల ఐదురోజులు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో వర్షాలు పడుతాయని చెప్పింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతం, సరిహద్దు వాయువ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీర ప్రాంతాల్లో సగటు సముద్రమట్టానికి 5.8 నుంచి 7.6 కిలోమీటర్ల మధ్య ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని చెప్పింది. సోమవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కొనసాగుతాయని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు పడుతాయని పేర్కొంది.

### ఆర్టీసీ సిబ్బందిపై దాడులకు

# పాల్పడితే చట్టపరమైన చర్యలు

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః తమ సిబ్బందిపై దాడులకు పాల్పడితే ఎంతటి వారికైనా చట్టపరమైన చర్యలు తప్పవని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. పోలీస్ శాఖ సహకారంతో బాధ్యులపై రౌడీ షీట్స్ తెరుస్తామని ఆయన స్పష్టం చేశారు.దుండగుల చేతిలో దాడికి గురై తార్నాక ఆర్టీసీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బండ్లగూడ డిపో డ్రైవర్ విద్యా సాగర్ ను వీసీ సజ్జనర్ సోమవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితితో పాటు దాడి జరిగిన తీరును ఆయనను అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డ డ్రైవర్ కు టీజీఎస్ఆర్టీసీ పూర్తిగా అండగా ఉంటుందని, ఈ విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని భరోసా కల్పించారు. మెహదీపట్నం నుంచి ఎల్బీ నగర్ వెళ్తున్న రూట్ నంబర్ 300 ఆర్డినరీ బస్సు కింద బైక్ పడి ఒక గర్భిణి మృతి చెందారు. రోడ్డు పక్కన ఆగి ఉన్న కారు డోర్ ఒక్కసారిగా తెరవడంతో బైక్ అదుపు తప్పి బస్సు వెనుక టైర్ల కింద పడింది.

# కాంగ్రెస్ పాలనలో అన్ని పథకాలు బంద్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'ఆత్మశుద్ధిలేని యాచార మదియేల.. భాండశుద్ధి లేని పాకమేల..' అన్నట్లు కాంగ్రెస్ పరిస్థితి ఉందని అన్నారు. సన్నాలకు బోనస్ బంద్..ఇందిరమ్మ ఆత్మీయ భరోసా బంద్.. గ్యాస్ బండకు రాయితీ బంద్.. రాజీవ్ యువ వికాసం అమలు కాకముందే బంద్.. బీఆర్ఎస్ ప్రారంభించిన గొర్రెల పంపిణీ మొత్తానికే ప్రభుత్వం బంద్ చేసిందని హరీష్ రావు ఆరోపించారు. ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ పాలనలో అన్ని పథకాలు బంద్ అయ్యాయని, మేనిఫెస్టోలో ఊదరగొట్టిన హామీల అమలు సీఎం రేవంత్ రెడ్డి గాలికి వదిలేశారని హరీష్ రావు విమర్శించారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటితే చేతలు గడప దాటవని.. ప్రజలను నమ్మించడం, నయవంచన చేయడంలో కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్ అని అన్నారు. పాలన అంటే ప్రతిపక్షాల మీద కక్ష సాధింపు తీర్చుకోవడం కాదని.. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో గొర్రెల పంపిణీ చేస్తామని అభయ హస్తం మేనిఫెస్టోలో ఊదరగొట్టారని.. గొర్రెల పంపిణీ దేవుడెరుగు, కట్టిన డిడి పైసలు కూడా వాపస్ ఇవ్వలేని దుస్థితి నెలకుందని తీవ్రస్థాయిలో విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలు విని విని విసిగి పోయిన యాదవ, కురుమ సోదరులు గాంధీ భవన్‌కు గొర్రెలు తోలుకొని వచ్చి.. నిరసన తెలియ చేసారని అన్నారు. మోసాన్ని గుర్తించి, అన్ని వర్గాల ప్రజలు ఏకమై గాంధీ భవన్‌కు పోటెత్తకముందే ప్రభుత్వం కళ్ళు తెరవాలన్నారు. చెప్పిన గ్యారెంటీలు, ఇచ్చిన హామీలు ఇకనైనా అమలు చేయకుంటే ప్రజల నుండి తిరుగుబాటు తప్పదని హరీష్ రావు అన్నారు. కాగా మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు పెండింగ్ బిల్లుల చెల్లింపుతో పాటు పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని మంత్రి సీతక్కకు ఆదివారం హరీశ్‌రావు లేఖ రాశారు. గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయకపోవడం వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోయి, పారిశుధ్యం పడకేసిందని తెలిపారు.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

పటాన్‌చెరు & రామచంద్రాపురం సర్కిల్ - 22, ఎస్ఎల్‌పి జోన్:GHMC

కొటేషన్ నోటీసు

నిట్ నెం.Engg-02/GHMC/PTC-C-22/2025-26, తేది: 21-06-2025

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తరపున, పటాన్‌చెరు ఎట్ రామచంద్రపురం సర్కిల్-22 ఈ క్రింది పనుల కోసం కాంట్రాక్టర్లు / ఏజెన్సీల నుండి సీల్డ్ కోట్‌లను ఆహ్వానిస్తోంది: **కొటేషన్ల వివరాలు**: కింది పనులకు కన్సల్టెన్సీ సర్వీస్ ఛార్జీల కోసం సీల్డ్ కొటేషన్లు ఆహ్వానించబడ్డాయి. కొటేషన్ సమర్పించు తేది: 23-06-2025 ఉ॥ 10.30 గం॥ల తరువాత.
1. ఎస్ఎల్‌పి జోన్‌లోని వార్డ్ నెం. 112 రామచంద్రపురం సర్కిల్-22లోని ఎస్ఎన్ కాలనీలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం. జిహెచ్ఎంసి అంచనా వ్యయం రూ. 200.00 లక్షలు ఏరియా (చ.అ॥) 6458.00. కొటేషన్‌లు స్వీకరించుటకు ఆఖరి తేది: 30-06-2025 ఉ॥ 3.00 గం॥లకు. 2. ఎస్ఎల్‌పి జోన్‌లోని వార్డ్ నెం. 112 సర్కిల్-22లోని ఓల్డ్ ఆర్.సి.పురంలో మాంసం మార్కెట్ నిర్మాణం జిహెచ్ఎంసి అంచనా వ్యయం రూ. 200.00 లక్షలు. ఏరియా (చ.అ॥) 7460.00. కొటేషన్ తెరచు తేది: 30-06-2025 మ॥ 3.30 గం॥లకు. సాధారణంగా ఎంచుకున్న సంస్థ / ఏజెన్సీ ఈ క్రింది సేవలను అందిస్తుంది: i. వర్కింగ్ డ్రాయింగ్‌లతో సహా పూర్తి ఆర్కిటెక్చరల్ మరియు ఇంటీరియర్ డిజైన్ మరియు ప్లానింగ్ 2. కింది వాటితో DPRని సిద్ధం చేయుట: • కాన్సెప్ట్ ప్లాన్, వివరాల డ్రాయింగ్‌లు, మెటీరియల్ స్పెసిఫికేషన్, స్ట్రక్చరల్ డిజైన్ మరియు డ్రాయింగ్, సర్వీస్ డ్రాయింగ్‌లు, • ప్రాజెక్ట్ ఖర్చు అంచనా, • ప్లంబింగ్ మరియు శానిటరీ పనులు, • ఎలక్ట్రికల్ పనులు, • అవసరానికి అనుగుణంగా ఇతర అనుబంధ పనులు, • అవసరమైన విధంగా కాలానుగుణంగా సైట్ సందర్శనలు, • నిర్మాణ సమయంలో నిర్మాణ సమ్మతిని నిర్ధారించడం మరియు నాణ్యత మరియు ప్రమాణాలను నిర్ధారించడం కోసం మార్గదర్శకత్వం కోసం అథారిటీ యొక్క ఇన్-ఛార్జ్ అధికారికి సాంకేతిక సహాయం.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పటాన్‌చెరు సర్కిల్-22, ఎస్ఎల్‌పి జోన్, GHMC

DIPR.RO.No.4030-PP/CL/Advt/1/2025-26 , Dt: 23-06-2025

సూర్య
హైదరాబాద్
మంగళవారం
24 జూన్ 2025
4
సంపాదకీయం
editpage@suryaa.com

# ఐక్యరాజ్య సమితి నిద్రపోతుందా?

ప్రపంచం మరోసారి ఘోరమైన యుద్ధ భయానికి లోనవుతోంది. ఇటీవల ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు అనూహ్యంగా ముదురగా మారాయి. హమాస్, హిజ్బుల్లా వంటి మిలిటెంట్ సంస్థలకు ఇరాన్ మద్దతు ఇవ్వడం, గాజా మీద ఇజ్రాయెల్ తీవ్ర దాడులు చేయడం, తాజాగా అమెరికా కూడా ఇజ్రాయెల్ కు మద్దతుగా ఇరాన్ పై దాడులు జరపడం ప్రపంచ శాంతికి ప్రమాదకర సంకేతాలుగా మారాయి.

ఈ పరిస్థితిలో ఐక్యరాజ్య సమితి బాధ్యత ఏమిటి అనే ప్రశ్న ప్రస్తుతంలో మరింత ఉత్కంఠను రేపుతోంది. ప్రపంచం శాంతియుతంగా ఉండేలా చర్యలు తీసుకోవడమే ఈ సంస్థకు ప్రధాన పని. కానీ, వాస్తవంగా చూస్తే ఐక్యరాజ్య సమితి నుంచి కేవలం ప్రకటనలు తప్ప గట్టి చర్యలు కనిపించడంలేదు. అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్ పై దాడులకు దిగినా, ఇరాన్ మరింత దూకుడుగా వ్యవహరించినా ఐక్యరాజ్య సమితి మౌనంగా ఉండడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది.

గాజా ప్రజల పతనం, ఇజ్రాయెల్ పౌరుల భయాందోళన, ఇరాన్ పై జరిగిన దాడులు బీ ఇవన్నీ మానవ హక్కుల ఉల్లంఘనలకు ఉదాహరణలు. అయినప్పటికీ, ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యుల వెటో అధికారం, రాజకీయ ఒత్తిళ్ళు కారణంగా ఎటువంటి ప్రభావవంతమైన నిర్ణయాలు తీసుకోవడం లేదు.

రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం శాంతి కోసం ఏర్పడిన ఐక్యరాజ్య సమితి, ఇలాంటి క్లిష్ట సమయంలో కేవలం మాటల దాకా పరిమితమవుతోంది. అమెరికా మద్దతుతో ఇజ్రాయెల్ మరింత దూకుడు పెంచుకుంటుంటే, ఇరాన్ బలాన్ని పెంచుకుంటోంది. గాజా ప్రాంతం నాశనం అవుతోంది. మిలియన్ల మంది ప్రజలు ప్రాణాలను కోల్పోతున్నారు. అయినా ఐక్యరాజ్య సమితి చేతకానితనాన్ని తప్ప ఏదీ చూపడం లేదు.

ప్రపంచ శాంతి, మానవ హక్కుల పరిరక్షణ, దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాల కోసం ఏర్పాటు చేసిన ఐక్యరాజ్య సమితి లక్ష్యాలు వాస్తవానికి ప్రశ్నార్థకంగా మారాయి. ప్రస్తుత యుద్ధాలు, ఆందోళనలు, విధ్వంసం చూసినపుడు ఈ సంస్థ అవసరం పై సమగ్ర చర్చ అవసరం కనిపిస్తోంది. భద్రతా మండలిలో సంస్కరణలు, వెటో అధికారంపై ఆత్మపరిశీలన, మానవహితానికి ప్రాధాన్యం, రాజకీయ ఒత్తిళ్ళకు లోనుకాకుండా వ్యవహరించడమే ఐక్యరాజ్య సమితికి దీర్ఘకాలిక పరిపక్వత తీసుకొస్తుంది. లేకపోతే, ప్రపంచం మరోసారి విధ్వంసకర పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుంది.

ఇజ్రాయెల్–ఇరాన్–అమెరికా మధ్య జరుగుతున్న సంఘర్షణ తీవ్రంగా మారిన ఈ తరుణంలో, ఐక్యరాజ్య సమితి అసలైన పాత్రను మరిచిపోకుండా, సమర్థవంతంగా స్పందించాల్సిన అవసరం ఎంతో ఉంది. ప్రాంతీయ రాజకీయాలు కూడా ఈ సంక్షోభానికి బలమైన కారణం. మధ్యప్రాచ్యంలో ఇరాన్ ప్రభావాన్ని తగ్గించేందుకు ఇజ్రాయెల్, అమెరికా కలిసి దూకుడు పెంచారు. గల్ఫ్ దేశాలు, అరబ్ సమాఖ్యలు తమకు అనుకూలంగా రాజకీయ సమీకరణాలు మారుస్తున్నాయి. ఇరాన్ మిత్ర దేశాలు, ప్రత్యేకించి రష్యా, చైనా ఈ పరిణామాలను గమనిస్తున్నాయి. ఇలాంటి సమయంలో ఐక్యరాజ్య సమితి తటస్థంగా వ్యవహరించాలి.

మానవ హక్కుల పరిరక్షణపై ఇప్పటికీ ఐక్యరాజ్య సమితి గట్టి చర్యలు తీసుకోవడం లేదు. గాజా లోని నిరుపేద ప్రజల పరిస్థితి దయనీయంగా మారింది. విద్య, వైద్య, నీటి వనరులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. మహిళలు, చిన్నారులు తీవ్రమైన భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇలాంటి సమయంలో ఐక్యరాజ్య సమితి మానవతా సహాయ చర్యలు పెంచాలి. ఐక్యరాజ్య సమితి లోపాలు స్పష్టంగా బయటపడుతున్నాయి. ముఖ్యంగా భద్రతా మండలిలో శాశ్వత సభ్యుల వెటో అధికారం వల్ల ఎటువంటి నిర్ణయాలు ముందుకు రావడం లేదు. అమెరికా, రష్యా, చైనా వంటి శక్తివంతమైన దేశాలు తమకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయి. ఇది చిన్న దేశాల ప్రయోజనాలకు భంగం కలిగిస్తోంది.

ఈ పరిణామాల నేపథ్యంలో ఐక్యరాజ్య సమితి సంస్కరణలు అత్యవసరం. భద్రతా మండలిలో సభ్యత్వ విస్తరణ, వెటో అధికారంపై పునఃసమీక్ష, మానవ హక్కుల ఉల్లంఘనలపై కఠిన చర్యలు, యుద్ధ నేరస్థులపై త్వరిత విచారణలతో ఈ సంస్థ బలపడాలి. ప్రపంచ దేశాలు కూడా తమ తమ రాజకీయ లాభాల కోసం మానవ విలువలను పణంగా పెట్టకూడదు. ఐక్యరాజ్య సమితి మద్దతుతో, ప్రాంతీయ సహకారంతో మాత్రమే శాశ్వత శాంతి సాధ్యం.

గల్ఫ్ ప్రాంత భవిష్యత్ పరిస్థితిని చూస్తే, ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతోంది. చమురు ధరలు పెరుగుతున్నాయి. దీనివల్ల ప్రపంచంలో వ్యాపార, రవాణా రంగాలు దెబ్బతింటున్నాయి. అత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. సామాన్య ప్రజల జీవితం కష్టాల్లో పడుతోంది. వలసల దిశగా జనాభా భారీగా కదులుతోంది.

ఇజ్రాయెల్–ఇరాన్ ఘర్షణ కేవలం ఆయా దేశాల సమస్య మాత్రమే కాదు. ఇది ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలపై, జాతీయ భద్రతలపై, మానవతా విలువలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. దీనికి ముడిపడి ఉన్న వలసల సమస్య, శరణార్థుల వలయం, అంతర్జాతీయ శాంతి భద్రతల సమస్యలు పెరుగుతున్నాయి.

ఈ సంక్షోభానికి దీర్ఘకాలిక పరిష్కారం అవసరం. ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో ఇజ్రాయెల్, ఇరాన్, అమెరికా సహా సంబంధిత దేశాల మధ్య శాంతి చర్చలు జరగాలి. మిలిటెంట్ సంస్థల శక్తిని అణిచివేయాలి. మానవ హక్కుల పరిరక్షణకు ప్రత్యేక బలగాలను పంపాలి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా పనిచేయాలి.

ప్రముఖ దేశాలు తమ తమ రాజకీయ ప్రయోజనాలకు దాసోహమవడం మానుకోవాలి. ప్రపంచ మానవతా దృష్టికోణంతో ఆలోచించాలి. చిన్న దేశాల ప్రయోజనాలను కూడా కాపాడాలి. ప్రపంచ జనాభాలో అత్యధిక భాగం సామాన్య ప్రజలది. వారు శాంతిగా, భద్రతగా, అభివృద్ధిగా జీవించాలంటే ఐక్యరాజ్య సమితి తన అసలైన సామర్థ్యాన్ని చూపించాలి. ఇలా మాత్రమే ప్రపంచం మరోసారి శాంతియుత దిశగా ప్రయాణిస్తుంది. లేకపోతే, ఈ ఉద్రిక్తతలు నియంత్రించలేని విధంగా మారి మూడవ ప్రపంచ యుద్ధానికి దారి తీసే అవకాశం ఉంది. అంతర్జాతీయ రాజకీయ నాయకులు, మానవ హక్కుల సంస్థలు, సాధారణ ప్రజలు అందరూ కలసి శాంతి కోసం గట్టిగా ఆందోళన వ్యక్తం చేయాలి. ఐక్యరాజ్య సమితి తన బాధ్యతను గుర్తించాలి. ఈ విధంగా మాత్రమే ప్రపంచ శాంతి, భద్రత, మానవహితం నిలబడగలుగుతుంది



# చమురు కొరతా ?

■ అంతర్జాతీయ యుద్ధాలు, మిడిల్ ఈస్ట్ అస్థిరతతో చమురు కొరత తీవ్రతరం ■ భారతదేశం 85% ముడి చమురును దిగుమతులపై ఆధారపడుతోంది ■ అండమాన్ దీవుపాల్లో చమురు వనరుల అన్వేషణలో కీలక పురోగతిజి ■ అర్థిక ప్రయోజనంతో పాటు జాతీయ భద్రతకు అండమాన్ ప్రాజెక్టు కీలకం

తేజస్వి
హైదరాబాద్

ప్రపంచం ప్రస్తుతం యుద్ధాల మంటలో మండిపోతోంది. ఉక్రెయిన్ – రష్యా యుద్ధం, ఇజ్రాయిల్ – ఇరాన్ ఘర్షణ, మధ్యప్రాచ్యంలో అస్థిరత వంటి అనేక అంశాలు అంతర్జాతీయంగా పెట్రోల్, డీజిల్, ముడి చమురు కొరతను పెంచుతున్నాయి. దీని ప్రభావం భారతదేశంపై తీవ్రంగా పడుతోంది. ఇప్పటికే దేశంలో ఇంధన ధరలు మండిపోతున్నాయి. దీనికి ప్రధాన కారణం యుద్ధాల వల్ల చమురు సరఫరా అంతరాయం చెందడమే.

ప్రపంచ చమురు ఉత్పత్తిలో అత్యధిక వాటా మధ్యప్రాచ్య దేశాలకు ఉంది. సౌదీ అరేబియా, ఇరాక్, ఇరాన్, కువైట్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాలు ప్రపంచానికి ప్రధాన చమురు సరఫరాదారులు. కానీ, ఈ దేశాల్లో కొనసాగుతున్న రాజకీయ సంక్షోభాలు, యుద్ధాలు, ఉగ్రవాదం కారణంగా చమురు ఉత్పత్తి, సరఫరా తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి.

ఉక్రెయిన్ – రష్యా యుద్ధం ప్రపంచ చమురు మార్కెట్‌ను మరింత కుదిపేసింది. రష్యా ఒక పెద్ద చమురు, సహజ వాయువు ఉత్పత్తిదారు. కానీ యుద్ధం వల్ల రష్యాపై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించడంతో ప్రపంచ చమురు సరఫరా తగ్గిపోయింది. ఈ పరిణామాలు ధరల పెరుగుదలకు దారితీశాయి.

ఈ పరిస్థితుల్లో భారత్ తప్పనిసరిగా ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టాలి. ప్రస్తుతం భారత్ తన ముడి చమురు అవసరాలలో 85% దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇది దేశ భద్రత, ఆర్థిక వ్యవస్థకు చాలా ప్రమాదకరం. భారతదేశానికి స్వయం పరిభర్తి దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా అండమాన్ – నికోబార్ ద్వీపాలు, తూర్పు తీర ప్రాంతాలు, బంగాళాఖాతం, అరేబియన్ సముద్రం ప్రాంతాల్లో సముద్ర గర్భంలో ఉన్న చమురు, సహజ వాయువు వనరులను పూర్తిగా వినియోగించుకోవాలి.

ప్రస్తుతం భారత్‌లో అండమాన్ నికోబార్ ద్వీపాల్లో చమురు వనరుల అంశం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆ ప్రాంతంలో ఉన్న చమురు, సహజ వాయువు వనరులను వెలికితీసే దిశగా కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇది దేశానికి ఆర్థికంగా, వ్యూహాత్మకంగా ఎంతో ప్రయోజనం చేకూర్చనుంది.

భారతదేశానికి సంబంధించిన అండమాన్ నికోబార్ ద్వీపాలు 572 ద్వీపాల సమాహారంగా ఏర్పడి, బంగాళాఖాతానికి, అండమాన్ సముద్రానికి కీలకమైన కేంద్రంగా ఉన్నాయని తెలిసిందే. తాజాగా జరిగిన సముద్ర గర్భ పరిశోధనల ద్వారా ఆ ప్రాంతంలో భారీ చమురు నిల్వలు ఉన్నట్లు స్పష్టమైంది. భారత ప్రభుత్వానికి అందిన నివేదికల ప్రకారం, ఆ ప్రాంతంలో ఉన్న ముడి చమురు నిల్వలు భారత్‌కు భవిష్యత్ ఇంధన భద్రతను అందించగలవు.

ప్రపంచం యుద్ధాలు, రాజకీయ అస్థిరతతో దెబ్బతింటోంది. ఉక్రెయిన్–రష్యా యుద్ధం, మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న సమస్యలు వల్ల అంతర్జాతీయంగా చమురు ధరలు గణనీయంగా పెరిగాయి. భారత్ 85 శాతం ముడి చమురు అవసరాలను దిగుమతుల ద్వారానే తీర్చుకుంటోంది. అలాంటప్పుడు అండమాన్ దీవుపాల్లో స్వదేశీయంగా చమురు నిల్వలు దొరకడం భారత్‌కు గొప్ప అవకాశంగా మారింది.

ప్రస్తుతం అండమాన్ దీవుపాల్లో ఉన్న హైడ్రోకార్బన్ వనరులను అభివృద్ధి చేసేందుకు ఓఎన్ జి సి,, ఇతర ప్రభుత్వ రంగ సంస్థలు ప్రణాళిక రూపొందించాయి. సముద్ర గర్భంలో డ్రిల్లింగ్ ప్రక్రియలు చేపట్టి, చమురు ఉత్పత్తి ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీనివల్ల భారత్ తన అవసరాలను తానే తీర్చుకునే దిశగా ముందడుగు వేయనుంది.

ఇది కేవలం ఆర్థిక ప్రయోజనం మాత్రమే కాదు, జాతీయ భద్రతకు కూడా ఎంతో మద్దతు ఇస్తుంది. అండమాన్ ద్వీపాలు వ్యూహాత్మకంగా కీలకమైనవిగా మారాయి. ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం ద్వారా భారత నౌకాదళం, రక్షణ రంగానికి మద్దతు అందుతుంది. చైనా వంటి దేశాల ప్రభావాన్ని ఎదుర్కొనే శక్తి పెరుగుతుంది.

అండమాన్ దీవుపాల్లో చమురు వనరుల అభివృద్ధి ద్వారా స్థానిక ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. దీపాల్లో నివసించే ప్రజలకు ఉపాధి, మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుంది. అలాగే సముద్ర జీవవైవిధ్యాన్ని కాపాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం కూడా ఉంది.

ఇప్పటికే భారత ప్రభుత్వం, విదేశీ పెట్టుబడిదారులతో చర్చలు జరుపుతోంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి సముద్ర గర్భంలో చమురు వెలికితీయాలని ప్రణాళికలు రూపొందిస్తున్నారు. దీని ద్వారా భారీ విదేశీ మారకం ఆదాయం దేశానికి వచ్చే అవకాశముంది. అండమాన్ చమురు వనరులను విజయవంతంగా అభివృద్ధి చేస్తే, భారత్ తన ఇంధన భద్రతను బలపర్చుకోగలదు. అంతర్జాతీయ చమురు మార్కెట్‌పై ఆధారాన్ని తగ్గించుకోగలదు. ఇటీవలి తాజా పరిస్థితుల్లో ఇది భారత్‌కు గణనీయమైన ముందడుగు. దేశ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడంలో, జాతీయ భద్రతను కాపాడడంలో అండమాన్ చమురు కీలక పాత్ర పోషించనుంది.

అంతేకాదు, చమురు పరిమిత వనరు. ఇది ఎప్పటికైనా ముగుస్తుంది. అందుకే దీన్ని ప్రత్యామ్నాయ ఇంధనాలతో భర్తీ చేసే దిశగా చర్యలు అవసరం. సరికొత్త ప్రత్యామ్నాయ ఇంధన వనరులను అన్వేషించాలి. వాటిలో ముఖ్యమైనవి సౌరశక్తి, గాలిశక్తి, జలవిద్యుత్, బయోఫ్యూయల్స్, హైడ్రోజన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వాహనాలు, గ్యాస్ ఆధారిత వాహనాలు. భారతదేశం భౌగోళికంగా అత్యంత అనుకూలంగా ఉంది. సూర్యకాంతి అందుబాటులో ఉంది.. దీన్ని పూర్తిస్థాయిలో వినియోగించాలి. తీరప్రాంతాల్లో గాలిశక్తి ఉత్పత్తిని పెంచాలి. నదీ తీరాల్లో, డ్యామ్‌ల ద్వారా జలవిద్యుత్‌ను మరింతగా అభివృద్ధి చేయాలి. పంట మడతల నుంచి బయో డీజిల్, ఎథనాల్ వంటి బయోఫ్యూయల్స్‌ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలి. ఇటీవలి కాలంలో ఎథనాల్ మిశ్రమంతో ఇంధనాన్ని రూపొందించడంపై ప్రభుత్వం దృష్టి పెడుతోంది. దీన్ని మరింత వేగవంతం చేయాలి. గ్రీన్ హైడ్రోజన్ పరిశోధనను ప్రోత్సహించాలి. దీని ద్వారా శుద్ధమైన ఇంధనం అందుబాటులోకి వస్తుంది. పెట్రోల్, డీజిల్‌పై ఆధారపడే వాహనాల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచాలి. ఇందుకోసం బ్యాటరీ టెక్నాలజీ, చార్జింగ్ స్టేషన్ల వృద్ధి అత్యవసరం. సహజ వాయువుపై ఆధారపడే వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాలి.

ఇవన్నీ కలిపి చూస్తే, చమురు కొరతను ఎదుర్కొనడానికి భారత్ తక్షణమే దీర్ఘకాలిక వ్యూహం రూపొందించాలి. అండమాన్ దీవుపాల్లో చమురు అన్వేషణతో పాటు పై పేర్కొన్న ప్రత్యామ్నాయ వనరులను అభివృద్ధి చేయాలి. ఇది సాధించాలంటే ప్రభుత్వానికి, పరిశ్రమలకు, శాస్త్రవేత్తలకు, ప్రజలకు సమష్టి బాధ్యత ఉంది. అండమాన్ – నికోబార్ ద్వీపాల అభివృద్ధితో దేశానికి ద్వంద్వ ప్రయోజనం ఉంటుంది. ఒకవైపు చమురు ఉత్పత్తి పెరుగుతుంది, మరోవైపు జాతీయ భద్రత దృఢమవుతుంది.

ప్రపంచ పరిస్థితులు ఎలా మారినా భారత్ తన అవసరాలను తానే తీర్చుకునే స్థాయికి రావాలి. అంతర్జాతీయ చమురు ధరల పెరుగుదల మనపై ప్రభావం చూపకూడదు. అందుకోసం స్వదేశీయ వనరులు, ప్రత్యామ్నాయ ఇంధనాలను కలిపి సమగ్ర వ్యూహంతో ముందుకెళ్లాలి. అప్పుడే భారత్ నిజమైన శక్తిశాలి దేశంగా మారుతుంది.

# నానాటికి పెరుగుతున్న పన్నుల మోత

■ బేజారెత్తిపోతున్న సామాన్య ప్రజానీకం ■ ప్రధాని మోడీ వ్యూహాలతో మొత్తం సీన్ రివర్స్
■ విదేశాలలో పన్నుల వల్ల సామాన్యులు అభివృద్ధి సాధ్యమేనా?
■ మన దేశంలో ధనికులు మరింత సంపన్నులుగా మారుతున్న వైనం






బి. ధీరజ్ రెడ్డి
బేతంచెర్ల,నంద్యాల జిల్లా

గత కొంతకాలంగా కేంద్ర ప్రభుత్వం వారు దాదాపు ప్రతి వస్తువుపై పన్నుల మోత మోగిస్తుండటంతో సామాన్య ప్రజలు బేజారెత్తిపోతున్నారు. ముఖ్యంగా ప్యాక్ చేయని వస్తువులను మినహాయిస్తే ప్యాకింగ్ అయిన ప్రతి వస్తువుపై కేంద్ర ప్రభుత్వం వారు ఎడా పేడా జీఎస్టీ విధిస్తూ సామాన్య ప్రజల అరకొర ఆదాయంపై చాలా తీవ్ర స్థాయిలో కొరడా గుళిపిస్తుండటంతో వారు దిక్కుతోచని పరిస్థితులలోకి నెట్టివేయబడుతున్నారు. ఒక విడ్డురం అయిన, విచిత్రమైన విషయం ఏమంటే విదేశాలలో సంపన్నులు,ధనవంతులు చెల్లించే పన్నులతో సామాన్యులు అభివృద్ధి సాధిస్తుంటే,మన దేశంలో ఏమో సామాన్యుల నుంచి వసూలు అయిన పన్నులతో ధనికులు మరింత సంపన్నులుగా అభివృద్ధి చెందుతుండటం కడు శోచనీయం. అంటే మనదేశంలోని సామాన్యుల స్థితిగతులు ఇతర దేశాలతో పోలిస్తే చాలా అద్వాన్నంగా,కడు దయనీయంగా ఉంటున్నాయి అన్న మాట. చివరకు మన దేశంలో బ్యాంక్ పాస్ బుక్ తీసుకోవాలన్న 18:% జీఎస్టీ వడ్డన తప్పదు అన్న మాట,ఇక హాస్పిటల్ లో రెంట్స్ రూములపై కూడా జీఎస్టీల దెబ్బ తప్పడం లేదు. ఇలా ఏ విధంగా చూసిన ఈ జీఎస్టీ పన్నులు సామాన్య ప్రజలకు ఒక గుదిబండ లాగా పరిణమించి వారి ఆర్థిక పరిస్థితులను చిన్నాభిన్నం చేస్తున్నాయి,వారిని అదోగతి పాలు చేస్తున్నాయి అనే మాట సత్య దూరం కాదు. ఇది ఇలా వుంటే మన ప్రధాని నరేంద్రమోదీ సారథ్యం లోని కేంద్ర ప్రభుత్వం మన దేశ ప్రజలకు జనరంజక పాలన అందిస్తున్నది అని,వారి హయాంలో మన దేశంలోని అన్ని మతాల,వర్గాల వారికి మేలు జరుగుతున్నది అని చెప్పుకోవడం వరకు బాగానే వుంది. వాస్తవానికి మన దేశంలో సామాన్యుల జీవన స్థితిగతులు కొన్ని జనాకర్షణ పథకాల మూలాన గతం కంటే కొంత మెరుగ్గా ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో మాత్రం వారి జీవితాలు సంతృప్తికరంగా,ఏమంత ఆశాజనకంగా సాగిపోడం లేదని అనేక వాస్తవాలతో, నిజనిర్ధారణతో కూడిన రిపోర్టులు,సర్వేలు తెలియజేస్తున్నాయి అనే మాట ఎవరు కాదనలేని వాస్తవం. ఎలా చూసిన మన దేశంలో ధనవంతుల జీవితాలు మూడు పువ్వులు ఆరు కాయలతో వర్ధిల్లుతుంటే,సామాన్యుల జీవితాలు దిన,దిన గండంగా ఏరోజు కారోజు తమ కుటుంబాలు అభివృద్ధి చెందడం మాట దేవుడెరుగు పస్తులు ఉండకుండా తమ అరకొర సంపాదనతో తమకు ఇంత ఉండటానికి ఇల్లు,తినడానికి ఇంత తిండి,కట్టుకోవడానికి ఇంత బట్ట తమ కుటుంబాలకు లభిస్తే చాలు అదే పది వేలు అనే దుస్థితి వారికి సంప్రాప్తించింది ధనవంతులకు,పారిశ్రామిక దిగ్గజాలకు జై కొట్టే నేటి పాలకుల పక్షపాత,నిరంకుశ, నియంత పాలన మూలాన అనే మాట అక్షర సత్యం.

ఏదిఏమైన గత ఎన్నికల ముందు మన ప్రధాని నరేంద్రమోదీ గారు ఇచ్చిన హామీలు ప్రతి సామాన్యుని అకౌంట్ లో 15 లక్షల రూపాయలు వేస్తామని చెప్పడం, విదేశాలలోని బ్యాంకు లలో మన దేశానికి చెందిన అత్యంత గొప్ప సంపన్న వర్గాలు దాచిపెట్టిన సొమ్మును తిరిగి తెస్తామని,ఆ డబ్బును సామాన్యప్రజల అభివృద్ధికి వినియోగిస్తానని ఇచ్చిన హామీలు బుట్ట దాఖలు కావడం,వాటితో పాటు మరికొన్ని ఆయన ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడానికి తోడు (డి మానిటైజేషన్ అఫ్ నోట్స్ ) నోట్ల మార్పిడి,కరోనా మహమ్మారి వంటి అత్యంత నిరాశాజనకమైన పరిస్థితులు మూలిగే నక్కపై తాటిపండు పడిన చందన సామాన్య ప్రజల నడ్డి విరిచాయి,వారిని ఏమాత్రం కోలుకోలేని విధంగా దెబ్బ తీశాయి అనే మాట అక్షర సత్యం. ఇప్పుడు కొత్తగా మళ్ళీ ఏర్పాటు అయిన నరేంద్రమోదీజీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం కూడా ఇప్పటివరకు పన్నుల తగ్గింపు విషయంలో ఎలాంటి కసరత్తు చేసిన దాఖలాలు అయితే ప్రస్తుతానికి మనకు ఏమి కనబడుట లేదు అనే మాట జగమెరిగిన సత్యం. ఏమైనా వీటన్నింటికి తోడు ఇతర దేశాలలో మరెక్కడ లేని విధంగా దాదాపు మనం వాడే ప్రతి వస్తువుపై జీఎస్టీ వీర బాదుడికి మన దేశంలో పట్టా పగ్గాలు లేకపోవడంతో సామాన్యుల జీవన స్థితిగతులు రోజు రోజు కు,నానాటికీ తీసికట్టుగా మారుతూ వారి జీవితాలు కడు దుర్భరంగా మారేలా, వారు మూడు పూటలా కడుపు నిండా తిండికి కూడా నోచుకోలేని దారుణ పరిస్థితులు మన భారతదేశంలో రాజ్యమేలుతున్నాయి అనే మాట అక్షర సత్యం. కనీసం రాబోయే కాలంలో నైనా సామాన్య ప్రజల జీవనస్థితిగతులు,వారి జీవన ప్రమాణాలు కాస్తంతా అయిన మెరుగుపడి వారు ఉన్నంతలో సుఖ, సంతోషాలతో జీవించే మంచి రోజులు రావాలని మనమంతా ఒక ఆశావాద దృక్పథంతో,మనసా,వాచ, కర్మణ హృదయపూర్వకంగా కోరుకుందాం!జయ జయహో సామాన్య ప్రజానీకం!మేరా హిందూస్తాన్ మహాన్!జైహింద్!

# యుద్ధంలో వేలెట్టిన అగ్రరాజ్యపు అ'శాంతిదూత'

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.
9440836931



' నేనింతా కష్టపడి భారత్ పాకిస్తాన్ నడుమ యుద్ధ విరమణ చేయిస్తే నాకు మాత్రం నోబెల్ శాంతి బహుమతి ఇవ్వరేం ' అంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సన్నాయినొక్కులు నొక్కడం, ' అసలు ట్రంప్ కన్నా ఆ బహుమతి కి అర్హులెవరు ' అంటూ పాకిస్తాన్ మిలిటరీ బాస్ భక్తిపూర్వకంగా మాట్లాడడం నిన్నా మొన్నా ప్రపంచం చూసిన కామెడీ షో. ఒక వైపు భారత ప్రధాని, ట్రంప్ తో నేరుగానే ' తమరి పాత్ర ఏం లేదు బాస్, యుద్ధం ఆపడం మా స్వంత నిర్ణయం' అని తెగేసి చెప్పినా ఆయనది అదే పాట. చివరకి ఆ స్టేట్మెంట్ వరకూ తగ్గినా,నోబెల్ శాంతి బహుమతి విషయం లో తగ్గేదేలే అంటూనే ఉన్నారు. ఆయన భూగోళం మీద జరిగిన యుద్ధాలన్నీ ఆపేస్తాను అంటూ పదవిలోకి వచ్చినా,వచ్చాక ఏవో ప్రయత్నాలు చేసినా ఏ ఘర్షణనీ ఆపలేక పోయాడు. ఆపలేరు కూడా. కాకపోతే ఇప్పుడు ప్రత్యక్షంగా రంగంలోకి దిగి యుద్ధాన్ని ఎగదోయడం తాజా విషయం.

పదిరోజులుగా ఇజ్రాయెల్,ఇరాన్ ల మధ్య జరుగుతున్న యుద్ధంలో అమెరికా నేరుగా పాల్గొంది. పరోక్షంగా ఇజ్రాయెల్ కి మద్దతు ఇవ్వడం ఆది నుంచి ఉన్నా,నేరుగా రంగంలోకి దిగడం ఇదే తొలిసారి. ఇరాన్ లో మూడు అణు స్థావరాలను ధ్వంసం చేసింది.. ఆ పని ఇజ్రాయెల్ కి సాధ్యం కానిది. అంతర్జాతీయ అణు శక్తి సంస్థ గానీ, ఏ అధికారిక సీక్రెట్ సర్వీస్ గానీ ఇరాన్ కు ఇప్పట్లో అణుబాంబు తయారు చెయ్యగల సామర్థ్యం ఉందని చెప్పలేదు. కానీ ఆ వంక తోనే దాడి చేసింది. ఇప్పుడు దెబ్బతిన్న ఇరాన్, హోర్ముజ్ జలసంధి ని మూసేస్తామని పార్లమెంట్ లో నిర్ణయించింది. అలా జరిగితే ప్రపంచానికి ఇంధన సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ముఖ్యంగా మనదేశం అధికభాగం చమురు ని ఆ జలసంధి మార్గంలోనే పొందుతుంది. ప్రపంచ ఆర్థికం కుదేలవుతుంది. ఇలా అమెరికా యుద్ధాన్ని వీలైనంత పైకి రాజేసింది. నోబెల్ సంస్థ శాంతికి లాగానే ' అశాంతి దూత ' బహుమతి కేటగిరి ప్రవేశపెట్టి అమెరికా అధ్యక్షుడు కి ఇవ్వాల్సి ఉంది. అదే సమంజసం.

## పెరుగుతున్న ఉత్తీర్ణత... తగ్గుతున్న నైపుణ్యత

మొన్న టి తరువై భాగం...

విద్య– నిరంతర సాధన: విద్యను గమ్యంగా కాక, నిరంతర ప్రయాణంగా చూడాలి. ఇది ఒక వయస్సుతో ముగిసే ప్రక్రియ కాదు. పరీక్షలు రాయడం, మార్కులు సాధించడం, డిగ్రీలు పొందడం విద్యలో ఒక భాగం మాత్రమే, ముగింపు కాదు. వాస్తవానికి విద్యాభ్యాసం అనేది జీవితాంతం కొనసాగే ప్రక్రియ. అనుభవాల నుంచి నేర్చుకోవడం, కొత్త విషయాల పట్ల ఆసక్తి కనబరచడం, విలువల పట్ల అవగాహన పెంచుకోవడం విద్యాసాధనకు ఉత్తమ మార్గాలు. విద్యాలయంలో చదువు ముగిసినా, అభ్యాసం ఆగకూడదు. ఎందుకంటే, విద్య లక్ష్యాన్ని చేరుకోగానే ఆగిపోయేది కాదు, అది మనిషి చివరి శ్వాస వరకు కొనసాగే నిరంతర సాధన. ఈ సృష్టిలో ఎవ్వరు హరించలేని ఆస్తి విద్య మాత్రమే. ఎన్ని పుస్తకాలు చదివామన్నదికాదు, వాటి ద్వారా ఎంత జ్ఞానసంపదను పొందామన్నదే విద్య యొక్క మౌలిక సూత్రం.

పరిష్కారాలు – పాఠ్య విజ్ఞానంతో పాటు నైపుణ్య వికాసం:
మార్కులు విద్యార్థుల సామర్థ్యాన్ని కొంతవరకు అంచనా వేసే ప్రమాణాలే గానీ, వారి భవిష్యత్తుకు ఉపయోగపడేది మాత్రం విద్యా దశలో అభ్యసించిన జీవన నైపుణ్యాలే. 40 శాతం పాఠ్య విజ్ఞానాన్ని, 60 శాతం జీవన నైపుణ్య వికాసాన్ని నేర్పే విధంగా విద్యా ప్రణాళికలు ఉండాలి. విద్య కేవలం మార్కులు, పట్టాలు, ఉద్యోగాల కోసమే కాకుండా, విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దేదిగా ఉండాలి. కేవలం కొద్ది శాతం మందికి ర్యాంకులను సాధించి పెట్టేదిగా కాకుండా, ప్రతి విద్యార్థి జీవితాన్ని తీర్చిదిద్దేదిగా విద్యా బోధన ఉండాలి. జీవన నైపుణ్యాలను పాఠ్యాంశాల్లో పొందుపరచడమే కాదు, వాటిని కేవలం పరీక్షల కోసమే బోధించే పద్ధతులు మారాలి. నైపుణ్యం లేని ఉత్తీర్ణత, జ్ఞానం లేని డిగ్రీలు ఉపయోగం లేనివి. కాబట్టి, విద్యార్థులకు ఏది బోధించినా, నేర్పినా వారు మానసికంగా నిమగ్నమయ్యేలా విద్యా విధానాలు ఉండాలి. విద్యార్థి ఆలోచించి, అర్థం చేసుకుంటూ చదివితే తప్ప ఉత్తీర్ణత సాధించలేనట్లు పరీక్షా ప్రణాళికలను రూపొందించగలిగితే, నేటి విద్యా విధానంలో ఉన్న చాలా సమస్యలు పరిష్కారం అవుతాయి. కానీ, ఇది యాజమాన్యాలు, అధ్యాపకులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థుల సహకారంతోనే సాధ్యపడుతుంది. జీవన నైపుణ్యాలతో కూడిన విద్య మాత్రమే విద్యార్థి భవిష్యత్తుకు దృఢమైన పునాది వేయగలదు. ప్రభుత్వాలు అందుకు అనుగుణమైన విద్యా ప్రణాళికలను రూపొందించడమే కాకుండా, వాటిని వాస్తవిక పరిస్థితులతో అనుసంధానించడంలో సఫలీకృతం కాగలగాలి.

ననుబోలు రాజశేఖర్,
హెచ్.ఓ.డి & అసోసియేట్ ప్రొఫెసర్,
పశ్చిమగోదావరి జిల్లా,
ఫోన్ నెంబర్స్: 9885739808,8330969808





## హాబిల్డ్ 1 కోటి మంది వినియోగదారులను దాటింది

హైదరాబాద్, 20 జూన్ 2025: భారతదేశపు మొట్టమొదటి అలవాటు-నిర్మాణ వేదిక, హాబిల్డ్, 1 కోటి మందికి పైగా సభ్యులతో కూడిన వెల్నెస్-కేంద్రీకృత సంఘాన్ని సృష్టించడం ద్వారా ఒక అద్భుతమైన మైలురాయిని సాధించింది, అంటే ప్రతి 140 మంది భారతీయులలో ఒకరు ఇప్పుడు ఈ ప్లాట్‌ఫామ్‌లో భాగం. 2022లో కేవలం 1,000 మంది వినియోగదారులతో ప్రారంభమైన హాబిల్డ్ యొక్క వేగవంతమైన వృద్ధి, పరిపూర్ణతను ఒత్తిడి చేయకుండా యోగా, మైండ్‌ఫుల్‌నెస్ మరియు ఆరోగ్యకరమైన అలవాట్ల చుట్టూ రోజువారీ క్రమశిక్షణను పెంపొందించడానికి దాని నిబద్ధత ద్వారా నడపబడుతుంది. ఈ విజయం వెల్నెస్‌ను కలుపుకొని, అందుబాటులోకి తీసుకురావాలనే ప్లాట్‌ఫారమ్ యొక్క లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుందని సహ వ్యవస్థాపకుడు సౌరభ్ బోత్రా పంచుకున్నారు. టైర్ 1 నుండి టైర్ 4 నగరాల వరకు, హాబిల్డ్ యొక్క ప్రత్యక్ష యోగా సెషన్‌లు, అలవాటు సవాళ్లు మరియు నిపుణుల నేతృత్వంలోని చర్చలు 3 సంవత్సరాల వయస్సు గల వారి నుండి 91 సంవత్సరాల వయస్సు గల వారి వరకు ప్రతిధ్వనించాయి. అంతర్జాతీయ యోగా దినోత్సవం సమీపిస్తున్నందున, హాబిల్డ్ కమ్యూనిటీ మరియు సామాజిక కార్యక్రమాల ద్వారా దాని ప్రభావాన్ని మరింతగా పెంచడానికి సన్నద్ధమవుతోంది, యోగాను జీవితకాల అభ్యాసంగా ప్రచారం చేస్తోంది. ఐఐటీ-ఐఐఎంపూర్వ విద్యార్థులచే స్థాపించబడిన ఈ వేదిక, రోజుకు 4.5 లక్షల మంది యోగా పాల్గొనేవారికి ఆతిథ్యం ఇస్తుంది మరియు అనేక ప్రపంచ రికార్డులను బద్దలు కొట్టింది, శాశ్వత సానుకూల మార్పును ప్రేరేపించడానికి తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది.




## డెమాట్ ఖాతా ప్రామాణీకరణ అవసరం




ఎస్ఐబిఐ సర్క్యులర్ (ఎస్ఇబిఐ/హెచ్ఓ/ఎంఐఆర్ఎస్డి/ఎంఐఆర్ఎస్డి-పిఓడి1/పి/సిఐఆర్/2024/75) ప్రకారం, తాజా మార్గదర్శకాల్లో భాగంగా ట్రేడింగ్ సభ్యుల పూల్ అకౌంట్లను మినహాయించి, పెట్టుబడిదారుల ప్రాథమిక డెమాట్ ఖాతాలకు నేరుగా సెక్యూరిటీలను క్రెడిట్ చేసే " డైరెక్ట్ పేఅవుట్ మెకానిజం " అమల్లోకి వచ్చింది. ఈ చర్య పెట్టుబడిదారుల రక్షణను బలోపేతం చేయడంలో భాగంగా, ట్రాన్సాక్షన్ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా చేయడానికి తీసుకున్నది. దీని ప్రకారం, ఎక్స్ఛేంజ్ యుసిసి డేటాబేస్లో నమోదు చేయబడిన ప్రతి డెమాట్ ఖాతా ఖచ్చితంగా అకౌంట్ ఫస్ట్ హోల్డర్కే చెందాలి మరియు అది యాక్టివ్ ఉండాలి.

జూలై 7, 2025 నుండి, కాపిటల్ మార్కెట్ సెగ్మెంట్లో ఫస్ట్ హోల్డర్ డెమాట్ ఖాతా వాలిడేషన్ జరగని యుసిసి లు ట్రేడింగ్కి అనుమతించబడవు. అందువల్ల, పెట్టుబడిదారులు తాము ట్రేడింగ్కు ఉపయోగిస్తున్న డెమాట్ ఖాతాలు పూర్తిగా సరిగ్గా అప్డేట్ అయ్యేలా చూసుకోవాలి. సరైన డెమాట్ ఖాతా వివరాలు అందించినవారు మాత్రమే "వర్తించడానికి అనుమతి ఉంది" హోదా పొందుతారు. ట్రేడింగ్లో అంతరాయం కలగకుండా ఉండేందుకు, అవసరమైతే తమ ట్రేడింగ్ సభ్యులను సంప్రదించాలని సూచించారు.

## ఆకాష్ ఎడ్యుకేషన్ చందానగర్లో కొత్త కేంద్రం




హైదరాబాద్ కు చెందిన చందానగర్లో ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ తమ కార్యకలాపాలను విస్తరించింది. నీట్ మరియు జెఈఈ వంటి ప్రవేశ పరీక్షలకు కోచింగ్ అందించే జాతీయ అగ్రగామి సంస్థగా పేరుగాంచిన ఆకాష్ సంస్థ, ఈ కొత్త సెంటర్ను ప్రారంభించింది. ప్రారంభ వేడుకలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే శ్రీ అరికెపూడి గాంధీ, ఆకాష్ సంస్థ స్టేట్ హెడ్ శ్రీ అమీత్ కుమార్ ఉరిటి, ఆపరేషన్ లీడ్ శ్రీ నిశాంత్ శ్రీవాస్తవ పాల్గొన్నారు. ఈ సెంటర్ మెడికల్, ఇంజనీరింగ్, ఒలింపియాడ్ లాంటి పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయడం కోసం క్లాస్రూమ్ మరియు ఫౌండేషన్ కోర్సులను అందిస్తుంది.


ఈ సందర్భంగా ఎఇఎస్ఎల్ చీఫ్ అకడమిక్ %డ% బిజినెస్ హెడ్ శ్రీ ధీరజ్ మిశ్రా మాట్లాడుతూ, "చందానగర్లో కొత్త సెంటర్ ప్రారంభం విద్యార్థులకు నాణ్యమైన కోచింగ్ను అందించాలనే లక్ష్యంలో కీలక ముందడుగు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు, సమగ్ర అధ్యయన సామగ్రి, అభ్యాస వాతావరణం విద్యార్థుల విజయం కోసం రూపొందించబడ్డాయి. ప్రతి విద్యార్థి ఉత్తమ విద్యకు అర్హుడని మేము నమ్ముతున్నాము. ఈ విస్తరణతో మరింత మంది విద్యార్థులకు నిపుణుల మార్గదర్శకత్వాన్ని చేరువ చేయగలుగుతాము" అని తెలిపారు.

## థమ్స్ అప్ ఎక్స్‌ఫోర్స్ జయప్రయాణం




థమ్స్ అప్ ఎక్స్‌ఫోర్స్, థమ్స్ అప్ బ్రాండ్ నుంచి వచ్చిన తాజా షుగర్-ఫ్రీ సంచలనం, భారతదేశ బిలియన్ డాలర్ల మార్కెట్లో జీరో-షుగర్ విభాగంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. అధికారిక విడుదలకు ముందే 1 లక్ష ప్రీ-బుకింగ్స్ నమోదు చేసి, ప్రారంభానికి తక్కువ సమయంలోనే 2.5 మిలియన్ యూనిట్లను విక్రయిస్తూ వేగంగా ఎదుగుతున్న బ్రాండ్గా నిలిచింది. బోల్డ్ రుచి, నో షుగర్, నో కేలరీలు కాన్సెప్ట్తో నేటి యువతకు చేరువవుతోంది. థమ్స్ అప్ ఎక్స్‌ఫోర్స్ ం "ఆల్ థండర్" అనుభూతితో, అసలైన థమ్స్ అప్ అనుభవాన్ని సరికొత్త డిజైన్ స్టేట్మెంట్తో అందిస్తోంది. సొగసైన ప్యాకేజింగ్తో థండర్ ఇన్ ఎ క్యాన్గా గుర్తింపు పొందిన ఈ ఉత్పత్తి, మార్కెట్ను నడిపించే శక్తివంతమైన ప్రయాణంలో కొనసాగుతోంది. కోకాకోలా ఇండియా కేటగిరీ హెడ్ సుమేలి ఛటర్జీ ప్రకారం, ఇది నేటి తరం అభిరుచులకు అనుగుణంగా రూపొందించబడిన శక్తివంతమైన వ్యూహం.

## హోండా సిటీ స్పోర్ట్ బోల్డ్ లాంచ్





హోండా కార్స్ ఇండియా లిమిటెడ్ (%ఎజ×ూ%) 2025 జూన్ 20న తన ప్రీమియం మిడ్-సైజ్ సెడాన్ హోండా సిటీకి ప్రత్యేక ఆకర్షణగా "న్యూ సిటీ స్పోర్ట్" వెర్షన్ను లాంచ్ చేసింది. 'లైఫ్ ఈజ్ ఎ స్పోర్ట్' అనే ట్యాగ్లైన్తో వచ్చిన ఈ వాహనం, స్పోర్టీ బ్లాక్ గ్రిల్, బ్లాక్ ట్రంక్ లిప్ స్పాయిలర్, గ్రే అల్లాయ్ వీల్స్, మరియు స్పోర్ట్ ఎంబ్లెంతో ఆకట్టుకుంటుంది. అంతేకాకుండా, బ్లాక్ ఇంటీరియర్లు, రెడ్ హైలైట్స్తో కూడిన సీటింగ్, 7-కలర్స్ రిథ్మిక్ అంబియంట్ లైట్, మరియు శక్తివంతమైన డ్రైవింగ్ అనుభవం ప్రత్యేకతలు.

ఈ వేరియంట్, ప్రత్యేకంగా %జ్ఖ% ఆటోమేటిక్ ట్రాన్స్మిషన్లో మూడు రంగులలో %-% రేడియంట్ రెడ్ మెటాలిక్, ప్లాటినమ్ వైట్ పర్ల్, మరియు మీటియరాయిడ్ గ్రే మెటాలిక్లో లభిస్తుంది. ఇది 1.5 లీటర్ %ఱ-ఖజుజ% పెట్రోల్ ఇంజన్తో 121%ూూ% పవర్, 145%చీఎ% టార్క్ మరియు 18.4 కిమీ/లీ మైలేజీని అందిస్తుంది. హోండా సెన్సింగ్ (%ూణూూ%) టెక్నాలజీతో గమనించే స్మార్ట్ సేఫ్టీ ఫీచర్లు ఇందులో ఉన్నాయి. దీని ప్రారంభ ధర రూ. 14,88,900 (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ)గా ఉంది.

హోండా కార్స్ ఇండియా లిమిటెడ్ 1995లో స్థాపించబడింది. గ్రేటర్ నోయిడాలోని ప్రధాన కార్యాలయంతో పాటు, రాజస్థాన్లోని టాపుకరా వద్ద అద్భుతమైన తయారీ కేంద్రాన్ని కలిగి ఉంది. హోండా వాహనాలు అధునాతన డిజైన్, టెక్నాలజీతో పాటు నమ్మకమైన పనితీరు, భద్రత మరియు మైలేజీకి ప్రసిద్ధి చెందాయి. కొత్త కార్ల అమ్మకాలతో పాటు, హోండా ఆటో టెరేస్ ద్వారా ప్రీ-ఓన్డ్ కార్లకు కూడా నాణ్యతతో కూడిన సేవలను అందిస్తోంది.

### మళ్లీ నష్టాల్లో సూచీలు..

## 25వేల దిగువకు నిఫ్టీ దేశీయ వార్ ఎఫెక్ట్




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య పోరులో అమెరికా జోక్యం చేసుకోవడంతో పాటు అక్కడి అణు కేంద్రాలే లక్ష్యంగా దాడులు నిర్వహించడంతో ప్రపంచ మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. చమురు ధరలకు రెక్కలు రావడంతో ద్రవ్యోల్బణం మళ్లీ పెరుగుతుందన్న భయాలు కూడా ఇందుకు తోడయ్యాయి. ఐటీ షేర్లు ప్రధానంగా నష్టపోగా.. నిఫ్టీ స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు మాత్రం భౌగోళిక ఉద్రిక్తతలను తట్టుకుని నిలబడడం విశేషం. ఇంట్రాడేలో భారీ నష్టాలు చవిచూసిన సూచీలు.. ఆఖర్లో కాస్త కోలుకున్నాయి. ఓ దశలో 900 పాయింట్లకు పైగా నష్టపోయిన సెన్సెక్స్ చివరికి 500 పాయింట్ల నష్టంతో గట్టెక్కింది. నిఫ్టీ మళ్లీ 25 వేల దిగువన ముగిసింది.

సెన్సెక్స్ ఉదయం 81,704.07 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,408.17) భారీ నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 81,476.76 వద్ద కనిష్ఠాన్ని తాకింది. రోజంతా నష్టాల్లో కొనసాగిన సూచీ.. మధ్యాహ్నం తర్వాత కాస్త కోలుకుంది. చివరికి 511.38 పాయింట్ల నష్టంతో 81,896.79 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 140.50 పాయింట్ల నష్టంతో 24,971.90 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.76గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, ఎల్అండ్‌టీ, మహీంద్రా అండ్ మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్ ప్రధానంగా నష్టపోయాయి. ట్రెంట్, బీఈఎల్ బజాజ్ ఫైనాన్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు రాణించాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 77.35 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,381 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## టాటా ఏఐఏ నుంచి రెండు నూతన ఫండ్లు

TATA AIA LIFE INSURANCE

టాటా ఏఐఏ నుంచి రెండు నూతన ఫండ్లు

భారతదేశం ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న సమయంలో, టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ రెండు కొత్త ఫండ్లను ప్రారంభించింది. జీవిత బీమా ఆధారిత పెట్టుబడి సాధనాల ద్వారా సంపదను పెంచుకునేందుకు, భవిష్యత్తును భద్రపరచుకునేందుకు ఇది వినియోగదారులకు శక్తివంతమైన అవకాశం. భారత్ పటిష్టమైన వృద్ధిని నమోదు చేస్తున్న నేపథ్యంలో, ఈ రెండు ఫండ్లు ఆర్థిక ప్రయోజనాలను పొందేందుకు వినియోగదారులకు తోడ్పడగలవు.

ఈ రెండు కొత్త ఫండ్లు ం టాటా ఏఐఏ టాప్ 200 ఆల్ఫా 30 ఇండెక్స్ ఫండ్, మరియు టాప్ 200 ఆల్ఫా 30 ఇండెక్స్ పెన్షన్ ఫండ్ ం నిఫ్టీ 200 ఆల్ఫా 30 ఇండెక్స్ ఆధారంగా తయారయ్యాయి. ఒక్కో యూనిట్ ₹10కే లభించే ఈ ఫండ్లు జూన్ 23 నుంచి 30 వరకు ఎన్ఎఫ్ఓ వ్యవధిలో అందుబాటులో ఉంటాయి. ఇవి టాటా ఏఐఏ యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్ల ద్వారా లభించబోతున్నాయి.

ఈ ఫండ్లు భారతదేశ భవిష్యత్ ఆర్థిక ప్రయోజనాలను అందించడంలో సహాయపడతాయి. యువత, పట్టణీకరణ, పటిష్టమైన పాలసీలు, మరియు 'మేక్ ఇన్ ఇండియా' వంటి పథకాల దన్నుతో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ నేపథ్యంలో మార్కెట్ను మించి లాభాలను ఇచ్చే టాప్ స్టాక్స్లో పెట్టుబడుల ద్వారా దీర్ఘకాలిక వృద్ధి సాధించవచ్చు.

ఈ ఫండ్లు మార్కెట్ను మించి రాబడి ఇచ్చేలా స్టాక్స్ ఎంపికలో నైపుణ్యం చూపిస్తాయి. ఇందులో పెట్టుబడి పెట్టడం ద్వారా మీ కుటుంబ భవిష్యత్తును భద్రపరచడమే కాక, జీవిత బీమా భద్రత కూడా లభిస్తుంది. దీర్ఘకాలిక సంపద సృష్టికి అనుకూలంగా, వృద్ధిపరంగా బలమైన ఈక్విటీ ఎంపికలు ఇందులో ఉంటాయి.

టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ ఇన్వెస్ట్మెంట్ ఆఫీసర్ హర్షద్ పాటిల్ ప్రకారం, ఈ రెండు ఫండ్లు దేశ ఆర్థిక వృద్ధి ప్రయోజనాలను అందుకునేలా రూపొందించబడ్డాయి. విస్తృతమైన డేటా విశ్లేషణ ఆధారంగా, రిస్క్ పరంగా సర్దుబాటు చేయబడిన ఈక్విటీ సాధనాలుగా ఇవి నిలుస్తాయి. దీర్ఘకాలికంగా వినియోగదారులకు అధిక రాబడులు అందించడమే లక్ష్యం.

ఫండ్ల ముఖ్యాంశాల ప్రకారం, పెట్టుబడి లక్ష్యం హై-ఆల్ఫా స్టాక్స్ ద్వారా మూలధన వృద్ధి. ఈక్విటీ అలోకేషన్ 80%-100% వరకు, మిగతా భాగం క్యాష్ మరియు మనీ మార్కెట్ సాధనాల్లో ఉంటుంది. మార్కెట్ మించి లాభాలను అందించే షేర్ల ఎంపిక, విభిన్న రంగాల్లో స్మార్ట్ డైవర్సిఫికేషన్, దీర్ఘకాలిక లక్ష్యాలపై దృష్టి ఈ ఫండ్లను ప్రత్యేకంగా నిలబెడతాయి.

వినియోగదారులు టాప్ 200 ఆల్ఫా 30 ఇండెక్స్ ఫండ్ను టాటా ఏఐఏ యొక్క వివిధ ప్లాన్ల ద్వారా పొందవచ్చు. అందులో పరమ్ రక్షా లైఫ్ గ్రోత్ ం, ప్రో, మ్యాక్సిమా ం, అడ్వాంటేజ్ ం, ప్రో ఫిట్, శుభ ముహూర్త్, శుభ ఫార్చ్యూన్ లాంటి ప్లాన్లు ఉన్నాయి. పెన్షన్ ఫండ్ మాత్రం ప్రత్యేకంగా 'స్మార్ట్ పెన్షన్ సెక్యూర్ ప్లాన్' ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటుంది.

## భారతదేశంలో టిఇయర్ మైక్లిప్ ప్రారంభం




జూన్ 14న మెరిల్ లైఫ్ సైన్సెస్, ప్రముఖ మెడ్-టెక్ కంపెనీ, భారతదేశపు తొలి ట్రాన్స్కాథెటర్ ఎడ్జ్-టు-ఎడ్జ్ రిపేర్ (టిఇయర్) సిస్టమ్ అయిన మైక్లిప్ ను ప్రారంభించింది. గుజరాత్లోని వాపిలో జూన్ 13 నుంచి 15 వరకు జరిగిన స్ట్రక్చరల్ హార్ట్ ఇన్నోవేషన్ ఈవెంట్లో ఈ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఒట్టావియో అల్ఫియరీ, ప్రొఫెసర్ ఫ్రాన్సిస్కో మైసానో వంటి ప్రముఖ అంతర్జాతీయ నిపుణులతో పాటు 150 మంది భారతీయ కార్డియాలజిస్టులు పాల్గొన్నారు. మైక్లిప్ ద్వారా మెరిల్, ట్రాన్స్కాథెటర్ వాల్వ్ రీప్లేస్మెంట్ మరియు రిపేర్ టెక్నాలజీలతో గుండె సంరక్షణలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది.

మైక్లిప్ టిఇయర్ సిస్టం తీవ్రమైన మిట్రల్ రెగర్జిటేషన్ ఉన్న వారికి శస్త్రచికిత్స లేకుండా చికిత్స చేసే సాధనంగా రూపుదిద్దుకుంది. ఈ విధానం గుండె సమస్యలతో బాధపడే వృద్ధులు, అధిక రక్తపోటు, డయాబెటిస్, ఊబకాయం వంటి పరిస్థితులున్న వారికీ శస్త్రచికిత్స భద్రత కలిగించలేనప్పుడు ఉపయోగపడుతుంది. %జూూూ% అధ్యయనం ప్రకారం, టిఇయర్ చికిత్స గల రోగుల్లో ఆసుపత్రుల్లో చేరే రేటు, మరణాల రేటు కంట్రోల్ గ్రూప్తో పోలిస్తే స్పష్టంగా తగ్గింది. మైక్లిప్ 1 గంట వ్యవధిలో పూర్తవుతుందని, 3-5 రోజుల్లో రోగులు ఇల్లు చేరే అవకాశం ఉందని తెలుస్తోంది.

భారతదేశంలో టిఇయర్ ప్రొసీజర్లు ప్రస్తుతం సంవత్సరానికి సుమారు 150 జరుగుతున్నాయి. ఇందులో 30-60 ఏళ్ల వయస్సు గల వారు అధికంగా ఉన్నారు. ఇది యువతలో గుండె సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయని సూచిస్తోంది. ఈ పరిణామాల మధ్య, మైక్లిప్ ప్రారంభం భారత్లో స్ట్రక్చరల్ హార్ట్ థెరపీలో ఒక పెద్ద దశగా నిలిచింది. ఇది డైరెక్ట్ మెడికల్ థెరపీ కన్నా మెరుగైన ఫలితాలు ఇస్తున్నట్లు పరిశోధనలు సూచిస్తున్నాయి.

## రియల్ చీర్స్' తో కాక్‌టెయిల్ మిక్సర్ విభాగంలోకి రియల్




హైదరాబాద్ 21 జూన్ 2025: డాబర్ ఇండియా లిమిటెడ్ కు చెందిన భారతదేశపు అత్యంత ప్రజాదరణ పొందిన ప్యాకేజ్డ్ ఫ్రూట్ జ్యూస్ బ్రాండ్ రియల్, తన తాజా ఆఫర్ ' రియల్ చీర్స్' ను ప్రారంభించడం ద్వారా తన రియల్ పోర్ట్‌ఫోలియోను విస్తరించనున్నట్లు ప్రకటించింది, ఇది నాణ్యత మరియు రుచి వారసత్వంపై నిర్మించే ప్రీమియం కాక్‌టెయిల్ మిక్సర్ల శ్రేణి.

రియల్ చీర్స్ శ్రేణిలో నాలుగు ఉత్తేజకరమైన రకాలు ఉన్నాయి - జాముంటిని, గ్రీన్ ఆపిల్ మోజిటో, టానిక్ వాటర్ మరియు అల్లం ఆలే, ఇవి చాలా బోల్డ్, శక్తివంతమైన ప్యాకేజింగ్‌లో, ఆకర్షణీయమైన వ్యంగ్య చిత్రాలతో వస్తాయి. ప్రతి మిక్సర్ అత్యుత్తమ పదార్థాలతో తయారు చేయబడింది, రుచుల యొక్క పరిపూర్ణ సమతుల్యతను నిర్ధారించడానికి జాగ్రత్తగా ఎంపిక చేయబడింది. రియల్ చీర్స్ నిపుణులతో రూపొందించబడిన రుచులు మరియు ప్రీమియం నాణ్యత గల పదార్థాలతో వినియోగదారుల తాగుడు అనుభవాన్ని మెరుగుపరచడానికి సిద్ధంగా ఉంది.

ఈ ఆవిష్కరణ గురించి డాబర్ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ మయాంక్ కుమార్ మాట్లాడుతూ, "రియల్‌లో, మా వినియోగదారుల యొక్క అభివృద్ధి చెందుతున్న ప్రాధాన్యతలను నిరంతరం ఆవిష్కరించడం మరియు తీర్చడం మా లక్ష్యం. ఈ ఆవిష్కరణతో, పానీయాల విభాగంలో రియల్ తన స్థానాన్ని బలోపేతం చేసుకుంటూనే ఉంది. రియల్ చీర్స్ పరిచయం మా ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను విస్తృతం చేయడమే కాకుండా మారుతున్న వినియోగదారుల అభిరుచి మరియు ప్రాధాన్యతలను కూడా తీరుస్తుంది మరియు కొత్త ఆధునిక వినియోగదారులతో, ముఖ్యంగా మిలీనియల్స్ మరియు జెన్ %% తో ఖచ్చితంగా కనెక్ట్ అవుతుంది" అని అన్నారు.

ర"రియల్ చీర్స్ ప్రారంభంతో, మా సిగ్నేచర్ నాణ్యత మరియు రుచి నైపుణ్యాన్ని కాక్‌టెయిల్ మిక్సర్ల ప్రపంచానికి తీసుకురావడానికి మేము సంతోషిస్తున్నాము. మా మిక్సర్‌లు బహుముఖంగా, ఉపయోగించడానికి సులభంగా మరియు ముఖ్యంగా, ం ం చి క ం ం ెా ై న వి ఎా రూపొందించబడ్డాయి. రియల్ చీర్స్ మీ కాక్‌టెయిల్‌లను మెరుగుపరచడానికి సౌలభ్యం, నాణ్యత మరియు రుచి యొక్క పరిపూర్ణ మిశ్రమాన్ని అందిస్తుంది.శ్రీమతి మోనిషా ప్రేషర్, జి.ఎం. మార్కెటింగ్ - ఫుడ్స్, డాబర్ ఇండియా లిమిటెడ్ అన్నారు.

రియల్ చీర్స్ మిక్సర్లు 250%ఎశ్రీ% ఫార్మాట్‌లో అందుబాటులో ఉన్నాయి, దీని వలన వినియోగదారులు తమకు ఇష్టమైన పానీయంలో పోయడం, కలపడం మరియు చీర్స్‌ను సులభంగా కలపవచ్చు. జాముంటిని, గ్రీన్ ఆపిల్ మోజిటో ధర రూ.99, మరియు జింజర్ ఆలే, టానిక్ వాటర్ ధర రూ.65, 250%ఎశ్రీ% ప్రధాన త్వరిత వాణిజ్య వేదికలైన జెప్టో, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్, బిగ్ బాస్కెట్, బ్లింకిట్‌లలో అందుబాటులో ఉంది మరియు త్వరలో రిటైల్ ఛానెల్‌లలో కూడా అందుబాటులోకి రానుంది.

## దుబాయ్ వైరల్ మినీ బర్గర్స్ ఇప్పుడు భారతదేశంలోకి




హైదరాబాద్, 23 జూన్ 2025 %-% భారతదేశంలో అపరాధ రహిత భోజనానికి ప్రముఖ కేఫ్ చైన్ అయిన యమ్మీ బీ, మైదా, గ్లూటెన్ మరియు ప్రిజర్వేటివ్‌లు లేని వెల్‌నెస్ ట్విస్ట్‌తో దుబాయ్ వైరల్ మినీ బర్గర్‌లను పరిచయం చేసింది. మధ్యప్రాచ్యం నుండి వచ్చిన సోషల్ మీడియా సంచలనం నుండి ప్రేరణ పొందిన ఈ బైట్-సైజ్ బర్గర్‌లను యమ్మీ బీ యొక్క తత్వశాస్త్రం - వీగన్, తక్కువ కేలరీలు, ఆర్గానిక్, గ్లూటెన్-రహిత మరియు చక్కెర రహితంతో సమలేఖనం చేస్తూ, రాజీ లేకుండా ఆనందం కోసం తయారు చేస్తారు. సీఈఓ సందీప్ జంగల అపరాధం లేకుండా కోరికలకు తగిన స్నాక్స్‌ను రూపొందించడానికి బ్రాండ్ యొక్క నిబద్ధతను నొక్కి చెప్పారు. ఇప్పుడు హైదరాబాద్‌లోని అన్ని యమ్మీ బీ అవుట్‌లెట్‌లలో మరియు స్విగ్గీ మరియు జొమాటో ద్వారా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న బర్గర్‌లలో నువ్వుల క్రస్ట్ చేసిన బన్స్, క్లీన్-లేబుల్ ప్యాటీలు మరియు క్రీమీ డిప్‌లు ఉన్నాయి. ఈ ప్రారంభంతో, యమ్మీ బీ ట్రెండ్-ఆధారిత ఫార్మాట్‌లను పోషక సమగ్రతతో కలపడం ద్వారా క్లీన్ ఈటింగ్‌ను పునర్నిర్వచించడం కొనసాగిస్తోంది, భారతదేశం యొక్క క్లీన్ ఆనందం కోసం గో-టు గమ్యస్థానంగా దాని పాత్రను పునరుద్ఘాటిస్తుంది.

## సీడీకే కన్వర్జెన్స్ ఫ్యామిలీ డే 2025




హైదరాబాద్, 23, 2025: ప్రముఖ ఆటోమోటివ్ రిటైల్ సాఫ్ట్‌వేర్ సంస్థ సిడికె ఇండియా, వార్షిక 'ఫ్యామిలీ డే' కార్యక్రమం 'కన్వర్జెన్స్ 2025'ను విజయవంతంగా నిర్వహించింది. జెఆర్‌సి కన్వెన్షన్‌లో ప్రశంస, వినోదం, సామూహిక బంధం కలగలిసిన సాయంత్రం ఇది. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఇందులో పాలుపంచుకున్నారు. సంస్థ సాంస్కృతిక ప్రస్థానంలో ఇది ఒక ముఖ్య ఘట్టం. సిడికె ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ కుమార్ జైన్ స్వాగత ప్రసంగంతో వేడుక ప్రారంభమైంది. " సిడికె లో మా విలువలైన ఉత్సుకత, మా ప్రయాణానికి బాధ్యత వహించడం, నిష్కాపట్యం, అవకాశాలు సృష్టించడం - మా ప్రతి పనికి మార్గదర్శకాలు. ప్రతి ధైర్యమైన ఆలోచన, పురోగతి వెనుక, మా కుటుంబాలు ఉన్నాయి. అవి మా ఉత్సుకతను ప్రేరేపిస్తాయి, మా బాధ్యతకు మద్దతు ఇస్తాయి. మా అవకాశాలను విశ్వసిస్తాయి. ఈ రోజు, మేము మా ఉద్యోగులను మాత్రమే కాదు - మా విలువలను నిత్యం జీవం పోసే ప్రేమ, సహనం, బలానికి గౌరవం ఇస్తున్నాం" జైన్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి, ఎడిపి మాజీ మేనేజింగ్ డైరెక్టర్ శక్తి సాగర్ను జైన్ సన్మానించారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ, "కుటుంబం అంటే కేవలం రక్తసంబంధం కాదు. అవసరమైనప్పుడు మనకు అండగా నిలిచే వారు. అనేక విధాలుగా, మనం పని చేసే వారే మనకు రెండవ కుటుంబం అవుతారు. కన్వర్జెన్స్ వ్యక్తిగత కుటుంబాలు, వృత్తిపరమైన కుటుంబాలను ఒకచోట చేర్చడం. వాటిని కలిపే బంధాన్ని వేడుకగా జరుపుకోవడమే" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో థీమ్ ఆధారిత ఫ్యాషన్ వాక్, ఉద్యోగుల గాన ప్రదర్శనలు, సమూహ నృత్యాలు, 'కన్వర్జెన్స్' తయారీని చూపించే తెరవెనుక డాక్యుమెంటరీ సహా అనేక ఉత్సాహభరిత, హృదయాన్ని హత్తుకునే క్షణాలు ఉన్నాయి. సిడికె సీనియర్ నాయకత్వ బృందం ప్రదర్శన ఈ సాయంత్రం ఒక ప్రత్యేక ఆకర్షణ. వారు తేలికపాటి స్కిట్, డ్యాన్స్ రొటీన్, ప్రత్యక్ష గానం ప్రదర్శించారు. ఇది ప్రేక్షకుల అభిమానం చూరగొంది, వారి సహజత్వం, హాస్యం గొప్ప ప్రశంసలు అందుకున్నాయి. అధికారిక గుర్తింపు, రివార్డుల విభాగం వివిధ పాత్రలు, బృందాలలో అసాధారణమైన కృషిని సత్కరించింది. ఇది సంస్థ ప్రశంస సంస్కృతిని మరింత బలోపేతం చేసింది. సీనియర్ డైరెక్టర్, మానవ వనరుల అధిపతి శ్రీ ఆశిష్ సక్సేనా ముగింపు ప్రసంగం చేశారు. "ఈ సాయంత్రం ఒక సమావేశం కన్నా ఎక్కువ - ఇది సిడికె లో మనం కలిసి నిర్మించుకున్న సంస్కృతికి ప్రతిబింబం. ప్రతి ప్రదర్శన, ప్రతి సహాయం, ప్రతి చిరునవ్వు మనం జీవించే విలువలను తెలియజేస్తాయి. ఉత్సుకత, బాధ్యత, అవకాశాలు సృష్టించే తపన ఇక్కడ ఉంది. కన్వర్జెన్స్ కేవలం ఒక కార్యక్రమం కాదు. వేదికపై, తెరవెనుక మన లక్ష్యాన్ని జీవం పోసే వ్యక్తుల వేడుక" అని సక్సేనా పేర్కొన్నారు.

## జగదాంబ ముత్యాల నెల రోజుల వేడుక





100 సంవత్సరాలకు పైగా నమ్మకం మరియు చే తి వ న ం ల తో హైదరాబాద్‌లోని ఐకానిక్ హెరిటేజ్ జ్యువెలరీ బ్రాండ్ అయిన శ్రీ జగదాంబ ముత్యాలు, ఈ సంవత్సరం అతిపెద్ద అమ్మకంతో 'ముత్యం నెల'ను జరుపుకుంటోంది, అన్ని ముత్యాలు మరియు రత్నాల ఆభరణాల ప్లాట్‌ఫామ్‌లపై ఆన్‌లైన్‌లో మరియు 3 ఇన్-స్టో 1 నుండి ఫ్లాట్ 50% తగ్గింపును అందిస్తోంది. అవనీష్ అగర్వాల్ నాయకత్వంలో సంప్రదాయం మరియు ఆధునికత యొక్క పరిపూర్ణ మిశ్రమాన్ని స్వీకరించి, బ్రాండ్ ఇప్పుడు ఆన్‌లైన్ అమ్మకాల ద్వారా సగం ఆదాయం సంపాదిస్తుంది. ఈ సందర్భాన్ని గుర్తుచేసుకోవడానికి, ఇది రెండు ప్రత్యేక సేకరణలను ప్రారంభించింది: యువ నిపుణుల కోసం శక్తివంతమైన ముక్కలను కలిగి ఉన్న లిఎవాలి మరియు 92.5 స్టెర్లింగ్ వెండితో మినిమలిస్ట్ డిజైన్‌లను అందించే లిఎల్లాలి. సర్టిఫైడ్ జ్యువెలరీ, ఒక సంవత్సరం సులభమైన మార్పిడి మరియు జీవితకాల ముత్యాల హామీతో, శ్రీ జగదాంబ ముత్యాలు ప్రతి తరానికి చక్కదనం మరియు నమ్మకాన్ని పునర్నిర్వచించడం కొనసాగిస్తోంది.

## హైదరాబాద్‌లో 'ది కాస్కేడ్స్' మెగా ప్రాజెక్ట్




హైదరాబాద్‌లో జీహెచ్‌ఆర్ లక్ష్మీ అర్బన్‌బ్లాక్స్ ఇన్‌ఫ్రా ఎల్‌ఎల్‌పి సంస్థ రూ. 3169 కోట్లతో 'ది కాస్కేడ్స్ నియోపోలిస్' అనే మెగా లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌ను ప్రా ర ం భి ం చి ం ది. నియోపోలిస్‌లో 7.34 ఎకరాల్లో విస్తరించి, ఐదు 63 అంతస్తుల టవర్లతో 217 మీటర్ల ఎత్తుతో నిర్మాణమవుతున్న ఈ ప్రాజెక్ట్‌లో 1,189 -3 బీహెచ్కే, 4 బీహెచ్కే అపార్ట్‌మెంట్లు, 10 ట్రిపుల్ పెంట్‌హౌస్‌లు, పర్యావరణ అనుకూల నిర్మాణ సామగ్రి, స్మార్ట్ హోమ్ ఆటోమేషన్, వర్షపు నీటి సేకరణ, సౌరశక్తి, గాలి శుద్ధీకరణ వ్యవస్థలు, ప్రపంచ స్థాయి ఆర్కిటెక్చర్, ఇంటీరియర్ డిజైన్ ప్రత్యేకతలుగా ఉన్నాయి. ప్రాజెక్ట్ వెల్, ఐజిబిసి ప్రీ సర్టిఫికేషన్లకు అర్హత సాధించాలనే లక్ష్యంతో సాగుతోంది.

ఈ ప్రాజెక్టులో 7-అంచెల సౌకర్యాల బ్లాక్‌తోపాటు స్కై లాంజ్, రూఫ్‌టాప్ ఇన్ఫినిటీ పూల్, స్కై గార్డెన్, హెలిప్యాడ్‌లు, స్కై బ్రిడ్జి, 50,000 చదరపు అడుగుల క్లబ్‌హౌస్, అవుట్‌డోర్ జిమ్, యోగా డెక్, పికిల్ బాల్ కోర్ట్, ప్యాడిల్ టెన్నిస్ కోర్ట్ వంటి విలాసవంతమైన సౌకర్యాలుంటాయి. సురక్షిత, ఆరోగ్యకర, సమగ్ర జీవనానికి ఆధునిక శైలిలో రూపుదిద్దుకున్న ఈ ప్రాజెక్ట్ మార్చి 2030 నాటికి అందుబాటులోకి రానుంది. జీహెచ్‌ఆర్, లక్ష్మీ ఇన్‌ఫ్రా, అర్బన్‌బ్లాక్స్ రియాలిటీ సంస్థలు కలిసి అభివృద్ధి చేస్తున్న ఈ ప్రాజెక్ట్ ప్రపంచ స్థాయి జీవనానుభవాన్ని అందించనుంది.



## ఫోర్డో అణుకేంద్రంపై మరోసారి దాడులు

ఇరాన్లోని ముఖ్యమైన అణుకేంద్రాలు ఫోర్డో, నతాంజ్, ఇస్ఫాహన్లపై అమెరికా దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. తాజాగా ఫోర్డో లోని భూగర్భ అణుశుద్ధి కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ మరోసారి క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడినట్లు ఇరాన్ మీడియా వెల్లడించింది. అయితే ఈ దాడుల్లో ఎంత మేరకు నష్టం వాటిల్లిందనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. ఇరాన్ రాజధాని టెహ్రాన్లోని పలు ప్రాంతాలపైనా దాడులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. యురేనియంను త్వరగా శుద్ధి చేయగల సామర్థ్యం కలిగిన ఫోర్డో భూగర్భ అణుశుద్ధి కేంద్రాలు ఉపరితలం దాదాపు 90 మీటర్ల దిగువన ఉంటాయి. ఈ ప్లాంట్లను ధ్వంసం చేయడానికి కావాల్సిన బాంబులు ఇజ్రాయెల్ వద్ద లేవు. దీంతో ఇజ్రాయెల్–ఇరాన్ల మధ్య జరుగుతున్న యుద్ధంలో ఆదివారం అమెరికా కూడా భాగమైంది. యూఎస్ తన వద్ద ఉన్న శక్తివంతమైన బీ–2 స్పిరిట్ బాంబర్లను అణుకేంద్రాలపై ప్రయోగించి, ధ్వంసం చేసింది. సోమవారం ఇరాన్ సాయుధ దళాల సంయుక్త సిబ్బంది అధిపతి జనరల్ అబ్దుల్రహీం మౌసావి మాట్లాడుతూ..ఇరాన్పై అమెరికా దాడులు చేసి తమ సైన్యం లక్ష్యాలను మరింతగా పెంచిందని అన్నారు. మధ్యప్రాచ్యంలో దాదాపు పదివేల అమెరికన్ దళాలు ఉన్నాయని..వాటిలో చాలా వరకు స్వల్ప–శ్రేణి ఇరానియన్ క్షిపణుల పరిధిలోని ప్రదేశాలలో ఉన్నాయని తెలిపారు. అణుస్థావరాలపై చేసిన దాడికి అగ్రరాజ్యం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఐక్యరాజ్య సమితి నిఘా సంస్థ ఏమన్నదంటే..ఫోర్డోలోని అణుశుద్ధి కేంద్రాలపై అమెరికా చేసిన దాడుల వల్ల ఇరాన్కు భూగర్భ కేంద్రంలో గణనీయమైన నష్టం జరిగి ఉంటుందని ఐక్యరాజ్య సమితి నిఘా సంస్థ అధిపతి రాఫెల్ మారియానో వెల్లడించారు. అగ్రరాజ్య దాడితో ఇరాన్కు కోలుకోలేని దెబ్బ తగిలిందని అన్నారు. ప్రస్తుత వద్ద ఫోర్డో వద్ద జరిగిన నష్టాన్ని అంచనా వేసే స్థితిలో ఎవరూ లేరని పేర్కొన్నారు. వీటిల్లో కొంత ఫోర్డో అణుకేంద్రం నుంచే తరలించినట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు.



# శతాబ్ది ఉత్సవాలు

- చారిత్రాత్మక సంభాషణను నేడు ఆరంభించనున్నప్రధాని నరేంద్ర మోడీ
- న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ వేదికగా కార్యక్రమం
- శ్రీ నారాయణ గురు మరియు మహాత్మా గాంధీల సంభాషణ
- ఇద్దరు మహనీయులు అందించిన సామాజిక న్యాయం, ఐక్యత నేటికీ ఆదర్శం


న్యూఢిల్లీః పునరుజ్జీవనోద్యమ మార్గదర్శకులు శ్రీ నారాయణ గురుదేవ్ మరియు మహాత్మా గాంధీల మధ్య సమావేశం జరిగి 100 సంవత్సరాలు గడిచాయి. భారతదేశంలోని గొప్ప ఆధ్యాత్మిక మరియు నైతిక నాయకులు ఇద్దరు శ్రీ నారాయణ గురు మరియు మహాత్మా గాంధీల మధ్య జరిగిన చారిత్రాత్మక సంభాషణ యొక్క శతాబ్ది ఉత్సవాలను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జూన్ 24, 2025న ఉదయం 11 గంటలకు న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తారు. ఈ చారిత్రాత్మక సంభాషణ 1925 మార్చి 12న మహాత్మా గాంధీ పర్యటన సందర్భంగా శివగిరి మఠంలో జరిగింది మరియు వైకోమ్ సత్యాగ్రహం, మత మార్పిడులు, అహింస, అంటరానితనం నిర్మూలన, మోక్షం సాధించడం, అణగారిన వర్గాల అభ్యున్నతి వంటి వాటిపై కేంద్రీకృతమై ఉంది.

శ్రీ నారాయణ ధర్మ సంఘం ట్రస్ట్ నిర్వహించే ఈ వేడుక, భారతదేశం యొక్క సామాజిక మరియు నైతిక నిర్మాణాన్ని రూపొందిస్తున్న దార్శనిక సంభాషణను ప్రతిబింబించడానికి మరియు స్మరించుకోవడానికి ఆధ్యాత్మిక నాయకులను మరియు ఇతర సభ్యులను ఒకచోట చేర్చుతుంది. శ్రీ నారాయణ గురు మరియు మహాత్మా గాంధీ ఇద్దరూ సమర్థించిన సామాజిక న్యాయం, ఐక్యత మరియు ఆధ్యాత్మిక సామరస్యం యొక్క ఉమ్మడి దృక్పథానికి ఇది శక్తివంతమైన నివాళిగా నిలుస్తుంది.

ఆమహనీయుల సంభాషణ చరిత్రలో నిలిచిపోయింది, ఇప్పటికీ ఔచిత్యాన్ని విలువైనదిగా భావిస్తుంది. ఆ గొప్ప ఆత్మలు ఊహించినట్లుగా, మన సమాజం అన్ని మానవులను ఒకటిగా చూసే మరియు చూసే స్థాయికి మారుతుందా? మనకు ఖచ్చితంగా తెలియదు. మానవ నిర్మిత పురాణాలు అంతగా పాతుకుపోయాయి.–వందే–భారత్గంటకు 160 కి.మీ వేగంబీ జూలై నుండి వందే భారత్ స్లీపర్ సర్వీస్ ప్రారంభం, కేరళ భారీ ఆశలతో న్యూఢిల్లీ: ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ రైళ్లు ఈ నెలలో సేవలు ప్రారంభించవచ్చని నివేదికలు సూచిస్తున్నాయి...మతంతో సంబంధం లేకుండా మానవుడు వ్యవహరించాలనే గురువు ప్రబోధం మరియు ప్రతి భారతీయుడి హృదయాన్ని అహింస ద్వారా నడిపించాలనే గాంధీజీ తత్వశాస్త్రం యొక్క ప్రభావాన్ని అంచనా వేయడానికి ఒక ఆత్మపరిశీలనను అమలు చేయాలి. వారిద్దరి మధ్య సమావేశం మార్చి 12, 1925న జరిగింది. దాదాపు పావు శతాబ్దం తర్వాత, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. గాంధీ ఒక కర్మకారి, అతను ఎటువంటి పని చేయకపోయినా, స్వల్ప ఫలితాలను ఇవ్వకుండా ఆపలేదు. ఈ భావజాలం భారతదేశం స్వాతంత్ర్యం వైపు పయనించడానికి అన్ని మార్గాలను సుగమం చేసింది.

తన పని వృధా కాదని గాంధీకి తెలుసు, కానీ ఆ విషయంపై స్పష్టత లేదు. దీని వల్ల ఒక వ్యక్తి కోరుకునేది ప్రాపంచిక ఆస్తులు మరియు స్వేచ్ఛనా? అనే ప్రశ్నను అతను లేవనెత్తాడు. ఈ ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి గురుదేవా ఆదర్శవంతమైన వ్యక్తి అని దార్శనికుడైన గాంధీకి తెలుసు.'నువ్వే వర్తమానం, గతం, భవిష్యత్తు నీవే.' గురుదేవా గాంధీకి అందించిన ప్రాపంచిక జ్ఞానం ఇది, దేశ స్వేచ్ఛ కోసం రచనలను ఉద్భాటించడానికి పురాణంలో అభిరుచిని తిరిగి రగిలించింది. కానీ దానికి తోడు, గురువు చెప్పిన తదుపరి వాక్యం నేటికీ చాలా సందర్భోచితంగా మారింది. మనం ప్రాపంచిక స్వేచ్ఛ యొక్క మూలాలను గుర్తుంచుకుంటే, దాని పూర్తి ప్రభావాన్ని ఆస్వాదించడానికి గాంధీజీ మళ్ళీ పునర్జన్మ పొందవలసి ఉంటుందని గురువు బదులిచ్చారు! గురుదేవా యొక్క ఆకస్మిక హాస్యం కూడా ఈ వచనంలో కనిపిస్తుంది. ఇది గాంధీజీని నవ్వించింది. గురువు చెప్పినది చాలా నిజం. నేటికీ భారతదేశంలోని మెజారిటీ ప్రజలు లౌకిక స్వేచ్ఛ యొక్క పూర్తి ప్రభావాన్ని పొందారా? గురువు, గాంధీ జీవితాలు భిన్నంగా ఉండేవి. గతంలో మూడు ముక్కల సూట్ ధరించే గాంధీ, దానిని వదులుకుని ఖాదీకి మారాడు, పాశ్చాత్య ప్రభావం అతనికి లేదు. ఇంతలో, గురువు ఎప్పుడూ విదేశీ ఆక్రమణదారులను నిందించే మాటను ప్రస్తావించలేదు.

ఆ యుగంలోని చాలా పురాణ సాహిత్యాలు సంస్కృతంలో వ్రాయబడ్డాయి. దానిని అర్థం చేసుకుని, సమీకరించుకునే వారి శబ్దవ్యుత్పత్తి ఆంగ్ల భాష మాత్రమే తెలిసిన వ్యక్తికి ఎప్పటికీ సరిపోలదు. ఒకసారి ఒక ఆంగ్లేయుడు తనకు ఇంగ్లీష్ తెలుసా అని అడిగినప్పుడు, గురువు "మీకు సంస్కృతం తెలుసా?" అని సమాధానం చెప్పాడు. భారతదేశంలో సంస్కృతం అభ్యసించే అవకాశం నిమ్న కులాలకు నిరాకరించబడినందున అది పరాయీకరణకు గురైంది. నిమ్న వర్గాల ప్రతికూలతలను అధిగమించడానికి విద్య మరియు ఆర్థిక సహాయం అవసరం. అలా జరిగినప్పుడు, ఇతరులు వాటిని అంగీకరించక తప్పదు. ఈ లక్ష్యాన్ని పరిపూర్ణం చేయడానికి, శివగిరి మఠంలో నిమ్న కులాల పిల్లలకు సంస్కృతంపై పాఠాలు నేర్పించారు. తిరువనంతపురంలో గాంధీజీ చేసిన ప్రసిద్ధ ప్రసంగం: 'శివగిరి మఠం గంభీరంగా మరియు అందంగా ఉంది. అక్కడ నిమ్న కులాల పిల్లలు సంస్కృతం పఠించడం నేను విన్నాను. కొంతమంది సంస్కృత పండితులు మాత్రమే దానిని అంత అందంగా పఠించగలరు.' అన్నారు.



ఉగ్ర మూకలకు వణుకు పుట్టించడంలో

## 'ఆపరేషన్ సిందూర్' సక్సెస్



దిల్లీ: ఉగ్రవాదులకు వణుకు పుట్టించడంలో ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ అన్నారు. పహల్గాం ఉగ్ర దాడులకు ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్తో పాకిస్థాన్లోని ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసిన విషయం తెలిసిందే. సోమవారం రాష్ట్రపతి భవన్లో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్నాథ్.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తన రెండో ఏడాది పదవీకాలం (ఆగస్టు 2023– జులై 2024)లో చేసిన 51 ప్రసంగాల కలెక్షన్తో రూపొందించిన పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైన్యం చేపట్టిన ఆపరేషన్ అన్ని లక్ష్యాలనూ సాధించిందన్నారు.

అనూహ్య ఘటన.. ల్యాండింగ్ కాకుండానే దిల్లీకి తిరిగొచ్చేసిన ఎయిరిండియా విమానంరాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండవ సంవత్సరం పదవీ కాలంలో చేసిన 51 ప్రసంగాలతో కూడిన కలెక్షన్ను రాజ్నాథ్ సింగ్ సోమవారం ఆవిష్కరించారు. ఇది వికసిత్ భారత్ దార్శనికతకు ఓ కర్మగ్రంథంగా మారుతుందని పేర్కొన్నారు. వింగ్స్ టు అవర్ హోప్స్ వాల్యూమ్– 2 అనే ఈ గ్రంథం 2047 నాటికి వికసిత్ భారత్ను నిర్మించాలనే లక్ష్యాన్ని సాధించేందుకు ఓ మార్గనిర్దేశకత్వాన్ని అందిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, ఎల్.మురుగన్ తదితరులు పాల్గొన్నారు.


## గల్ఫ్ దేశాల్లో తొలిసారిగా

ఒమన్లో ఇక ఆదాయంపై ట్యాక్స్



గల్ఫ్ దేశాల్లో ఒకటైన ఒమన్ ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాల గురించి అన్వేషిస్తోంది. ఇందులో భాగంగా ఆదాయంపై పన్ను వేయాలనుకుంటోంది. 2028 నుంచి అమల్లోకి తీసుకురావాలని చూస్తోంది. ఏడాదికి 42 వేల రియాల్స్ (1.09 లక్ష డాలర్లు) కంటే ఎక్కువ సంపాదించేవారికి 5 శాతం చొప్పున పన్ను వేయాలని ఒమన్ భావిస్తోంది. పన్ను పరిధిలోకి వచ్చే వారి సంఖ్య 1 శాతంగా ఉండొచ్చని అంచనా వేస్తోంది. ఇది అమల్లోకి వస్తే ఆదాయంపై పన్ను వేస్తున్న తొలి గల్ఫ్ దేశంగా ఒమన్ నిలవనుంది. గల్ఫ్ దేశాలకు ముడిచమురే ప్రధాన ఆదాయ వనరు. గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్లోని ఆరు దేశాలూ ఆర్థికంగా పరిపుష్టిగా ఉన్నాయి. ఈ ఏడాది మాత్రం సౌదీ అరేబియా, బహ్రెయిన్ దేశాలు ద్రవ్యలోటు ఎదుర్కొనే అవకాశం ఉందన్న అంచనాలు ఉన్నాయి. అయితే, అంతర్జాతీయంగా శిలాజ ఇంధనాలకు డిమాండ్ తగ్గుతున్నందున దీర్ఘకాలంలో ఆదాయపు పన్ను వంటి సంస్కరణలు వంటివి తీసుకురావాల్సిన అవశ్యకత ఉంటుందని ఐఎంఎఫ్ పేర్కొంటోంది.

**హర్మూజ్ విషయంలో ఇరాన్కున్న ఆప్షన్లు ఏంటీ :** ఈ నేపథ్యంలో చమురుపై ఆధారపడడాన్ని తగ్గించుకోవాలని ఒమన్ భావిస్తోంది. తద్వారా వచ్చే ఆదాయాన్ని సంక్షేమానికి వెచ్చించాలనుకుంటున్నట్లు ఒమన్ ఆర్థిక మంత్రి బిన్ మహ్మద్ అల్ సఖ్రి తాజాగా పేర్కొన్నారు. జీసీసీలోని ఇతర దేశాలకు ఒమన్ తీసుకున్న నిర్ణయం ఆదర్శం కావొచ్చని ఆర్థిక వేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఆయా దేశాలు కూడా క్రమంగా ఆదాయపు పన్ను వైపు మళ్లే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ప్రస్తుతం గల్ఫ్ దేశాల్లో ఆదాయంపై పన్ను ఉండదన్న కారణంతోనే ఇతర దేశాల్లోని సంపన్న వర్గాలకు చెందిన వారు ఇక్కడ నివాసం ఏర్పరచుకోవడం గమనార్హం.



# 'రాజ్యసభకు వెళ్తున్నారా'

క్లారిటీ ఇచ్చేసిన కేజ్రీవాల్

అసెంబ్లీ ఉపపోరులో గెలుపుపై హర్షం

దిల్లీ: రాజ్యసభకు ఎంట్రీ ఇవ్వబోతున్నారంటూ జరుగుతోన్న ప్రచారంపై ఆప్ జాతీయ కన్వీనర్, దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. తాను రాజ్యసభకు వెళ్లడంలేదని స్పష్టం చేశారు. పంజాబ్లోని లుథియానా పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆప్ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు సంజీవ్ అరోడా విజయం సాధించారు. దీంతో ఆయన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తే.. ఖాళీ అయ్యే ఈ స్థానం నుంచి కేజ్రీవాల్ పెద్దల సభలో అడుగుపెట్టబోతున్నారంటూ విపక్షాలు పలు వ్యాఖ్యానాలు చేస్తూ వచ్చాయి. అయితే, తాను రాజ్యసభకు వెళ్లట్లేదని క్లారిటీ ఇచ్చిన కేజ్రీవాల్.. ఖాళీ అయ్యే రాజ్యసభ సీటు నుంచి ఎవరు పోటీ చేయాలనేది ఆప్ రాజకీయ వ్యవహారాల కమిటీ నిర్ణయం తీసుకుంటుందన్నారు.

**గుజరాత్ ప్రజల చూపు మావైపే :**

మరోవైపు, గుజరాత్లోని విశావదర్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆప్ విజయం సాధించడంపై కేజ్రీవాల్ హర్షం వ్యక్తం చేశారు. గుజరాత్ ప్రజలు భాజపాతో విసిగివేసారిపోయారని, ఇప్పుడు వారంతా ఆప్వైపే చూస్తున్నారన్నారు. గుజరాత్లో రెండు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగ్గా.. విశావదర్లో ఆప్ అభ్యర్థి విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ.. ఆప్ని ఓడించేందుకు భాజపా, కాంగ్రెస్ పంజాబ్, గుజరాత్ ఎన్నికల్లో పోటీ చేస్తే.. ప్రజలు వారిని తిరస్కరించారన్నారు. పంజాబ్లోని లుథియానా పశ్చిమ స్థానంలోనూ ఆప్ను గెలిపించడం ద్వారా పంజాబ్ ప్రజలు తమ ప్రభుత్వ పనితీరుకు ఆమోదం తెలిపారన్నారు. గుజరాత్లో భాజపా, ఆప్ మధ్యే ప్రత్యక్ష పోటీ ఉందన్న ఆయన.. భాజపాకు కాంగ్రెస్ కీలుబొమ్మగా మారిపోయిందని ఆరోపించారు. ఉప పోరులో పట్టునిలుపుకొన్న ఆప్.. కేరళలో ఎల్డీఎఫ్కు షాక్! దేశ వ్యాప్తంగా జూన్ 19న ఐదు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగ్గా.. సోమవారం ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఈ ఉప ఎన్నికల్లో గుజరాత్లో ఆప్ ఒక స్థానాన్ని కైవసం చేసుకొని సత్తా చాటింది. విశావదర్ సీటు నుంచి భాజపా అభ్యర్థి కిరీట్ పటేల్పై ఆప్ నేత గోపాల్ ఇటాలియా 17వేల పైచిలుకు ఓట్లతేడాతో విజయం సాధించారు. గుజరాత్లో భాజపాకు పూర్తి ఆధిపత్యం ఉన్నప్పటికీ.. 2007 నుంచి విశావదర్ స్థానాన్ని గెలుచుకోలేకపోతోంది. అయితే, గత ఎన్నికల్లో ఈ సీటులో ఆప్ కైవసం చేసుకున్నప్పటికీ.. ఎమ్మెల్యే భూపేంద్ర భయానీ రాజీనామా చేసి భాజపాలో చేరారు. దీంతో ఆ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో మళ్లీ ఆప్ విజయం సాధించింది. అలాగే, గుజరాత్లో కాడి అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో భాజపా అభ్యర్థి రాజేంద్ర చావ్డా విజయం సాధించారు. కాగ్రెస్ అభ్యర్థి రమేశ్ చావ్డాపై జయకేతనం ఎగురవేశారు. పంజాబ్లోని లుథియానా వెస్ట్ సీటుకు జరిగిన ఉప ఎన్నికల్లో అధికార ఆప్ విజయకేతనం ఎగురవేసింది. కాంగ్రెస్ అభ్యర్థి భరత్ భూషణ్ ఆషుపై ఆప్ అభ్యర్థి, రాజ్యసభ ఎంపీ సంజీవ్ అరోడా 10,637 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఇక్కడ ఆప్ అభ్యర్థి అరోడాకు 35,179 రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి ఆషుకు 24,542 ఓట్లు, భాజపా అభ్యర్థి జివాన్ గుప్తాకు 20,323 ఓట్లుబీ అకాలీదళ్ అభ్యర్థికి కేవలం 8,203 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఇక్కడ ఆప్ ఎమ్మెల్యే గురుప్రీత్ బస్సీ గోగి మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. కేరళలో నిలంబర్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో అధికార ఎల్డీఎఫ్కు షాక్ తగిలింది. ఈ సీటులో కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ అభ్యర్థి ఆర్యదాన్ షౌకత్ సీపీఎం అభ్యర్థిపై 11,077 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. షౌకత్ ప్రముఖ కాంగ్రెస్ నేత ఆర్యదాన్ ముహమ్మద్ తనయుడు. గత ఎన్నికల్లో ఎల్డీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన పీవీ అన్వర్ రాజీనామాతో ఈ సీటుకు ఉప ఎన్నిక అనివార్యమైంది. మరోవైపు, పశ్చిమ బెంగాల్లోని కాళీగంజ్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ విజయం సాధించింది. టీఎంసీ అభ్యర్థి అలీఫా అహ్మద్కు 32,308 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థికి కేవలం 13,144 ఓట్లు మాత్రమే వచ్చాయి. భాజపా అభ్యర్థి 11,987 ఓట్లతో మూడో స్థానానికి పరిమితమయ్యారు. టీఎంసీ సిట్టింగ్ ఎమ్మెల్యే నసీరుద్దీన్ అహ్మద్ మృతితో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యం కాగా.. ఆయన కుమార్తె అలీఫా అహ్మద్ను దీదీ బరిలో నిలిపారు.

# ఇరాన్ నౌకాదళానికి హర్మూజ్ను మూసివేసే శక్తి ఉందా



ప్రపంచ చమురు జీవనాడి హర్మూజ్ జలసంధిని మూసివేయడం అంటే ప్రపంచంలోని చాలా దేశాలపై ఏకకాలంలో ఒత్తిడి తెచ్చినట్లే. ఈ క్రమంలో ఇరాన్ను నయానో భయానో దానిని తొలగించేట్లు ఒప్పించేందుకు మిగిలిన దేశాలు ప్రయత్నాలు చేస్తాయనడంలో సందేహం లేదు. ఈ క్రమంలో టెహ్రాన్కు బలమైన నౌకాదళం ఉంటేగానీ అది సాధ్యం కాదు. ప్రస్తుతం దాని నేవీ అందుకు సరిపోతుందా..? రెండు దళాలు..ఇరాన్ ప్రధాన నౌకాదళంతో పాటు రివల్యూషనరీ గార్డ్స్ కోర్ (ఐఆర్జీసీ)కి కూడా నేవీ విభాగం ఉంది. ఈ రెండు దళాలు సమన్వయంతో పనిచేస్తూ.. పర్షియన్ గల్ఫ్, కాస్పియన్ సముద్రంలో ఇరాన్ ప్రయోజనాలను కాపాడుతాయి. ఈ రెండు దళాలను కలిపితే పెద్ద సంఖ్యలో నౌకలు, సబ్మెరైన్లు దాని అమ్ముల పొదిలో ఉన్నట్లే. 1979 ఇస్లామిక్ రివల్యూషన్ తర్వాత నుంచి ఇరాన్ తన మిలిటరీ శక్తిని గణనీయంగా పెంచుకొంది.

**ప్రధాన ఆయుధాలు నౌకాదళం వద్దే.. :** ఇరాన్ నేవీకి చెందిన ప్రధాన ఆయుధాలు నౌకాదళం వద్దే ఉన్నాయి. 100కుపైగా వార్షిప్లు, సబ్మెరైన్లు దీని సొంతం. మొత్తం 18,500 మంది ఇందులో పనిచేస్తున్నారు. 2024 గ్లోబల్ ఫైర్ పవర్ ఇండెక్స్ ప్రకారం ప్రపంచంలోని మొత్తం 145 నేవీల్లో ఇది 37వ స్థానంలో ఉంది. అంతర్జాతీయ ఆంక్షలు ఉన్నా.. అత్యాధునిక యుద్ధనౌకలను ఇది సమకూర్చుకొంది. జుల్ఫికర్, షహాండ్, జాగ్రోస్ శ్రేణి డెస్ట్రాయర్లు ఉన్నాయి. ఇవి క్షిపణులు ప్రయోగించడం, ఇంటెలిజెన్స్ సేకరణ వంటి మిషన్లను చేపడతాయి.

ఆల్వాండ్, మోజ్ శ్రేణి ఫ్రిగెట్లను వాడుతోంది. వీటితోపాటు కార్వెట్టీలు, యాంఫీబియస్ నౌకలు ఉన్నాయి. ఇరాన్ వద్ద 19–27 సబ్మెరైన్లు ఉన్నట్లు అంచనా. వీటిల్లో మూడు కిలో శ్రేణివి ఉన్నాయి. వ్యూహాత్మక ఆపరేషన్లకు వీటిని వినియోగిస్తారు. మరో రెండు ఫతే శ్రేణి జలాంతర్గాములున్నాయి. వీటితో పాటు ఘదిర్ శ్రేణి మినీ సబ్మెరైన్లను స్పెషల్ ఆపరేషన్లు, మెరుపు దాడులకు వాడుతోంది. ఈ మొత్తం సబ్మెరైన్లలో ఏపీఐ (ఎయిర్ ఇండిపెండెంట్ ప్రొపెల్షన్) వ్యవస్థలను అమర్చాలని భావిస్తోంది. అణు జలాంతర్గామిని నిర్మిస్తామని టెహ్రాన్ 2018లో ప్రకటించింది. రివల్యూషనరీ గార్డ్స్ సంప్రదాయేతర యుద్ధతంత్రం వినియోగిస్తారు. వీరి వద్ద 10హౌదంగ్ బోట్లు, 25 పీకాప్ –2 బోట్లు, 10 వరకు ఎంకే13 పడవలు ఉన్నాయి. వీటిని స్పెషల్ యూనిట్లు ఇంటెలిజెన్స్ ఆపరేషన్లకు వాడతాయి. ఇరాన్ నౌకాదళం 2024లో 2,640 మిసైల్స్, డ్రోన్లను సమకూర్చుకొంది. రాడార్లకు దొరక్కుండా ఇవి దాడులు చేయగలవు.

**వ్యూహాత్మకంగా స్థావరాలు :**

ఇరాన్ నేవీకి పర్షియన్ గల్ఫ్, కాస్పియన్ సముద్రంలో స్థావరాలున్నాయి. బందర్ అబ్బాస్ బేస్: ఇదే అతిపెద్ద నౌకాదళ స్థావరం. నేవీ జనరల్ కమాండ్ ఆఫీస్ కూడా ఇక్కడే ఉంది. నౌకలు, సబ్మెరైన్ల తయారీ కేంద్రం కూడా. జస్క్ బేస్: గల్ఫ్ ఆఫ్ ఒమన్లో కీలక స్థావరం. ఇరాన్ ఆర్థిక ప్రయోజనాలను కాపాడటంలో ఇదే కీలకం. చాబహార్ బేస్: హిందూ మహాసముద్రం దిశగా ఉన్న ఏకైక స్థావరం ఇదే. మధ్య ఆసియాకు ఇది గేట్వేగా ఉంది. బందర్–ఈ అంజాలీ బేస్: సబ్మెరైన్ల నిర్మాణ కేంద్రం. దీంతోపాటు ఉత్తర ఇరాన్లో చమురు క్షేత్రాల రక్షణలో ఇదే కీలకం. ఖర్గ్ స్థావరం: పర్షియన్ గల్ఫ్లో చమురు క్షేత్రాలకు ప్రధాన కేంద్రం. ఇమామ్ అలీ బేస్: ఇది చాబహార్కు సమీపంలో ఉంది. గల్ఫ్ ఆఫ్ ఒమన్, అరేబియాలో నిఘా, ఇతర ఆపరేషన్లు ఇక్కడి నుంచే చేస్తారు. ఈ స్థావరాలకు అదనంగా ఐఆర్జీసీకి హర్మూజ్ జలసంధి వద్ద సిర్క్, అబుముసా బేస్లు ఉన్నాయి. వీటిల్లో మిసైల్ డిఫెన్స్ వ్యవస్థలు సహా అత్యాధునిక ఆయుధాలను మోహరించారు.

## ఇరాన్పై అమెరికా దాడిని ఖండించలేరా

కనీసం నైతిక ధైర్యాన్ని ప్రదర్శించండి- మోదీ సర్కారుపై కాంగ్రెస్ విమర్శలు



న్యూఢిల్లీ : మోదీ ప్రభుత్వం ఇరాన్పై అమెరికా దాడిని ఖండించకపోవడం, ఇజ్రాయెల్ దురాక్రమణను విమర్శించకపోవడం పట్ల కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేసింది. మోదీ సర్కార్ కనీసం నైతిక ధైర్యాన్ని ప్రదర్శించాలని ఎద్దేవా చేసింది. అంతేకాదు, 'ఇరాన్–ఇజ్రాయెల్లు ఘర్షణలకు బదులుగా దౌత్య చర్చలు జరపాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హితబోధ చేశారు. కానీ తన మాటనే అపహాస్యం చేస్తూ ఇరాన్పై నేరుగా వైమానిక దాడి చేశారు' అని విమర్శించింది."ఇరాన్తో భారత్ తక్షణమే దౌత్య, చర్చలు జరపాల్సిన ఆవశ్యకత ఉంది. భారత ప్రభుత్వం ఇప్పటి వరకు ఉన్నదాని కంటే ఎక్కువ నైతిక ధైర్యాన్ని ప్రదర్శించాలి" అని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ అన్నారు."ఇరాన్పై అమెరికా చేసిన బాంబుదాడిని, ఇజ్రాయెల్ దురాక్రమణను, అది చేసే బాంబు దాడులను, టార్గెటెడ్ హత్యలను మోదీ ప్రభుత్వం నిస్సందేహంగా విమర్శించలేదు. ఖండించలేదు." అని జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. గాజాలోని పాలస్తీనియన్లపై జరుగుతున్న మారణ హోమంపై కూడా మోదీ సర్కార్ మౌనం వహిస్తోందని జైరాం రమేశ్ అన్నారు. ఇరాన్లోని ఫోర్డో, నతాంజ్, ఇస్ఫహాన్ అనే మూడు ప్రధాన అణుకేంద్రాలపై అమెరికా బాంబు దాడులు చేసి నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

**దౌత్యం, చర్చలతోనే పరిష్కారం :**

భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్తో మాట్లాడారు. ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. 'దౌత్యం, చర్చలు' ద్వారా వివాదాన్ని పరిష్కరించుకోవాలని సూచించారు. మరోవైపు ఇరాన్ అణుకేంద్రాలపై అమెరికా దాడి చేయడంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరింత తీవ్రరూపం దాల్చాయి. అమెరికా, ఇజ్రాయెల్ దాడులపై ఇరాన్ ఘాటుగా స్పందించింది. అమెరికాకు కోలుకోలేని గాయం ఏర్పరుస్తామని హెచ్చరించింది. ఈ పరిణామాల నేపథ్యంలో విస్తృత ప్రాంతీయ సంఘర్షణలు రేకెత్తే ప్రమాదం పొంచి ఉంది. ఈ నేపథ్యంలో ప్రముఖ దేశాలు, కూటములు ఇరుదేశాలు సమయమనం పాటించాలని పిలుపునిచ్చాయి..

## సీటు విషయంలో ఎమ్మెల్యేతో వివాదం

వందే భారత్లో ప్రయాణికుడిపై దాడి





న్యూఢిల్లీ : సీటు మారేందుకు నిరాకరించిన వ్యక్తిపై ఎమ్మెల్యే అనుచరులు దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దిల్లీ–భోపాల్ వందేభారత్ ఎక్స్ప్రెస్ రైలులో గురువారం ఈ ఘటన జరగ్గా.. దీనికి సంబంధించిన వీడియో తాజాగా వెలుగులోకి రావడంతో వైరల్గా మారింది. ఈ ఘటనలో గాయపడిన ప్రయాణికుడిపైనే తిరిగి కేసు బనాయించడం గమనార్హం. ఉత్తర్ప్రదేశ్లోని ఝాన్సీకి చెందిన భాజపా ఎమ్మెల్యే రాజీవ్ సింగ్ గత వారం తన సొంత నియోజకవర్గానికి కుటుంబ సభ్యులతో కలిసి వందే భారత్లో ప్రయాణించారు. ఈ క్రమంలో భార్య, కుమారుడికి కంపార్ట్మెంట్ ముందు వరుసలో సీట్లు రాగా.. ఎమ్మెల్యేకి వేరే చోట సీటు వచ్చింది. ఈ క్రమంలో తన భార్యాబిడ్డలతో కలిసి ప్రయాణించేందుకు ఆ పక్కనే ఉన్న ప్రయాణికుడిని ఎమ్మెల్యే కోరగా.. అందుకు నిరాకరించాడు. ఇది జరిగిన కాసేపటికే ఝాన్సీ స్టేషన్లో ఎమ్మెల్యే మనుషులు ట్రైన్ ఎక్కి ఆ ప్రయాణికుడిపై పిడిగుద్దుల వర్షం కురిపించారు. ఆరుగురు వ్యక్తులు ప్రయాణికుడిని సీట్లోనే చెప్పులతో దాడి చేశారు. దీనికి సంబంధించిన వీడియో ఒకటి బయటికొచ్చింది. దాడి ఘటనలో భోపాల్ వెళ్తున్న సదరు ప్రయాణికుడు గాయపడ్డాడు. ముక్కు నుంచి రక్తం కారుతూ, దుస్తులపై రక్తం మరకలతో ఆ వ్యక్తి కనిపించాడు. సీటు విషయంలో తలెత్తిన వివాదంతోనే ఈ ఘటన చోటుచేసుకుందని రైల్వే సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విపుల్ కుమార్ ధ్రువీకరించారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అయితే, ఎమ్మెల్యేపై ఫిర్యాదు చేసేందుకు ప్రయాణికుడు నిరాకరించగా.. తన కుటుంబ సభ్యుల పట్ల అమర్యాదగా ప్రవర్తించాడని సింగ్ ఇచ్చిన ఫిర్యాదుతో ఝాన్సీలోని గవర్నమెంట్ రైల్వే పోలీసులు అతడిపై కేసు నమోదు చేయడం కొసమెరుపు.

# వేరే మార్గాల్లో క్రూడాయిల్కు

భారత్కి ఎలాంటి ఇబ్బంది లేదు : కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ కీలక ప్రకటన



ఇరాన్ యుద్ధంలోకి అమెరికా ఎంట్రీ కావడం–గేమ్ఛేంజర్ అవుతుందా? దాడులు చేసిన తర్వాత, ట్రంప్ శాంతిమంత్రం జపించినా, అంతా కూల్ అవుతుందా? ప్రపంచం మీద ఇరాన్ కొత్తగా దాడులు చేయాల్సిన అవసరం లేదు. క్రూడాయిల్ సరఫరా ఆపేస్తామంటే చాలు, మనం హడలిపోతాం.. ఎందుకంటే, క్రూడాయిల్ సరఫరాను ఇరాన్ ఆపేస్తే, అంతర్జాతీయంగా సమస్య వస్తుంది. భారత్కి ఇబ్బంది లేదు.. వేరే మార్గాల్లో క్రూడాయిల్.. కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ కీలక ప్రకటనఇరాన్ యుద్ధంలోకి అమెరికా ఎంట్రీ కావడం– గేమ్ఛేంజర్ అవుతుందా? దాడులు చేసిన తర్వాత, ట్రంప్ శాంతిమంత్రం జపించినా, అంతా కూల్ అవుతుందా? ప్రపంచం మీద ఇరాన్ కొత్తగా దాడులు చేయాల్సిన అవసరం లేదు. క్రూడాయిల్ సరఫరా ఆపేస్తామంటే చాలు, మనం హడలిపోతాం.. ఎందుకంటే, క్రూడాయిల్ సరఫరాను ఇరాన్ ఆపేస్తే, అంతర్జాతీయంగా సమస్య వస్తుంది. ఒకవైపు హార్మూజ్ జలసంధి మార్గం మూసివేత.. మరోవైపు క్రూడాయిల్ నిలిపివేతతో.. ధరలు అమాంతం పెరిగితే, మనదేశంలోనూ ధరలు పెరుగుతాయనే ఆందోళన వ్యక్తం అవుతోంది.

ఈ క్రమంలో కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి కీలక ప్రకటన చేశారు. ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధం, ఇరాన్లోని అణు కేంద్రాలపై అమెరికా బాంబు దాడులతో పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్కు చమురు సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండదన్నారు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి భయాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. దేశంలోని చమురు కంపెనీల దగ్గర సరిపడా నిల్వలు ఉన్నాయని, వివిధ మార్గాల ద్వారా ఇంధన సరఫరాలు నిరంతరాయంగా అందుతున్నాయన్నారు కేంద్రమంత్రి.

"హార్మూజ్ మార్గం బందైనా భారత్కి ఇబ్బంది లేదు.. వేరే మార్గాల్లో భారత్కు క్రూడాయిల్ వస్తుంది.. 2 మిలియన్ బారెళ్లలోపే హార్మూజ్ గుండా దిగుమతి చేసుకుంటాం.. భారత్కు వేరే మార్గాలనుంచి 4 మిలియన్ బారెళ్ల క్రూడాయిల్ వస్తుంది. మన కంపెనీల దగ్గర మూడువారాల నిల్వలు ఉన్నాయి.. ఇతర మార్గాల్లో క్రూడాయిల్ దిగుమతిపై దృష్టి పెడతాం".. అంటూ కేంద్రమంత్రి హర్దీప్సింగ్ పేర్కొన్నారు.

మొత్తంగా.. పశ్చిమాసియా ఘర్షణలతో ముడిచమురు గండం ఏర్పడింది. అమెరికా దాడులతో క్రూడాయిల్ ధరలు భగ్గుమన్నాయి.. 78 డాలర్లకు పైగా బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ ట్రేడవుతోంది.. అయితే.. చమురు ధరలు పెరిగితే సామాన్యుడిపై భారం తప్పదని పేర్కొంటున్నారు.



# ప్రజాసేవకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉంది

**ఆంధ్రప్రదేశ్ బిజెపి అధ్యక్షురాలు**

అమరావతి బ్యూరో, ప్రతినిధి: దేశ ప్రజలకు సేవ చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ భాజపా అధ్యక్షురాలు పురందేశ్వరి తెలిపారు. ఏపీలో ఎన్డీయే కూటమి ఏడాది పాలన సందర్భంగా అమరావతిలో నిర్వహిస్తున్న 'సుపరిపాలన-తొలి అడుగు' సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎన్డీయే ప్రభుత్వం దేశంలోని 50 కోట్ల మందికి ఆయుష్మాన్ భారత్ సేవలందిస్తోందని చెప్పారు. జీవన్జ్యోతి యోజన, అటల్ పెన్షన్ యోజన అమలు చేస్తున్నామని తెలిపారు. ఇంటింటికీ నీటిసరఫరా చేస్తున్నామని వివరించారు. కొవిడ్ సమయంలో కేంద్రం అనేక ముందుజాగ్రత్త చర్యలు తీసుకుందని చెప్పారు. 'సుపరిపాలన – తొలి అడుగు' సదస్సుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

# శ్యాం ప్రసాద్ ముఖర్జీ దేశ సమగ్రతను కాపాడారు

**కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ దేశ సమగ్రతను కాపాడాలని కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి అన్నారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ఆధ్వర్యంలో గత అనేక సంవత్సరాలుగా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ను ఘనంగా నిర్వహించుకుంటున్నాం.

1951లో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారు భారతీయ జనసంఘ్ను స్థాపించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆర్టికల్ 370 విషయంలో అప్పటి ప్రధాని నెహ్రూ తాత్కాలిక ప్రయోజనాల కోసం దేశ భవిష్యత్తును తాకట్టు పెట్టారు. పాకిస్థాన్కు కశ్మీర్లోని కొంతభాగాన్ని అప్పగించారు.

తొలి కేంద్ర మంత్రివర్గంలో మంత్రిగా పనిచేసిన డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ నెహ్రూ మంత్రివర్గం నుంచి రాజీనామా చేసి భారతీయ జనసంఘ్ను స్థాపించారు. ఆర్టికల్ 370ను వ్యతిరేకిస్తూ కశ్మీర్ పరిరక్షణ కోసం ఉద్యమాన్ని ప్రారంభించారు. దేశమంతా త్రివర్ణ పతాకం ఉండగా, కశ్మీర్కు మాత్రం మరో జెండా ఉండేది. దేశమంతా ఒక ప్రధాని ఉండగా, కశ్మీర్కు మరో ప్రధానమంత్రి ఉండేవారు. అంబేద్కర్ రాజ్యాంగం దేశవ్యాప్తంగా అమలవుతుంటే, జమ్ము కశ్మీర్లో మాత్రం ఆర్టికల్ 370 ద్వారా ప్రత్యేక హక్కులు ఉండేవి. అప్పటి ప్రధాని నెహ్రూ స్వార్థపూరిత నిర్ణయాలతో దేశానికి నష్టం కలిగిందని శ్యామాప్రసాద్ ముఖర్జీ గారు చెబితే, ఆయన మాటలను నెహ్రూ పెడచెవిన పెట్టారు. ఆర్టికల్ 370ని రద్దు చేయాలని, జమ్ము కశ్మీర్ను భారతదేశంలో అంతర్భాగం చేయాలని శ్యామాప్రసాద్ ముఖర్జీ మొట్టమొదట ఉద్యమాన్ని చేపట్టారు. జమ్ము కశ్మీర్ భారతదేశంలో ఒక అంతర్భాగమైతే, అక్కడ ప్రత్యేక ప్రధానమంత్రి, ప్రత్యేక హక్కులు, ప్రత్యేక అధికారాలు ఎలా ఉంటాయంటూ డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ ప్రశ్నించారు. వీసా, పర్మిట్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, జమ్ము కశ్మీర్లో అడుగుపెట్టారు. ఆయనతో పాటు అటల్ బిహారీ వాజ్పేయి కూడా ఉన్నారు. దేశ ప్రజలను చైతన్యం చేయాలని, కశ్మీర్లో జరుగుతున్న అసమానతల గురించి తెలియజేయాలని శ్యామాప్రసాద్ ముఖర్జీ వాజ్పేయిని ప్రేరేపించారు. కాని, జమ్ము కశ్మీర్లో అడుగుపెట్టిన వెంటనే ఆయనను పర్మిట్ లేదన్న కారణంతో అరెస్ట్ చేశారు. తర్వాత ఆయన జమ్ము కశ్మీర్లోనే అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. ఈ ఘటన హత్యేనన్న ఆరోపణలు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. దేశ సమగ్రతను కాపాడాలన్న సంకల్పంతో, ఆ ఆలోచనను పూర్తిగా కార్యరూపం దాల్చేందుకు ముందడుగు వేసి%ో% డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ బలిదానం చేశారు. డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ లక్ష్యాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2019లో నెరవేర్చారు. ఆర్టికల్ 370 రద్దుతో పాటు జమ్ము కశ్మీర్లో దళితులకు, మహిళలకు దేశంలోని ఇతర ప్రాంతాలవారిలా సమాన హక్కులు కల్పించబడ్డాయన్నారు. ఆర్టికల్ 370 అమలులో ఉండగా 42 వేల మంది సైనికులు, పౌరులు జమ్ము కశ్మీర్లో ప్రాణాలు కోల్పోయారు. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ వారిని పట్టించుకోలేదు. బడుగు బలహీన వర్గాలను వంచించింది. అక్కడ ప్రభుత్వాలు, కొంతమంది నాయకులు పాకిస్థాన్ ఐ.ఎస్.ఐ కు అనుకూలంగా వ్యవహరించారు. ఆనాడు జమ్ము కశ్మీర్ గోడలపై "ఓ దేశం కుక్కలారా, ఈ దేశం నుంచి వెళ్లిపోండి" అన్న రాతలు కనిపించేవి. దారుణ పరిస్థితులు ఉండేవి. అలాంటి సమయంలో జాతీయ పతాకాన్ని లాల్ చౌక్లో ఎగురవేయడానికి బిజెపి జాతీయ అధ్యక్షుడు మురళీ మనోహర్ జోషి కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు ఏక్తా యాత్ర నిర్వహించారు. నరేంద్ర మోదీ కన్వీనర్గా వ్యవహరించారు. మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మారాయి. ఆర్టికల్ 370 రద్దు తరువాత లాల్ చౌక్లో జాతీయ పతాకం అధికారికంగా ఎగురవేయబడిందన్నారు.



# స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు తెలంగాణ కేబినెట్ ఆమోదం

- సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం
- మంత్రివర్గ సమావేశానికి హాజరైన నూతన మంత్రులు వివేక్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి
- స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ
- ఏపీ నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టుపై చర్చ
- కాళేశ్వరం ప్రాజెక్ట్ పై ప్రభుత్వం నియమించిన పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై చర్చ
- స్పోర్ట్స్ పాలసీకి ఆమోదముద్ర వేసిన కేబినెట్
- రెవెన్యూ సదస్సులో వచ్చిన సమస్యలను పరిష్కరించాలని నిర్ణయం
- రైతు భరోసాపై విజయోత్సవాలు చేపట్టాలని నిర్ణయం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి తెలంగాణ క్యాబినెట్ సమావేశం ముగిసింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అధ్యక్షతన సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రి మండలితో సీఎం రేవంత్రెడ్డి చర్చించారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బనకచర్లపై ప్రధానంగా చర్చ జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టు పీసీ ఘోష్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖపై కేబినెట్లో సుదీర్ఘంగా చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్టు గత కేసీఆర్ ప్రభుత్వంలో మంత్రివర్గ ఆమోదం ఉందా లేదా అనే అంశంతో పాటు పూర్తి వివరాలను ఈ నెల 30వ తేదీలోగా కమిషన్కు అందివ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పీసీ ఘోష్ కమిషన్కు మినిట్స్తో కూడిన పూర్తి నివేదిక ఇవ్వాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే స్పోర్ట్స్ పాలసీని కేబినెట్ ఆమోదించింది. మంగళవారం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా విజయోత్సవ సభలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన 9 లక్షల ఫిర్యాదులను స్పెషల్ డ్రైవ్ ద్వారా క్లియర్ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. కాగా, మంత్రివర్గ సమావేశానికి కొత్తగా బాధ్యతలు చేపట్టిన మంత్రులు వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు.



# ప్రజలకు ఇచ్చిన హామీలు ఎప్పుడు అమలుచేస్తారు?

**బీజేఎల్పీ నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలు అమలు ఏమైంది? ఆరు గ్యారెంటీల గురించి ఇప్పటివరకు కేబినెట్ సమావేశంలో ఎందుకు చర్చించడం లేదు? వాటిని అమలు చేసే ప్రణాళికను ఎందుకు సిద్ధం చేయలేకపోతున్నారు? ఇదే విషయాన్ని భారతీయ జనతా పార్టీ తరపున చాలాసార్లు స్పష్టంగా ప్రశ్నించడం జరిగిందని బీజేఎల్పి నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెఎల్పీ నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడారు. మరోసారి తెలంగాణ రాష్ట్ర కేబినెట్ సమావేశం అవుతోంది. కానీ గత ఆరు నెలలుగా పలుమార్లు జరిగిన కేబినెట్ సమావేశాల్లో ముఖ్యమైన ప్రజా సమస్యలపై చర్చ లేకుండా, కబుర్లతో కాలయాపన చేసిన విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. ఇప్పుడు కూడా అదే మళ్లీ జరుగుతుందా అన్న సందేహం నెలకొంది. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకుండా.. ప్రజలకు ఇచ్చిన హామీలపై చర్చించకుండా, వాటిని అమలు చేసే దిశగా చర్యలు తీసుకోకుండా సమావేశం నిర్వహించడం, మళ్లీ మళ్లీ కాలయాపన చేయడం అంటే ఇదేనా పాలన..? అనేకమైనటువంటి అంశాల్లో ఆరు గ్యారెంటీల విషయంలో చట్టబద్ధత గాని, ముఖ్యమంత్రిగా మొదటి సంతకం పెట్టి అసెంబ్లీలో మాట్లాడిన తర్వాత కూడా వాటి మీద ఇంకా ముందుకు తీసుకువెళ్ళకపోవడం బాధాకరం అని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు, బీసీ డిక్లరేషన్ లో పేర్కొన్న హామీలు, ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ అంశం.. మహాలక్ష్మి స్కీం కింద ప్రతి మహిళకు రూ. 2500 ఇస్తామన్న హామీ, దివ్యాంగులకు రూ. 6000 కు పెంచుతామన్న పెన్షన్ .. ఇలా అనేక అంశాలపై కేబినెట్ సమావేశంలో ఎందుకు చర్చించడం లేదు? హామీల అమలుకు స్పష్టమైన ప్రణాళిక రూపొందించడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంలో విద్యా, ఉద్యోగ, రాజకీయ అవకాశాల కోసం బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేస్తామని మీరు ప్రకటించి, అసెంబ్లీ సాక్షిగా చట్టం కూడా తీసుకొచ్చిన విషయాన్ని మళ్లీ గుర్తు చేస్తున్నాం. ఈ ఏడాది మార్చి 17న అసెంబ్లీలో ఆమోదం పొందిన తరువాత ఇప్పటివరకు ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయకుండా జాప్యం చేయడమేంటి? ఇప్పుడు మరోసారి 42% బీసీ రిజర్వేషన్ అంశం క్యాబినెట్ సమావేశంలో చర్చకు వస్తోందన్న సమాచారం వచ్చింది.

ఎట్టి పరిస్థితిలోనైనా కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఖచ్చితంగా అమలు చేయాలని బిజెపి డిమాండ్ చేస్తోందన్నారు. కాంగ్రెస్ సర్కారు కేవలం మభ్యపెట్టేందుకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామంటూ, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకి పంపించి చేతులు దులుపుకునేలా ప్రవర్తిస్తోంది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఈ హామీ ఇచ్చేటప్పుడు కేంద్ర ప్రభుత్వాన్ని అడిగి ఇవ్వలేదు. ఇక ఇప్పుడు దాన్ని ఏ విధంగా అమలు చేస్తామనేది ప్రజల ముందు ఏవిధమైన స్పష్టత ఇవ్వకుండా అమలు చేస్తామంటూ చెప్పిన మీరే ఇప్పుడు దాటవేత వైఖరిని అవలంబించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అని అన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ను పూర్తిగా అమలు చేయాలి. అంతేకాదు, మిగిలిన ఆరు గ్యారెంటీలు మరియు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను కూడా పూర్తి స్థాయిలో అమలు చేయాలని బిజెపి డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

**అఖండ భారతదేశం కోసం కృషి చేసిన నేత**

# డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ

**ఎంపీ ఈటల రాజేందర్**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అఖండ భారతదేశం కోసం కృషిచేసిన నేత డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. సోమవారం భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా హైదరాబాదులో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. వర్ధంతి కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్యామ్ ప్రకాష్ ముఖర్జీ భారతదేశంలో హిందూ జాతీయ వాదాన్ని బలంగా నినాదించిన నాయకులని అఖండ భారత దేశం సంకల్పంతో ఉద్యమాలు చేసిన బలమైన నాయకులుసామాజిక కార్యకర్తగా న్యాయవాదిగా..రాజకీయ నాయకుడిగా అనేక ఒడిదుడుకులను, ఒత్తిళ్లను తట్టుకొని సమాజం కోసం ప్రాణత్యాగం చేసిన మహా నాయకుడు అని కొనియాడారు. స్వతంత్రం వచ్చిన తర్వాత నెహ్రూ క్యాబినెట్లో పారిశ్రామిక సరఫరాల మంత్రిగా ఉంటూ...భారతదేశ నుండి కాశ్మీర్ ను ఆర్టికల్ 370తో వేరు చేసినప్పుడు నెహ్రూతో విభేదించి రాజీనామా చేసి కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగం అని గట్టిగా నినాదాంచి..

కాశ్మీర్లో అడుగుపెట్టిన ధైర్యసాలి..కాశ్మీర్ ప్రభుత్వం ఆయనను అరెస్ట్ చేసి జైల్లో వేసి చిత్రహింసలకు గురిచేసి హతమార్చిందన్నారు. 1953 జూన్ 23న దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన ఆ మహనీయులని వారు కొనియాడారు.

ఈ కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి , అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి, నాగోల్ డివిజన్ చింతల అరుణాసురేందర్ యాదవ్, మరియు ఇతర సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్యాబినెట్ సమావేశంలో స్థానిక ఎన్నికలపై

- నిర్ణయం తీసుకోవడం వాయిదా వేయాలి
- 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్
- 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించకుండా స్థానిక సంస్థలు ఎన్నికలు జరిపితే ఉద్యమిస్తాం
- బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: క్యాబినెట్ సమావేశంలో స్థానిక ఎన్నికలపై నిర్ణయం తీసుకోవడం వాయిదా వేయలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి బీసీ రిజర్వేషన్ లు పెంచిన తర్వాతనే హైదరాబాదులో అడుగు పెట్టాలనీ, బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం 18 నెలలు ఆగిన ప్రభుత్వం ఇంకో 18 రోజులు ఆగలేరా అని ప్రశ్నించారు.

వచ్చేనెల నుండి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్లపై యూపీఏ పార్టీలు బీసీ రిజర్వేషన్ల పోరాడేలా కాంగ్రెస్ కృషి చేయాలన్నారు. కులగనలలో బీసీ రిజర్వేషన్లు కల్పించడంలో తెలంగాణ దేశానికి రోల్డ్ మోడల్ అన్న కాంగ్రెస్ ఇప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే దేశంలో మళ్లీ ఓల్డ్ మోడల్ అయితుంది. స్థానిక ఎన్నికలను వాయిదా వేయకపోతే రాష్ట్రం అంతా పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం అని బీసీ అంత లెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు ఉన్నారు. బీసీ రిజర్వేషన్లు పెంచే బాధ్యత కాంగ్రెస్ బిజెపి పార్టీలదే పని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లపై అడగాల్సిన కాంగ్రెస్, చేయాల్సిన బిజెపి తమ బాధ్యతలను విస్మరించి బీసీల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నాయన్నారు. బీసీ రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక ఎన్నికలకు వెళితే బీసీల ఆమోదం ఉండదనీ, కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్లు పెంచాల్సిందేనని స్పష్టం చేశారు. బీసీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయనీ,

బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచాలనీ లేదంటే బీసీ సంఘాలు చేస్తున్న పోరాటానికి బీసీ మేధావుల మద్దతు కూడగడతాం అని హెచ్చరించారు.

# ఎంజేపీ ఇంటర్ విద్యార్థులకు

- ఉచితంగా పాఠ్యపుస్తకాలు
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



అమరావతి బ్యూరో, ప్రతినిధి : ఎంజేపీ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలురాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. 13 ఉమ్మడి జిల్లాల్లో డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ పోస్టులు కూడా భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. ఆర్ట్, క్రాఫ్ట్, సంగీత టీచర్లకు టీజీటీ స్కేల్ వర్తింపజేయనున్నామన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవిత అధ్యక్షతన మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యా సంస్థల సొసైటీ బోర్డు ఆఫ్ గవర్నెన్స్ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ఆర్థిక, ఆర్థికేతర సంబంధమైన 36 అంశాలపై చర్చించి, కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కొన్ని అంశాలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించగా, మరికొన్ని అంశాలపై ఆమోదం తెలిపారు. ముందుగా టెన్త్, ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై సిబ్బందిని మంత్రి సవిత ప్రశంసించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలోనూ మరింత పర్సంటేజీ సాధించేలా ఇప్పటి నుంచే ప్రణాళికులు సిద్ధం చేసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఎంజేపీ స్కూల్లో పనిచేస్తున్న స్టాఫ్ నర్స్, ఆర్ట్, క్రాఫ్ట్, సంగీత టీచర్లకు కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. స్టాఫ్ నర్స్, ఆర్ట్, క్రాఫ్ట్, సంగీత టీచర్లకు దశలవారీగా టీజీటీ స్కేల్ అందజేయాలని ఎంజేపీ గురుకుల విద్యా సంస్థల సొసైటీ బోర్డు ఆఫ్ గవర్నెర్స్ సమావేశంలో ఆమోదం తెలిపారు. ఏంజేపీ విద్యా సంస్థల్లో చదువుతూ ప్రమాదవశాత్తు ఎవరైనా విద్యార్థి మరణిస్తే బాధిత కుటుంబానికి అండగా నిలవాలని బోర్డు ఆఫ్ గవర్నెస్ సమావేశంలో నిర్ణయించారు. రూ.3 లక్షల నష్టపరిహారంతో పాటు దహన సంస్కారాలకు రూ.10 వేలు అందించాలని సమావేశంలో చర్చించారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి అనుమతులు తీసుకుంటామని మంత్రి సవిత తెలిపారు. ఎంజేపీ కళాశాలల్లో చదివే బీసీ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, షూస్ అందజేయాలని సమావేశంలో నిర్ణయించారు. కళాశాల, పాఠశాల విద్యార్థులకు నైట్ డ్రెస్ లు కూడా అందజేయనున్నారు. స్పోర్ట్స్ కిట్లు కూడా ఇవ్వడానికి గల సాధ్యాసాధ్యాలపై చర్చించారు. 2014–19 మధ్య ఏర్పాటు చేసిన 65 ఎంజేపీ విద్యా సంస్థల్లో గెస్ట్ పోస్టుల భర్తీకి బోర్డు సమావేశం నిర్ణయించింది. 65 విద్యా సంస్థల్లో 2 పోస్టుల చొప్పున్న 130 పోస్టులు భర్తీ చేయనున్నారు. అవసరమైన కళాశాలల్లో అసిస్టెంట్ ప్రిన్సిపాల్ పోస్టులు భర్తీ చేయాలని సమావేశంలో ఆమోదం తెలిపారు. వాటితో పాటు కళాశాలల్లో కాంట్రాక్టు పద్ధతిలో వివిధ పోస్టుల్లో పనిచేస్తున్న 715 మంది ఉద్యోగుల పర్మినెంట్ విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. ఎంజేపీలో ఇంటర్ చదివే విద్యార్థులకు నీట్, ఐఐటీలో శిక్షణివ్వాలని సమావేశంలో నిర్ణయించారు. ఇందుకుగానూ రాష్ట్రంలో రెండు స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ సెంటర్లను ఏర్పాటుపై చర్చించారు. సీబీఎస్ఈ విద్యా బోధన సాగిస్తున్న 24 ఎంజేపీ కళాశాల్లో అవసరమైన ల్యాబ్ లతో పాటు మౌలిక వసతుల కల్పనపైనా చర్చించారు. అత్యధిక మంది విద్యార్థులు ఉండే ఎంజేపీల్లో సెకండ్ పీఈటీలను కూడా నియామకంపైనా, రాష్ట్రంలో రెండు బీసీ హాస్టళ్లను జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేయడంపైనా చర్చించారు. ఈ అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, ఎంజేపీ విద్యా సంస్థల కార్యదర్శి మాధవీలత, ఆర్థిక శాఖ డిప్యూటీ కార్యదర్శి యోగిరెడ్డి, సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖాధికారులు సహా పలువురు ఎంజేపీ అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగం అంటే భాధ్యత

- ప్రజలకు సంతృప్తి ఇచ్చి నప్పుడే సార్ధకత
- ఎన్నో రాష్ట్రాలు చూసా..నాకు ఏపీ ప్రత్యేకం
- సొంత ఇల్లు ఢిల్లీకి వెళ్తున్నా కూడా సంతోషంగా ఉన్నా
- ఇక్కడి వాతావరణం మరెక్కడ రాదు
- ఢిల్లీ లో ఉన్నా అందరికి అందుబాటులో ఉంటా..
- పిఐబీ అడిషనల్ డైరెక్టర్ జనరల్ రాజేందర్ చౌదరి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఉద్యోగం అనేది ఏ ప్రాంతంలో చేసినా ఆ ప్రాంత ప్రజల మనస్సుల్లో స్థానం సంపాదించుకోవడం ఎంతో ముఖ్యమని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆడిషనల్ డైరెక్టర్ జనరల్ రాజేందర్ చౌదరి అన్నారు. సోమవారం సాయంత్రం విజయవాడ పిఐబీ సమావేశ మందిరంలో బదిలీపై ఢిల్లీ వెళ్తున్న ఎడిజి రాజేందర్ చౌదరి కి ఆత్మీయత వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తర రాష్ట్రాల లో చాలా సంవత్సరాల పాటు పనిచేశానని కేవలం దక్షిణాది లో బెంగుళూరు, హైదరాబాద్ కేరళ కు కేవలం కొన్ని కార్యక్రమలకు హాజరు అయ్యి వెళ్ళేవాడని కానీ విజయవాడకు బదిలీ చేసినప్పుడు కొంత అసహనం గా ఫీల్ అయ్యినా భగవంతుడి ఆదేశానుసారం అనుకుని వచ్చానని అన్నారు.

కానీ ఇక్కడి ప్రాంతంలోని అనేక జిల్లాలు తిరిగి ప్రజలతో మమేకం అయ్యిన తరువాత తన అభిప్రాయాన్ని మార్చుకున్నట్లు చౌదరి తెలిపారు. రాయలసీమ ప్రాంతంలో పర్యటన కానీ ఉత్తరాంధ్ర పర్యటన ఉభయగోదావరి జిల్లాల్లో పర్యటన ఇవన్నీ కూడా తన జీవితంలో గొప్ప అనుభూతి ఆప్యాయత మరువలేని విధంగా ఒక పుస్తకం గుర్తుండి పోయే అధ్యాయం లాగా నిలిచి పోతుందని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే ప్రజలకు సంతృప్తి కర మైన సేవలు అందించినపప్పుడే ఉద్యోగంలో ఉన్న ఆనందం వేరే ఉంటుందని రాజేందర్ చౌదరి అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతకుముందు పిఐబీ డైరెక్టర్ రత్నాకర్ ,ఆడిషనల్ డైరెక్టర్ శివారెడ్డి, శర్మ , రమేష్ తదితరులు ఆయన సేవలను కొనియాడారు. అనంతరం ఆయన్ని పలువురు సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఈరోజుపత్రికా సంపాదకులు జెవి సుబ్రహ్మణ్యం, వవార్తప్రభ సంపాదకులు వీర్ల శ్రీరామ్ యాదవ్, అంతిమ తీర్పు సంపాదకులు వల్లూరు ప్రసాద్ కుమార్, ప్రజాభూమి సంపాదకులు రామమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి**

- పీ.డీ.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం డిమాండ్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యూ) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో పాఠశాలల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం కమిషనర్ నవీన్ నికోలస్ గారికి విద్యారంగ సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పీ.డీ.ఎస్.యూ జాతీయ నాయకులు పి.మహేష్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజులు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించడం లేదు. చాలా పాఠశాలలకు ఇప్పటికీ త్రాగునీరు, టాయిలెట్స్,వంట షెడ్లు, ప్రహరీ గోడలు నిర్మాణం లేని పాఠశాలలలో యుద్ధ ప్రాతిపదిక పై సౌకర్యాలను కల్పించాలి. శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను గుర్తించి వెంటనే వాటికి కొత్త భవనాలను నిర్మించాలని తెలియజేస్తున్నాము. విద్య హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేసి కార్పొరేటు,ప్రైవేట్ పాఠశాలల్లో 25% శాతం పేద విద్యార్థులకు ఉచితంగా అడ్మిషన్లు కేటాయింపు జరిగేలా చర్యలు చేపట్టాలి. రాష్ట్రంలో ఎటువంటి వసతులు లేకుండా కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల పేరుతో నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు చేపట్టాలి. ప్రత్యేకించి నిబంధనలకు విరుద్ధంగా శ్రీ చైతన్య,నారాయణ లాంటి పాఠశాలలకు టెక్నో, ఈ–టెక్నో, ఒలంపియాడ్, సిబిఎస్ఈ కర్రిక్యులం లాంటి రకరకాల పేర్లతో విద్యాశాఖ అనుమతులు లేకుండానే చాలా పాఠశాలలు నిర్వహిస్తున్నారు. వెంటనే ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలపై వెంటనే చర్యలు చేపట్టాలి. ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రించే విధంగా ఫీజు నియంత్రణ చట్టం తీసుకువచ్చి పకడ్బందీగా అమలు చేయాలి. విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల ధనదాహం నుండి విద్యార్థుల తల్లిదండ్రులను కాపాడే విధంగా చర్యలు చేపట్టాలి. పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు ఇతర వస్తువుల అమ్మకాల పై విద్యాశాఖ కఠినంగా వ్యవహరించాలి. అన్ని పాఠశాలలలో ఒకే రకమైన విద్యాబోధన జరిగే విధంగా చర్యలు చేపట్టి ,పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవలబుల్ స్కూల్స్ స్కీమ్ బకాయిలను విడుదల చేయాలి. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల మూసివేతను నిలిపియాలని

పై సమస్యలు పరిష్కరించని ఎడల రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనగిరి మధు, జన్నారపు రాజేశ్వర్, డి.శ్రీకాంత్, మంద నవీన్.

రాష్ట్ర సహాయ కార్యదర్శిలు గోకనపల్లి మస్తాన్, కే.శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు తీగల శ్యామ్,ఝాన్సీ, సందీప్, పి.సింహాద్రి, గణేష్, ఎం.మహేష్, యశ్వంత్, రహీం,భరత్,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

**పాస్‌పోర్ట్ దరఖాస్తుదారుల పోలీసు ధృవీకరణలో దేశం లోనే**

# తెలంగాణ పోలీస్ యాప్ ముందంజ

**న్యూఢిల్లీలో అవార్డు అందుకోనున్న ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్ బి.శివధర్ రెడ్డి**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పాస్‌పోర్ట్ దరఖాస్తుదారుల పోలీసు ధృవీకరణ ప్రక్రియలో తెలంగాణ రాష్ట్ర పోలీసు విభాగం అత్యుత్తమ ప్రదర్శనతో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఈ విజయానికి కారణం తెలంగాణ పోలీసులు అభివృద్ధి చేసిన యాప్, ఇది పాస్పోర్ట్ ధృవీకరణ ప్రక్రియను వేగవంతంగా, ఖచ్చితంగా, పారదర్శకంగా అత్యుత్తమమైన ప్రజాప్రయోజనకారిగా రూపుదిద్దుకుంది. విదేశాంగశాఖ తాజా జాతీయ గణాంకాల ప్రకారం, తెలంగాణ పోలీసులు దేశంలోనే అత్యంత వేగంగా పాస్పోర్ట్ ధృవీకరణను పూర్తి చేస్తూ, తక్కువగా మూడు పని దినాల్లోనే ఎక్కువశాతం కేసులను పరిష్కరిస్తున్నారు. ఇంటెలిజెన్స్ ఇంటిగ్రేషన్: ఇంటెలిజెన్స్ డేటాబేస్తో పాత నేరస్థులను గుర్తించడం ఎస్ఎంఎస్ అలర్ట్స్: పౌరులకు తమ దరఖాస్తు ధృవీకరణ దశపై తక్షణ సమాచారండేటా అనలిటిక్స్: రియల్ టైమ్, డేటా విశ్లేషణ ద్వారా క్రైం ట్రెండ్స్ అర్థం చేసుకోవచ్చుపారదర్శకత: ర్యాండమ్ అధికారుల నియామకం, అవినీతికి అడ్డుకట్ట ఆండ్రాయిడ్,



ఐఓఎస్, విండోస్, లినక్స్ అన్నింటినీ సపోర్ట్ చేస్తుంది ప్రజల సౌకర్యం కోసం తదుపరి మెరుగులు: పౌరులు తమకు అనుకూల సమయానికి అపాయింట్మెంట్ తీసుకునే అవకాశంయాప్ తెలంగాణ పోలీసుల సాంకేతిక వినియోగ సామర్థ్యానికి తలమానికంగా నిలుస్తోంది. ఇది సాంకేతికత ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వ విధానాలకి ప్రతిబింబంగా ఉంది. తెలంగాణ పోలీసులు పాస్పోర్ట్ ధృవీకరణలో "గోల్డ్ స్టాండర్డ్"

విజయం దిశగా కీలకమైనవి దేశవ్యాప్తంగా అత్యంత వేగవంతమైన ధృవీకరణ సమయం ఫీల్డ్ అధికారులకి డైనమిక్ అసైన్మెంట్ వలన పెండింగ్లు లేకుండా సమర్థత95%కి పైగా పౌరుల సంతృప్తి రేటు ( ఫీడ్బ్యాక్ ఆధారంగా)రోజుకు సగటున 2000ం ధృవీకరణలు, వార్షికంగా 8 లక్షలకు పైగా ఇంటెలిజెన్స్ డేటా ఆధారంగా మోసపూరిత దరఖాస్తుల గుర్తింపు ఖర్చు తక్కువ పరికరాల అవసరం లేకుండా పనిచేసే యాప్వెరీ ఫాస్ట్ యొక్క ముఖ్య ఫీచర్లు: సమర్థమైన వర్క్ఫ్లో: వివిధ దశల ధృవీకరణతో తప్పులు తగ్గించి, బాధ్యత పెరగడండైనమిక్ అసైన్మెంట్: ధృవీకరణ అధికారుల లభ్యత ఆధారంగా ఇతర అధికారులకు విధులను పంచడం (వర్క్ రీడిస్ట్రిబ్యూషన్)

నెలకొల్పినందుకు గర్వపడుతూ , భవిష్యత్తులో మరిన్ని ఆవిష్కరణల కోసం యోచిస్తున్నారు. జూన్ 24వ తేదీన న్యూఢిల్లీలో, పాస్పోర్ట్ సేవా దివస్ సందర్భంగా, విదేశాంగ శాఖా మంత్రి చేతుల మీదుగా , బి. శివధర్ రెడ్డి డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఇంటెలిజెన్స్, తెలంగాణ ఉత్తమ సేవా ధ్రువీకరణ పత్రం అందుకోనున్నారు.

